ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, మార్చి 27, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- V నంబరు --5

శక సంవత్సరము - 1928, చైత్రం - 6

**MONDAY, THE 27th MARCH, 2006**

**12 L.A. VI S. VOL-- V No. - 5**

**6 - Chaitra, 1928 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా.(శ్రీమతి) కుతూహలమ్మ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి. నరేంద్ర కుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( ఆరవ సమావేశము : ఇరవై తొమ్మిదవరోజు )

సోమవారము, మార్చి **27, 2006**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)

**3.** నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము-2)

**4.** సభాసమక్షంలో ఉంచిన పత్రములు

**5.** కమిటీ నివేదికల సమర్పణ

అంచనాల సమితి నివేదిక సమర్పణ

ప్రభుత్వ హామీల సమితి నివేదిక సమర్పణ

అనుసూచిత జాతుల సమితి నివేదిక సమర్పణ

గ్రంథాలయ సమితి నివేదిక సమర్పణ

**6.** 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **XXIV (24) -** అల్ప సంఖ్యాక వర్గాలు

అభ్యర్థన నెం. **XXV (25) -** మహిళా, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం

అభ్యర్థన నెం. **XVIII (18) -** గృహ నిర్మాణం

అభ్యర్థన నెం. **XXI (21) -** సాంఘిక సంక్షేమం

అభ్యర్థన నెం. **XXII (22) -** గిరిజన సంక్షేమం

అభ్యర్థన నెం. **XXIII (23) -** వెనుకబడిన తరగతుల సంక్షేమం

అభ్యర్థన నెం. **XXX (30) -** సహకారం

అభ్యర్థన నెం. **XXVII (27) -** వ్యవసాయం

అభ్యర్థన నెం. **XXXVIII (38) -** పౌర సరఫరాలు

అభ్యర్థన నెం. **XXVIII (28) -** పశు సంవర్థనం, మత్స్యాగారాలు

అభ్యర్థన నెం. **XV (15) -** క్రీడలు, యువజన సేవలు

అభ్యర్థన నెం. **XII (12) -** పాఠశాల విద్య

అభ్యర్థన నెం. **XVI (16) -** వైద్యం, ఆరోగ్యం

అభ్యర్థన నెం. **XXI (13) -** ఉన్నత విద్య

అభ్యర్థన నెం. **XXII (14) -** సాంకేతిక విద్య

అభ్యర్థన నెం. **XXVI (26) -** ధర్మాదాయాల నిర్వహణ

అభ్యర్థన నెం. **XL (40) -** ప్రభుత్వ రంగ సంస్థల

అభ్యర్థన నెం. **XXXVI (36) -** పరిశ్రమలు, ణిజ్యం

అభ్యర్థన నెం. **XXXVII (37) -** పర్యటన, కళలు,సంస్కృతి

అభ్యర్థన నెం. **XXXIX (39) -** సమాచార సాంకేతిక విజ్ఞానం,కమ్యూనికేషన్లు

అభ్యర్థన నెం. **XXIX** **(29)** - అడవులు,శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం
అభ్యర్థన నెం. **XX** **(20)** - కార్మిక, ఉపాధి

అభ్యర్థన నెం. **XXXI** **(31)** - పంచాయితీరాజ్,దేవాదాయ శాఖ
అభ్యర్థన నెం. **XVII** **(17)** - పురపాలన, పట్టణాభివృద్ధి
అభ్యర్థన నెం. **XXXII** **(32)** - గ్రామీణాభివృద్ధి

అభ్యర్థన నెం. **X** **(10)** - అంతరంగిక నిర్వహణ
అభ్యర్థన నెం. **VIII** **(8)** - రవాణా నిర్వహణ
అభ్యర్థన నెం. **V** **(5)** - రెవిన్యూ రిజిస్ట్రేషన్
అభ్యర్థన నెం. **VI** **(6)** - అబ్కారీ నిర్వణ
అభ్యర్థన నెం. **VII** **(7)** - వాణిజ్య పన్నుల నిర్వ హణ

అభ్యర్థన నెం. **II** **(2)** - గవర్నరు, మంత్రి మండలి
అభ్యర్థన నెం. **IV** **(4)** - సాధారణ పరిపాలన
అభ్యర్థన నెం. **XIX** **(19)** - సమాచారం, పౌర సంబంధాలు
అభ్యర్థన నెం. **III** **(3)** - న్యాయపాలన
అభ్యర్థన నెం. **I** **(1)** - రాష్ట్ర శాసన మండలి
అభ్యర్థన నెం. **IX** **(9)** - ఆర్థిక పాలన, ప్రణాళిక, సర్వేలు గణాంకాలు

( ఆమోదించబడినవి)

**7.** **2005-06** సం.నికి వ్యయపు అనుబంధ అంచనాలు

**8.** సభా కార్యక్రమము

**9.** ప్రకటన

గంగవరం గ్రామంలో జరిగిన కాల్పుల గురించి

&&&&&&

# సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment motion given notice of by Dr.N.Janardhan Reddy Garu and others regarding hardship of the farmers due to non-supply of power even for seven hours, is disallowed.

The other adjournment motion given notice of by Dr.G.Vijaya Rama Rao and others regarding supply of water to the crops in north Telangana region under Sriram Sagar Project up to the end of April, is also disallowed.

The other adjournment motion given notice of by Sri Nomula Narsimhaiah and others regarding shifting of Gangavaram village once again for construction of port causing hardship to the fishermen, is disallowed.

The other adjournment motion given notice of by Sri Chada Venkat Reddy and others regarding lathi charge of police on the people agitating for payment of compensation to the people affected by change of port to Gangavaram , is also disallowed.

The next adjournment motion given notice of by Sri G.Kishan Reddy regarding payment of remunerative prices to the agricultural produce, is also disallowed.

The adjournment motion given notice of by Sri Komireddi Ramulu regarding adoption of Metpalli Constituency by Hon'ble Chief Minister for overall development on par with Pulivendula, is also disallowed.

The last adjournment motion given notice of by Sri L.Raja Rao regarding illegal detention of Bandari Ramesh and Waddera Manohar by Mahaboobnagar police, is also disallowed.

శ్రీ ఎం .ఎ.గఫూర్(కర్నూలు)ః సభకు హామీ ఇచ్చారు. దారుణం సార్. మత్స్యకారులు మనషులు కారా. దుర్మార్గం సార్ ఇది.

డా. జి. విజయరామారావుః కరీంనగర్‌జిల్లాలో పంటలను కాపాడేందుకు ఎస్సార్సెపీ ప్రాజెక్టు కింద ఉన్న భూములకు....

MR.SPEAKER: After question hour you meet me on that. The matter was already discussed. Today we have heavy agenda. Kindly cooperate.

శ్రీ కిషన్‌రెడ్డిగారు ఈనాడు దినపత్రిక చూపిస్తూ మిర్చి రైతులను కాపాడుతారా? అన్నారు.

టిడిపి సభ్యులు "రాత్రుల్లో రైతుల పాట్లు, రాష్ట్రంలో అధినేతల కునికిపాట్లు" అని ఉన్న ప్లకార్డులు చేతబూని నినాదాలు చేశారు.

మిస్టర్ స్పీకర్ః దట్ మేటర్ ఆల్‌రెడీ చర్చకు వచ్చాయి. It is already discussed. ఈరోజు కూడా అజెండా ఉంది. నర్సింహయ్యగారూ, దయాకరరావుగారూ. ఈ రోజు స్టేట్స్‌మెంట్ ఉన్నాయి.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః సార్, ఏప్పుడో కాదు. ఇప్పుడు చూడండి. 1800 ఎకరాలు ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ః విజయరామారావుగారూ, on your issue you can make a representation to the Minister. He will look into it. మీరు మినిస్టర్‌గారిని కలవండి. That can be sorted out.

DR. G.VIJAYA RAMA RAO: Let them react on the issue, Sir.

శ్రీ నోముల నర్సింహయ్యః సార్, ఏమిటి సార్. రాష్ట్రంలో కాల్పులు జరుపుతున్నారు. ఏమిటి సార్ ఇది. అన్యాయం సార్.

సిపియం, సిపిఐ పార్టీల సభ్యులు పోడియం వద్దకు వచ్చారు.

(టిడిపి వాళ్లు సీట్లు వదలి ముందుకు వచ్చారు)

MR.SPEAKER: Please go back. You go back. టీ బ్రేక్‌లో I will call the Minister మీరు మీ సీట్లకు వెళ్లండి . నేను మిమ్ములను పిలుస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్యః హోం మినిస్టర్‌గారిని పిలవండి సార్. గంగవరంలో గాలిలో కాల్పులు జరుపుతున్నారు.

డా. జి. విజయరామారావు(ఘనాపూర్)ః సర్..

మిస్టర్ స్పీకర్ః మొదట మీరు మీ సీట్ల వద్దకు వెళ్లండి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు(హరిశ్చంద్రాపురం)ః సార్, గంగవరం, విద్యుత్ సరఫరా.....

మిస్టర్ స్పీకర్ః విజయరామారావుగారూ, మీరు కూర్చోండి. You please resume your seat. అందరూ ఇక్కడకు రావడం బాగుండదండీ. Go back to your seats. It is not a good practice. ఇక్కడికి వస్తే మీకు ఏమీ రాదు. మీరు మీ సీట్ల వద్దకు వెళ్లండి.

శ్రీ నోముల నర్సింహయ్యః సార్, గంగవరంలో కాల్పులు జరుపుతున్నారు. అన్యాయం జరుగుతోంది సర్.

(టిడిపి సభ్యులు విద్యుత్‌పైన, గంగవరం సంఘటన ప్రస్తావించారు. విద్యుత్ వల్ల రైతులకు నిద్ర లేదంటూ నినాదాలు చేశారు)

ఉ.8.40

MR. SPEAKER: Please go back to your seats.

శ్రీ నోముల నర్సింహయ్య : సమస్య తీవ్రంగా ఉంది. గాలిలో కాల్పులు జరుపుతున్నారు అక్కడ. మొత్తం పోలీసు యంత్రాంగం అంతా గంగవరం దగ్గరే ఉంది. అన్యాయం జరుగుతోంది సార్..

(తెలుగుదేశం మరియు ఇతర ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం )

MR. SPEAKER: Please go back to your seats.

(ఈ దశలో సిపిఐ, సిపిఐ(ఎం)పార్టీలకు చెందిన గౌ.సభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

శ్రీ కె. రోశయ్య : సార్, ఇప్పుడు వాళ్లు ప్రభుత్వం దగ్గర నుండి ఒక స్టేట్‌మెంట్ కావాలని అడిగారు. కాబట్టి జవాబు చెప్పేందుకు నాకు అవకాశం ఇచ్చేందుకు వారు కూర్చొంటే బాగుంటుంది. సార్, వారు రేయిజ్ చేసిన ఇష్యూలను స్పీకర్‌గారు disallow చేసిన తరువాత, ఒకవేళ స్పీకర్‌గారు అనుమతిస్తే, ప్రస్థావన చేయడానికి గాని, జవాబు చెప్పడానికి గాని కుదురుతుంది. అట్లా కాకుండా, మనం సమయాన్ని వృధా చేసుకోవడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. మనకు ఈరోజు, రేపు మాత్రమే మిగిలింది. ఈరోజు డిమాండ్స్ అన్నీ గిలిటెన్ కావలసిన అవసరం ఏర్పడింది. చర్చ లేకుండానే, ఒక్క డిమాండ్ తప్ప అన్ని గిలిటిన్ అవబోతున్నాయి. తరువాత, సప్లిమెంటరీ డిమాండ్స్ ప్రజంటేషన్ ఉంది. రేపు తప్పనిసరిగా అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేసుకోవాలి. కాబట్టి ఈ బిజినెస్‌నంతా దృష్టిలో పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. గంగవరం పోర్టు సంఘటనకు సంబంధించినంత వరకు......

శ్రీ నోముల నర్సింహయ్య : ఇప్పటికీ కాలుస్తున్నారు సార్.

శ్రీ కె.రోశయ్యః-

(అంతరాయం )

గఫూర్‌గారూ ఒక్కరు మాట్లాడితే నాకు అర్థమవుతుంది....

MR. SPEAKER: Let the Minister reply. మినిస్టర్‌గారు చెపుతున్నారు కూర్చొండి. Let the Hon'ble Minister complete.

శ్రీ ఎం.ఏ.గఫూర్ : సార్, వారు నిన్నటి విషయం చెపుతున్నారు. మేము ఇప్పుడు జరుగుతున్నది చెపుతున్నాము.

శ్రీ కె. రోశయ్య : సార్, మామూలుగా హోమ్ మినిస్టర్‌గారు మాట్లాడాలి. వారు ప్రస్తుతం ఇక్కడ లేరు. ఈ విషయాన్ని తప్పనిసరిగా వారికి చెప్పి, ఫ్యాక్ట్స్ కనుక్కోమని చెపుతాను .......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

సార్, as of now అక్కడ ఏమి జరుగుతున్నదో కనుక్కొని తమరి అనుమతితో తమరు ఇచ్చిన సమయంలో హోమ్ మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ చేస్తారు. అయితే స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, మరల డిస్‌కషన్ కావాలని అడగొద్దు. అధ్యక్షా, ఇవ్వాళ ఉన్న బిజినెస్, రేపటి బిజినెస్‌ను దృష్టిలో పెట్టుకుని, వారు స్టేట్‌మెంట్ కావాలని చెప్పారు కాబట్టి, గవర్నమెంట్ స్టేట్‌మెంట్ చేస్తుంది, కాని దానిపైన డిస్‌కషన్ కావాలని insist చేయవద్దు. స్టేట్‌మెంట్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎవరి మీద లాఠీ ఛార్జీ చేయాలని కాని, అన్యాక్రాంతం చేయాలని కాని, దుర్వినియోగం చేయాలని కాని లేదు. అయితే అక్కడ ఏమి జరిగిందో తెలుసుకోవాలనే ఆతృత అందరికీ ఉంటుంది. కాబట్టి తెలియపరచడానికి అభ్యంతరం లేదు.

(అంతరాయం )

MR. SPEAKER: Government has come forward to make a statement. వారు స్టేట్‌మెంట్ చేస్తామని చెప్పారు.

(అంతరాయం )

You see the statement. ప్రభుత్వం ఏ స్టేట్‌మెంట్ ఇస్తుందో చూడండి. You cannot be too hypothetical. Let the statement come from the Government. ఆ తరువాత మీరు చెప్పండి. They have agreed for a statement. స్టేట్‌మెంట్ చూడండి మీరు.

(అంతరాయం )

మినిస్టర్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు. He said that he would verify the facts from the Home Minister and then come back to the House with a statement. Please resume your seats. Now Question Hour. Your problem is resolved. Please sit down. You have to wait for the statement.

డా. జి. విజయరామారావు : అధ్యక్షా ......

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వమనండి..

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట): సార్, రైతులకు 12 గంటల విద్యుత్ ఇస్తామన్నారు. ఆ తరువాత 9 గంటలు అన్నారు, 7 గంటలు అన్నారు. ఇప్పుడు నాలుగైదు గంటలు కూడా రావడం లేదు. పొలాలన్నీ ఎండిపోతున్నాయి.

మిస్టర్ స్పీకర్ : మీ ఇష్యూపైన ఆల్‌రెడీ హౌజ్‌లో డిసకషన్ జరిగింది.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు వెల్ దగ్గరకు వచ్చారు )

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మిస్టర్ స్పీకర్ : మంత్రిగారు స్టేట్‌మెంట్ చేస్తామన్నారు. మీరు కూర్చొండి.

డా.జి. విజయరామారావు : మా ఇష్యూ గురించి చెప్పండి....

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): సార్, అక్కడ ఇంకా కాల్పులు జరుగుతున్నాయని చెపుతున్నారు. అరెస్టులు చేస్తున్నారు. భయానక వాతావరణం ఉంది.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ) : సార్, రైతులకు ఏడు గంటలు కూడా కరెంట్ ఇవ్వడం లేదు. ....

శ్రీ ఇ. దయాకర్‌రావు : సార్, స్టేట్‌మెంట్ ఇప్పించండి.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారు మీకు హౌజ్ రూల్స్ గురించి, ప్రొసీజర్ గురించి తెలుసు. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ disallow చేసిన తరువాత, ఇక్కడి మూడ్ చూసిన తరువాత లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు రియాక్ట్ అయి హోమ్ మినిస్టర్ గారిని కన్సల్ట్ చేసి he said that he would come back to the House with a statement. You have to understand and appreciate that. Please sit down.

శ్రీ కె. అచ్చన్నాయుడు : సార్, ఎలక్ట్రిసిటీ మీద కూడా ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ : మీరు లేవనెత్తిన అంశం ఈ హౌజ్‌లో డిసకక్స్ చేయబడింది. ఇంకా ఫర్దర్‌గా దానిపైన మాట్లాడాలంటే you will be given an opportunity if you want to bring it to the notice of the House. రేపు అప్రాప్రియేషన్ ఉంటుంది. దాంట్లో you can make a reference to that.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

డా.జి. విజయరామారావు : సార్, మా ఇష్యూ గురించి ....

MR.SPEAKER: Vijaya Rama Rao Garu, your issue is settled. You can sort it out with the Minister.

DR.G.VIJAYA RAMA RAO: Let him make a statement Sir. మీ అడ్వయిజ్ ప్రకారం మేము వచ్చి కూర్చొన్నాము.

మిస్టర్ స్పీకర్ : వాటర్ రిలీజ్ గురించి మీరు లేవనెత్తిన అంశం గురించి you can talk to the Minister and sort it out.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు వెల్ దగ్గర నిలబడి అంతరాయం కల్గించసాగారు)

మీరు లేవనెత్తిన అంశం గురించి ఆల్‌రెడీ హౌజ్‌లో వారం క్రితం డిస్‌కషన్‌కు వచ్చింది. మళ్లీ స్టేట్‌మెంట్ ఏమిటండీ? ఎలా వస్తుందండీ ఒక ఇష్యూ డిస్‌కషన్ అయిన తరువాత. అయినా మీరు ఇప్పుడు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. అది డిస్‌అలౌ అయింది. అయితే తిరిగి చర్చించాలంటే దానికి వేరే పద్ధతులుంటాయి.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి అంతరాయం కల్గించసాగారు)

I am sorry, it cannot be allowed. మీరు ఈ అంశాన్ని తిరిగి లేవనెత్తాలంటే, రేపు అప్రాప్రియేషన్ బిల్లు ఉంది. అందులో మాట్లాడండి. I am sorry, I cannot allow you. మీరు మీ సమయాన్ని కోల్పోతున్నారు.

(స్టేట్‌మెంట్ ఇప్పించండని తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు డిమాండ్ చేయసాగారు)

స్టేట్‌మెంట్ ఎలా ఇస్తారు? ఆల్‌రెడీ స్టేట్‌మెంట్ ఇచ్చారు, దానిపైన చర్చ జరిగింది. ఆల్‌రెడీ ఇష్యూ క్లోజ్ అయిపోయింది. దానిపైన అందరూ మాట్లాడారు. మీరు ఇలా చేసి మీ సమయాన్ని కోల్పోతున్నారు. కావాలంటే రేపు అప్రాప్రియేషన్ బిల్లు ఉంది. అందులో మాట్లాడండి. Nothing more than this. I cannot help you.

(అంతరాయం కొనసాగింపు )

The House is adjourned for ten minutes.

(The House adjourned at 8.49 a.m.)

(విరామనంతరం, సభ తిరిగి ఉదయం 9 గం.08 ని.లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌ.సభాపతి ఉన్నారు)

(ప్రతిపక్ష పార్టీలన్నీ గంగవరం పోర్టు విషయమై ఆందోళన చేస్తూ అంతరాయం కల్గించసాగారు)

శ్రీ ఎం.ఏ.గఫూర్ : సార్, ఇప్పటికీ కాల్పులు జరుగుతున్నాయి. ఒకరు చనిపోయారని తెలిసింది..

శ్రీ కె. అచ్చన్నాయుడు : సార్, ఒకరు చనిపోయారు...

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఇదేమి న్యాయం? ఇంత కిరాతకమైనదా ఈ ప్రభుత్వం...

శ్రీ చాడా వెంకట రెడ్డి : సార్, ఒకరు చనిపోయినట్లుగా వార్త వచ్చింది.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్ గంగవరం పోర్టు ఎవరిది? ప్రయివేట్ వాళ్లది. ప్రయివేట్ వాళ్లకు వీళ్లు ఊడిగం చేస్తారా?

మిస్టర్ స్పీకర్ : గంగవరం ఇష్యూ మీద ప్రభుత్వం స్టేట్‌మెంట్ చేస్తానని చెప్పింది.

శ్రీ నోముల నర్సింహయ్య : ఒకరు చనిపోతే, ఇంకా స్టేట్‌మెంట్ ఏమిటి సార్?

మిస్టర్ స్పీకర్ : స్టేట్‌మెంట్ వద్దా?

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : మీరు ఇక్కడ ఉండి ఏం మాట్లాడరండీ?

మిస్టర్ స్పీకర్ :అవునండీ. కరెంట్ ఇష్యూపైన ఆల్‌రెడీ స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది.

(అన్ని ప్రతిపక్షపార్టీల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ ఎం.ఏ.గఫూర్ : గంగవరం మీద ఏమి జరుగుతున్నదే సభ తెలుసుకోవాలి.

మిస్టర్ స్పీకర్ : స్టేట్‌మెంట్ చేస్తామన్నారు దానిపైన.

శ్రీ నోముల నర్సింహయ్య : ఏమి స్టేట్‌మెంట్ సార్?

ఉ.9.10

(ఇంటరప్షన్స్ )

( తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం ముందుకు వచ్చి వెంటనే మంత్రిగారు స్టేట్‌మెంట్ యివ్వాలని పట్టుపట్టసాగారు. )

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్‌మెంట్ చేస్తారు.

శ్రీ ఇ. దయాకరరావు: హోం మినిస్టర్ గారూ, ఫైరింగ్ జరుగుతూ వుంది. వెంటనే స్టేట్‌మెంట్ యివ్వండి.

మిస్టర్ స్పీకర్: వారు ఈరోజు స్టేట్‌మెంట్ చేస్తామన్నారు.

శ్రీ ఇ. దయాకరరావు: ఇస్యూ చాలా సీరియస్.

( ఇంటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ అయిన తరువాత వారు స్టేట్మెంట్ చేస్తారు. పవర్ యిస్యూ రేపు మాట్లాడండి. He will make the Statement now. స్టేట్మెంట్ చెబుతానని హౌస్‌లో ఎనౌన్స్ చేశారు. Please understand. క్వశ్చన్ అవర్ అయిన తరువాత స్టేట్మెంట్ చేస్తారు.

(Interruptions from Sri M.A. Gafoor)

Gafoor saheb, on your adjournment motion the Finance Minister said that he will make the statement. మీరంతా సీనియర్ సభ్యులు. మంత్రిగారు క్వశ్చన్ అవర్ తరువాత స్టేట్మెంట్ యిస్తామని అన్నారు. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ పైన - going by the seriousness, he said that he would make the statement.

( యింటరప్షన్స్ )

ఔనండీ, యిప్పుడు స్టేట్మెంట్ చేస్తారు.

( ' ఆపాలి, ఆపాలి, ఫైరింగ్ ఆపాలి' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి నినాదాలు )

Please go back to your seats. మీరు మీ స్థానాలకు వెళ్లండి. We will see the reaction of the Government.

మీరు మీ స్థానాలకు వెళ్లండి. వారు మాట్లాడతారు. హోం మంత్రిగారూ, మీరు స్టేట్మెంట్ ఎప్పుడు చేస్తారు.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా,

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు )

అక్కడ జరిగిన సంఘటనల పైన సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ వెంటనే స్టేట్మెంట్ యివ్వవలసిందిగా కోరుతున్నారు. రెండు గంటల్లో స్టేట్మెంట్ యిస్తాను అధ్యక్షా .

( తెలుగుదేశం పార్టీ సభ్యులు, సిపిఐ(యం) పార్టీల సభ్యులు పోడియం ముందుకు వచ్చి వెంటనే మంత్రిగారు స్టేట్మెంట్ యివ్వాలని ఫైరింగ్ ఆపాలని పట్టుపట్టసాగారు )

మిస్టర్ స్పీకర్: మంత్రిగారు స్టేట్మెంట్ యిస్తామన్నారు కదా. After the question hour, he will make the statement.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు పోడియం ముందుకు వెళ్లారు )

వారు వివరాలు తెప్పించుకొని స్టేట్మెంట్ యిస్తారు.

( ఇంటరప్షన్స్ )

MR. SPEAKER: The House is adjourned for 15 minutes.

(Then the House was adjourned at 9.16 a.m., for fifteen minutes.)

( సభ తిరిగి ఉ. 11.11 గంటలకు ప్రారంభమైనది.
గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

MR. SPEAKER: All the questions are deemed to have been answered.
(అనుబంధము -1)

MR. SPEAKER: SNQ Nos. 104A(5334-L) and104-B((5321-N) are postponed.

All the papers are deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Annual Statement of Accounts of the Andhra Pradesh Electricity Regulatory Commission for the year 2002-2003, in compliance with Sub-Para II (5) of Part I of the Schedule under the Andhra Pradesh Electricity Reform Act, 1998 and Section 104(4) of the Electricity Act, 2003.

2. A copy of the Annual Report and Accounts of the Northern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2004-2005, in compliance with Sections 617, 619-A, 619-B of the Companies Act, 1956.

3. A copy of the 28th Annual Report of Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2001-2002, in compliance with Section 619-A of the Companies Act, 1956.

4. A copy in each of the Report of the Comptroller and Auditor General of India (Civil & Revenue Receipts) and the Report of the Comptroller and Auditor General of India (Commercial) for the year ended 31st March, 2005, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

## కమిటీ నివేదికల సమర్పణ

### అంచనాల సమితి నివేదిక సమర్పణ

MR. SPEAKER: Copies of all the Reports of the Committees are deemed to have been presented.

SRI B. VEDA VYAS(Malleswaram): Sir, I beg to present:

"First Report of the Committee on Estimates (2004-2006)."

ప్రభుత్వ హామీల సమితి నివేదిక సమర్పణ

SRI E. PRATHAP REDDY(Athmakur): Sir, I beg to present:

"Third Report of the Committee on Government Assurances (2004-2005)."

అనుసూచిత వర్ణముల సమితి నివేదిక సమర్పణ

SRI N. SUBRAHMANYAM(Sullurpet): Sir, I beg to present:

"First Report of the Committee on Welfare of Scheduled Castes (2004-2005)."

అనుసూచిత జాతుల సమితి నివేదిక సమర్పణ

SRI A. GOVIND NAIK(Khanapur): Sir, I beg to present:

"First Report of the Committee on Welfare of Scheduled Tribes (2004-2006)."

గ్రంథాలయ సమితి నివేదిక సమర్పణ

SRI NADENDLA MANOHAR(Tenali): Sir, I beg to present:

"First Report of the Committee on Library (2004-2005).

MR. SPEAKER: Reports presented.

## 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **XXIV (24)** - అల్ప సంఖ్యాక వర్గాలు

అభ్యర్థన నెం. **XXV (25)** - మహిళా, శిశు సంక్షేమం, వికలాంగుల సంక్షేమం

అభ్యర్థన నెం. **XVIII (18)** - గృహ నిర్మాణం

అభ్యర్థన నెం. **XXI (21)** - సాంఘిక సంక్షేమం

అభ్యర్థన నెం. **XXII (22)** - గిరిజన సంక్షేమం

అభ్యర్థన నెం. **XXIII (23)** - వెనుకబడిన తరగతుల సంక్షేమం

అభ్యర్థన నెం. **XXX (30)** - సహకారం

అభ్యర్థన నెం. **XXVII (27)** - వ్యవసాయం

అభ్యర్థన నెం. **XXXVIII (38)** - పౌర సరఫరాలు

అభ్యర్థన నెం. **XXVIII (28)** - రోషకు సంవర్థనం, మత్స్యాగారాలు

అభ్యర్థన నెం. **XV (15)** - క్రీడలు, యువజన సేవలు

అభ్యర్థన నెం. **XII (12)** - పాఠశాల విద్య

అభ్యర్థన నెం. **XVI (16)** - వైద్యం, ఆరోగ్యం

అభ్యర్థన నెం. **XXI (13)** - ఉన్నత విద్య

అభ్యర్థన నెం. **XXII (14)** - సాంకేతిక విద్య

అభ్యర్థన నెం. **XXVI (26)** - ధర్మాదాయాల నిర్వహణ

అభ్యర్థన నెం. **XL (40)** - ప్రభుత్వ రంగ సంస్థల

అభ్యర్థన నెం. **XXXVI (36)** - పరిశ్రమలు, వాణిజ్యం

అభ్యర్థన నెం. **XXXVII (37)** - పర్యటన, కళలు,సంస్కృతి

అభ్యర్థన నెం. **XXXIX (39)** - సమాచార సాంకేతిక విజ్ఞానం,కమ్యూనికేషన్లు

అభ్యర్థన నెం. **XXIX (29)** - అడవులు,శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం

అభ్యర్థన నెం. **XX (20)** - కార్మిక, ఉపాధి

అభ్యర్థన నెం. **XXXI (31)** - పంచాయితీరాజ్,దేవాదాయ శాఖ

అభ్యర్థన నెం. **XVII (17)** - పురపాలన, పట్టణాభివృద్ధి

అభ్యర్థన నెం. **XXXII (32)** - గ్రామీణాభివృద్ధి

అభ్యర్థన నెం. **X (10)** - అంతరంగిక నిర్వహణ

అభ్యర్థన నెం. **VIII (8)** - రవాణా నిర్వహణ

అభ్యర్థన నెం. **V (5)** - రెవిన్యూ రిజిస్ట్రేషన్

అభ్యర్థన నెం. **VI (6)** - అబ్కారీ నిర్వణ

అభ్యర్థన నెం. **VII (7)** - వాణిజ్య పన్నుల నిర్వ హణ

అభ్యర్థన నెం. **II (2)** - గవర్నరు, మంత్రి మండలి

అభ్యర్థన నెం. **IV (4)** - సాధారణ పరిపాలన

అభ్యర్థన నెం. **XIX (19)** - సమాచారం, పౌర సంబంధాలు

అభ్యర్థన నెం. **III (3)** - న్యాయపాలన

అభ్యర్థన నెం. **I (1)** - రాష్ట్ర శాసన మండలి

అభ్యర్థన నెం. **IX (9)** - ఆర్థిక పాలన, ప్రణాళిక, సర్వేలు గణాంకాలు

( ఆమోదించబడినవి)

MR. SPEAKER: Now, the question is:

"that the Government be granted a sum not exceeding Rs.69,59,80,000/- under Demand No. XXIV - Minority Welfare."

"that the Government be granted a sum not exceeding Rs. 617,72,54,000/- under Demand No. XXV - Woman, Child and Disabled Welfare."

"that the Government be granted a sum not exceeding Rs. 1824,08,90,000/- under Demand No. XVIII - Housing."

"that the Government be granted a sum not exceeding Rs.1553,83,85,000/- under Demand No. XXI - Social Welfare."

"that the Government be granted a sum not exceeding Rs.656,20,75,000/- under Demand No. XXII - Tribal Welfare."

"that the Government be granted a sum not exceeding Rs.391,03,59,000/- under Demand No. XXIII - Backward Classes Welfare."

"that the Government be granted a sum not exceeding Rs.207,80,78,000/- under Demand No. XXX - Co-operation."

"that the Government be granted a sum not exceeding Rs.860,44,80,000/- under Demand No. XXVII - Agriculture."

"that the Government be granted a sum not exceeding Rs.810,94,04,000/- under Demand No. XXXVIII - Civil Supplies Administration."

"that the Government be granted a sum not exceeding Rs.355,93,89,000/- under Demand No. XXVIII - Animal Husbandry and Fisheries."

"that the Government be granted a sum not exceeding Rs.202,21,00,000/- under Demand No. XV - Sports and Youth Services."

"that the Government be granted a sum not exceeding Rs.5463,73,56,000/- under Demand No. XII - School Education."

"that the Government be granted a sum not exceeding Rs.2113,22,66,000/- under Demand No. XVI - Medical and Health."

"that the Government be granted a sum not exceeding Rs.1246,39,29,000/- under Demand No. XXIII - Higher Education."

"that the Government be granted a sum not exceeding Rs.202,87,78,000/- under Demand No. XIV - Technical Education."

"that the Government be granted a sum not exceeding Rs.23,96,26,000/- under Demand No. XXVI - Administration of Religious Endowments."

"that the Government be granted a sum not exceeding Rs.16,07,08,000/- under Demand No. XL - Public Enterprises."

"that the Government be granted a sum not exceeding Rs.386,97,88,000/- under Demand No. XXXVI - Industries and Commerce."

"that the Government be granted a sum not exceeding Rs.115,55,94,000/- under Demand No. XXXVII - Tourism, Art and Culture."

"that the Government be granted a sum not exceeding Rs.82,73,40,000/- under Demand No. XXXIX - Information Technology and Communications."

"that the Government be granted a sum not exceeding Rs.371,36,03,000/- under Demand No. XXIX - Forest, Science, Technoloy and Environment."

"that the Government be granted a sum not exceeding Rs.156,39,02,000/- under Demand No. XX - Labour and Employment."

"that the Government be granted a sum not exceeding Rs.3077,99,59,000/- under Demand No. XXXI - Panchayat Raj."

"that the Government be granted a sum not exceeding Rs.1845,73,53,000/- under Demand No. XVII - Municipal Administration and Urban Development."

"that the Government be granted a sum not exceeding Rs.954,62,44,000/- under Demand No. XXXII - Rural Development."

"that the Government be granted a sum not exceeding Rs.1799,40,30,000/- under Demand No. X - Home Administration."

"that the Government be granted a sum not exceeding Rs.69,81,39,000/- under Demand No. VIII - Transport Administration."

"that the Government be granted a sum not exceeding Rs.960,00,21,000/- under Demand No. V - Revnue Registration and Relief."

"that the Government be granted a sum not exceeding Rs.177,75,36,000/- under Demand No.VI - Excise Administration."

"that the Government be granted a sum not exceeding Rs.248,69,57,000/- under Demand No. VII - Commercial Taxes Administration."

"that the Government be granted a sum not exceeding Rs.15,02,74,000/- under Demand No. II - Governor and Council of Ministers."

"that the Government be granted a sum not exceeding Rs.69,59,80,000/- under Demand No. XXIV - Minority Welfare."

"that the Government be granted a sum not exceeding Rs.229,66,44,000/- under Demand No. IV - General Administration and Elections."

"that the Government be granted a sum not exceeding Rs.53,55,83,000/- under Demand No. XIX - Information and Public Relations."

"that the Government be granted a sum not exceeding Rs.265,39,50,000/- under Demand No. III - Administration of Justice."

"that the Government be granted a sum not exceeding Rs.39,67,59,000/- under Demand No. I - State Legislature."

"that the Government be granted a sum not exceeding Rs.5110,64,22,000/- under Demand No. IX - Fiscal Administration, Planning, Surveys and Statistics."

(PAUSE)

The Motions were carried and the Demands were granted.

## 2005-06 సం.నికి వ్యయపు అనుబంధ అంచనాలు

SRI K. ROSAIAH (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, I get to move:

"That the Government be granted a sum not exceeding Rs.3153,07,40,000/- for further expenditure in the year 2005-2006 as per the Heads of Demands shown in the Notice dated 24th March, 2006."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs.3153,07,40,000/- for further expenditure in the year 2005-2006 as per the Heads of Demands shown in the Notice dated 24th March, 2006."

(PAUSE)

The Motion was carried and the Supplementary Estimates of expenditure for 2005-2006 were granted.

## సభా కార్యక్రమము

( ఉభయ కమ్యూనిస్టు పార్టీలు , తెలుగు దేశం పక్షాలకు చెందిన గౌరవ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి , 'బాధ్యులైన పోలీసు అధికారులను సస్పెండు చేయాలి, మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి, ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి ' అంటూ గట్టిగా నినాదాలు చేశారు. )

గవర్నమెంటు స్టేట్‌మెంట్ చేస్తారని చెబుతున్నారు. అయినప్పటికీ మీరు ఇక్కడకు వచ్చారు.
ఉ . 11 . 20

మిస్టర్ స్పీకర్ : దయచేసి మీ స్థానాలకు వెళ్లండి . మినిస్టరుగారు స్టేట్‌మెంట్ ఇస్తారు .

## ప్రకటన
## గంగవరం గ్రామంలో జరిగిన కాల్పుల గురించి

( పోడియం దగ్గర వున్న గౌరవసభ్యులంతా తమ స్థానాలకు వెళ్లారు )

శ్రీ నోముల నర్సింహయ్య : కాపీలు ఇవ్వమనండి సార్ .

శ్రీ కె . జానా రెడ్డి : సమయం చాలా కొద్దిగా ఉంది కాబట్టి త్వరగా చేశాము . కాపీలు కొద్దిగా వున్నాయి . మీకు అందజేస్తాను . ఉన్న కాపీలను పంపుతున్నాము .

Sir, on 27.03.2006 between 07.30 and 08.00 AM large number of people gathered at Gangavaram village as per their announced programme of stopping port work. The DCP (Law & Order) and three ACsP with sufficient number of Inspectors and 10 platoons of APSP/AR were present at the spot. 144 Cr.PC was already promulgated. The villagers started attacking the Police with stones and sticks. The pole fired teargas shells and subsequently resorted to lathi charge to disperse the mob. The mob continued to indulge in violence and attacked the police. In the process ACP Head Quarters present there and 22 other police men received stone injuries. The ACP was injured on the face. Police opened fire in the air. The crowd grew more violent and continued to attack the Police. Police opened fire in self defence. One person by name Chowdpally Nooka Raju, Steel Plant worker died. Police men have been shifted to Hospital for further treatment. Injured villagers have not been traced so far. Additional forces have been sent to the spot. The situation is tense, but under control.

శ్రీ నోముల నర్సింహయ్య : ఏమి స్టేట్‌మెంట్ సార్ ఇది ? ఏమిటండీ ఇది ? ఇది స్టేట్‌మెంట్ అంటారా ?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, ఏదైతే సంఘటన జరిగిందో టివిలలో లైవ్ చూపిస్తున్నారు . వాస్తవాలు జరిగింది లైవ్ వస్తుంటే మంత్రిగారు హైడ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప వాస్తవాలు చూపించే పరిస్థితి లేదు . ఇందులో మీరు చెప్పినదాని ప్రకారము యితే ఈ

2 7 . 3 . 200 న 7 . 30 నుండి 8 గంటలకు ఎక్కువమంది అక్కడ గ్యాదర్ అయ్యారు . వారు అక్కడ ఆల్‌పార్టీలు కవర్ కాబడి పీస్‌ఫుల్‌గా ధర్నా చేస్తున్నారు . చేసేవారిని మీ పోలీసులే డిస్టబ్ చేశారు . చేసి 10 ప్లాటూన్ల ను ఎందుకు తీసుకుని పోయారో మీరే చెప్పాలి . ముగ్గురు ఎసిపిలు, ఒక డిసిపి , వారు పీస్‌ఫుల్‌గా డిమానిస్ట్రేషన్, హంగర్‌స్ట్రైక్ చేస్తున్నవారిని డిస్టబ్ చేసి మళ్లీ ఈ స్టేట్‌మెంట్ ఇవ్వడం దారుణం . విలేజర్స్ తిరిగి ఎటాక్ చేశారని స్టేట్‌మెంట్ ఇవ్వడం దారుణం, మీరు వారిని ప్రొవోక్ చేసి దారుణంగా ప్రవర్తించారు . అక్కడ వున్న గ్రామస్థులు మత్స్యకార్మికులు . అక్కడ చేపలు పట్టుకుంటూ ఆ వృత్తిపైన ఆధారపడ్డారు . వారికి అన్యాయం జరిగిందని చాలా ప్రశాంత వాతావరణంలో ధర్నా చేస్తుంటే మీరు ఇవన్నీ చేయడం దారుణం . మీరు ఇక్కడ స్టేట్‌మెంట్‌లో అంటున్నారు మాక్ ................ టివిలలో మీరు చూశారో లేదో గానీ చాలా దారుణంగా పోలీసులు అయితే ఆడ, మగ తేడాలేకుండా ఒకవైపు భాష్పవాయువు ప్రయోగించి ఫైరింగ్ చేశారు . ఇంటింటికి వెళ్లి బాలింతలు అని కూడా లేకుండా కాళ్లతో తొక్కి తొక్కి పడేసింది టివిలలో చూపించారు . పడిపోయిన వారిమీద లాఠీచార్జి చేశారు . మాట్లాడుతుంటే కొట్టారు . అరెస్టు చేసి లారీలలో విసిరి విసిరి వేశారు . ఇంత దారుణం చేసి ఏమీ చేయలేదని మాట్లాడడం చాలా దారుణం . మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో సెల్ఫ్ డిఫెన్స్ కోసం చేశామని అంటున్నారు . మీ పోలీసులు చాలా ఎగ్రెసివ్‌గా ప్రవర్తించారు . మీ ప్రతాపం చూస్తే వెనుకబడిన తరగతుల, మత్స్యకారులు వృత్తి పోయిందని ఎన్నోరోజుల నుండి అడుగుతున్నారు . ఈ సమస్య ఈ రోజు కొత్తగా వచ్చింది కాదు . దానిని పరిష్కారం చేయకుండా వాళ్లు అడిగింది మాకు అన్యాయం జరిగింది వృత్తి పోతున్నది కల్పించమని అడుగుతుంటే, న్యాయ సమ్మతంగా రావలసిన డిమాండ్లు పరిష్కారం చేయకుండా చాలా దారుణంగా ప్రవర్తించారు . ఈ స్టేట్‌మెంట్ చూస్తే ఏమీ లేదు . కేవలం కంటితుడుపుగా స్టేట్‌మెంట్ ఇచ్చారుతప్ప నిజాయితీ, చిత్తశుద్ధి తో ఇచ్చిన స్టేట్‌మెంట్ కాదని తెలియజేస్తున్నాను . ఈ విధంగా మేము కూడా హౌస్ తమరు ఎడ్జర్న్ చేస్తే టివిలో చూస్తున్నాము . మీరు కూడా చూశారని అనుకుంటున్నాను . ఇంత దారుణంగా ఇద్దరు చనిపోతే ఒకరే చనిపోయారని ఇచ్చారు . 20 మందిపైన చాలా తీవ్రంగా దెబ్బలు తగలడం వాళ్లు ఆల్‌పార్టీ లీడర్స్ ను అరెస్ట్ చేయడం చాలా దారుణంగా చేశారు . మీ ఆఫీసర్ మోహన్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్‌గా అక్కడ వున్నారు . చాలా దారుణంగా నిన్న, ఈ రోజు కూడా ప్రొవోక్ చేశారు . రెచ్చగొట్టారు, అలాంటి ఆఫీసర్‌ను మీరు పెట్టారు . మీరు సమస్య పరిష్కారం చేయాలంటే వాళ్లను కూర్చోబెట్టి వారితో చర్చ చేసిన తరువాత ఏ విధంగా పరిష్కారం చేయాలో చేయకుండా ఉంది . దౌర్జన్యం చేయాలని అనుకుంటున్నారు . ఈ ప్రభుత్వం ప్రజలను రెచ్చగొడుతున్నారు . ల్యాండ్ ఎక్విజిషన్‌కు పోయినపుడు సర్వస్వం కోల్పోయినప్పుడు మానవతా దృక్పథంతో ఆలోచించాలి . గంగవరం పోర్ట్ చూస్తే విశాఖపట్టణం నుండి ఒకసారి సెటిల్‌మెంట్‌లో వచ్చారు . మరొకచోటకు పొమ్మని అంటున్నాము . వారికి న్యాయసమ్మతంగా ఏ విధంగా చేయాలో ఆ విధంగా రిహ్యాబిలిటేట్ చేయాలి . మనిషి ఒక చోట నుండి ఇంకొకచోటకు వెళ్లేప్పుడు ఏ విధంగా ఇవ్వాలో ఆ విధంగా ఇవ్వకుండా మోహన్‌రెడ్డి రెచ్చగొట్టేవిధంగా ప్రవర్తించారు . దీనికి కారణం అయ్యారు . ఎసిపి, సి ఐలు చాలా దారుణంగా ప్రవర్తించారు.. నేను టివిలో చూశాను . మీరేమీ దాపరికం కాదు . టివిలో లైవ్ వచ్చింది . చాలా దారుణంగా చితకబాదారు . వాళ్లు బాధలలో ఉన్నారు . మరి వారికి దిబ్బపాలెం సాగరతీరంలో లాఠీచార్జి జరిగింది, పోలీసు అప్రమత్తంగా ఉండాల్సినది వారు ఆ విధంగా లేని కారణంగా ఇది జరిగింది . బలవంతంగా మత్స్యకారుల బోట్లను తరలించాలని అనుకున్నారు . వాళ్లు అడిగింది మాకు న్యాయం చేసి తరలించమని వారు మిమ్ములను కోరారు . వాళ్లు ప్యాకేజ్ అడిగారు . ఏ విధంగా ఇస్తారు చెప్పమని

అడిగారు . ఈ పిటీషన్ ఈ రోజు ఇప్పటిది కాదు . ఎప్పటినుండో వారు తిరుగుతున్నారు . వాళ్లు అడిగింది గంగవరం గ్రామంలో ఓడబలిజ, పల్లీలు, జాలరులు, అగ్నికుల క్షత్రియులు మత్స్యకార్మికులుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని 3600 కుటుంబాలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు . రెండవది మత్స్యకార్మికుల పడవలు, వలలు, సామగ్రి వంటి పరికరాలకు ప్రస్తుత ధరప్రకారం ఇవ్వాలని అన్నారు . ఇవి ఇచ్చి ఒక కుటుంబానికి రు 3 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు . నల్లమారెమ్మ పదాల నుండి సముద్రంలోకి కొండతొలిచి 15 అడుగుల రోడ్ నిర్మించి షిప్పింగ్‌జెట్టీకి మార్గం నిర్మించాలనీ, మంచినీటి సౌకర్యం పోర్ట్ యాజమాన్యం ఇవ్వాలని , గంగవరం పోర్ట్ ఉద్యోగాలు దిబ్బపాలెం, గంగవరంలకు 1ః 1 దామాషా ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలనీ మిగిలింది గంగవరం కు ఇవ్వాలనీ, వేటకు పర్మినెంట్ ఉద్యోగం వారికే ఇవ్వాలని అంటున్నారు .

ఉ.11.30

ఎండు చేపలు, పచ్చి చేపలు పని చేసుకునే మహిళా మత్స్య కార్మికులకు పోర్టులోనూ, గోడౌన్‌లోనూ, ఇతర ప్రాంతాలలోనూ స్వీపర్ ఉద్యోగాలు ఇవ్వాలని, పర్మనెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని, వారికి శిక్షణ నిప్పించాలని, కాంట్రాక్ట్ లేబర్ పనులను, మత్స్యకారులకు ఇవ్వాలని, అక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మంచి నీరు, డ్రైనేజ్, హైస్కూలు, రోడ్లు వంటి సౌకర్యాలను కల్పించాలని, అంతే కాక, మత్స్యకారుల పిల్లలకు హాస్టల్ వసతి కల్పించాలని మీకు ఎప్పుడో మెమోరాండం ఇచ్చారు. అక్కడ పని జరగాలని అనుకుంటున్నారు. అటువంటప్పుడు, అక్కడ వారికి ఒక సెటిల్‌మెంట్ ఇవ్వాలి, వారికి న్యాయం చేయాలి. న్యాయం చేసిన తరువాత, వారి న్యాయ సమ్మతమైన కోర్కెలు తీర్చిన తరువాత మాట్లాడవచ్చు కాని, పోలీసులను పంపించి, మీరు దౌర్జన్యం చేయాలనుకుంటున్నారు.

ఇక్కడే కాదు, ఈ రాష్ట్రంలో ఎక్కడైనా సరే చూస్తే, రీహాబిలిటషన్ సరిగా ఇవ్వకుండా, భూములు పోయినా, ఇళ్లు పోయినా, వారికి నష్టపరిహారం ఇవ్వకుండా మీరు విపరీతంగా ప్రవరిస్తున్నారు. కాబట్టి ఎక్కడ చూసినా టెన్షన్ వుంది. వారు తమ సర్వస్వం కోల్పోతున్నారు. సర్వస్వాన్ని కోల్పోతున్నపుడు కనీస రిహాబిలిటేషన్ కల్పించడం, వారికి నమ్మకం కల్పించడం ప్రభుత్వం యొక్క కనీస బాధ్యత. అసలే వారు టెన్షన్లో వుంటే, దానికి తోడు పోలీసులను పంపించి రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఆ విధంగా మీ అధికారులందరూ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించారు కాబట్టే ఇంత అన్యాయం జరిగింది. 48 మంది మత్స్య కార్మికులకు గాయాలయ్యాయి, ఇద్దరు చనిపోయారు. ఆఖరికి గ ర్భిణీ స్త్రీలను కూడా వదిలి పెట్టకుండా చితకబాదారు. బాలింత అని కూడా చూడకుండా బూటు కాలితో తన్నారంటే, జరిగిన సంఘటనను గురించి ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

నేను అడుగుతున్నాను, ఇంత జరుగుతూ వుంటే, అసలు ప్రభుత్వమే సుమోటోగా ముందుకు రావాల్సి వుంది. మొన్న జరిగిన సంఘటనపై ఒక ఎడ్జర్నమెంట్ మోషన్‌ను ఇచ్చారు. మీరు ఇంత జరిగిన తరువాత ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ కుడా చాలా మొక్కుబడిగా ఇచ్చారు తప్ప, మరొకటి కాదు. దీనిని తెలుగుదేశం పార్టీ చాలా తీవ్రంగా ఖండిస్తోంది, గర్హిస్తోంది. ఈ రోజు ఎవరైతే చనిపోయారో, వారికి రు.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. అదే మాదిరిగా చాలా మందికి సివియర్ ఇంజురీస్ అయ్యాయి. అటువంటి వారికి ప్రభుత్వ ఖర్చుతో ట్రీట్‌మెంట్ ఇప్పించి, వారికి రు.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ వ్యవహారం మొత్తం తేలాలి అంటే, ఒక

జుడిషియల్ ఎంక్వైరీని వేయాలి. ఆ విధంగా జుడిషియల్ ఎంక్వైరీ వేసి పోలీసులు ఏ విధంగా దౌర్జన్యం చేసారో, అవన్నీ ఎస్టాబ్లిష్ చేయాలి. అందువల్ల మేము జుడిషియల్ ఎంక్వైరీకి కూడా డిమాండ్ చేస్తున్నాము.

అదే విధంగా అక్కడ మోహన రెడ్డి అనే ఆఫీసర్ ఏ విధంగా రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించారో పత్రికలలో వచ్చింది, అటువంటి ఆఫీసర్‌ను సస్పెండ్ చేసి ఇమ్మీడియట్‌గా ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. అదే మాదిరిగా పోలీసు కాల్పులకు ఎవరైతే బాధ్యులయ్యారో, ఆ అధికారులను అంటే ఎ.సి.పి., డి.సి.పి. లను సస్పెండ్ చేయాలి. కుమార్ అనే వ్యక్తి మంత్రిగారి బంధువునని వీరంగం చేసారు. వారి మీద యాక్షన్ తీసుకోవాలని కూడా మేము డిమాండ్ చేస్తున్నాము. వారి యొక్క న్యాయమైన కోర్కెలను తగిన విధంగా పరిష్కారం చేయాలని, అవసరమైతే ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి ఈ డిమాండ్స్‌ను పరిష్కారం చేసిన తరువాతనే పనులు ప్రారంభించాలని, అంత వరకూ పనులను ఆపివేసి వారికి ఒక ప్యాకేజ్ ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వం చాలా ఘోరంగా విఫలమైంది. మత్స్యకారులను, వెనుకబడిన తరగతుల వారు అనే కనీస మర్యాద కూడా లేకుండా, కనీసం వారు కష్టాలలో వున్నారనే ఆలోచన కూడా లేకుండా ఈ విధంగా చాలా దారుణంగా ప్రవర్తించడాన్ని మా తెలుగుదేశం పార్టీ తరఫున దారుణంగా గర్హిస్తున్నాము, ఖండిస్తున్నాము. ఇప్పటికైనా ప్రభుత్వానికి కనువిప్పు కావాలి, ఇప్పటికైనా మీరు ఆలోచించుకోవాలని, ఆలోచించుకుని ....

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

సర్, అక్కడ మనుషులు చనిపోయి, చాలా తీవ్రమైన పరిస్థితి వుంటే, ముఖ్యమంత్రి గారు నవ్వుతున్నారు, వారి శాసన సభ్యులు, మంత్రులూ నవ్వుతున్నారు. వారికి మనుషులన్నా, మనుషుల ప్రాణాలన్నా లెక్క లేకుండా వుంది. వారికి ప్రజలే గుణపాఠం చెబుతారు. మేము అడిగిన డిమాండ్లు అన్నిటినీ ప్రభుత్వం తక్షణమే అంగీకరించాలని మరొకసారి మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు, వారి దగ్గర వున్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని, జరిగిన సంఘటనపై మాట్లాడారు. మావారు ఎవరైనా నవ్వితే, వారన్న ఒక మాటకు నవ్వారు కాని, వారు వివరించిన వివరణకు కాదు, మత్స్యకారులపై సానుభూతి లేకా కాదు. తెలుగుదేశం పార్టీ దారుణంగా ఖండిస్తోందని అంటే, తెలుగుదేశం పార్టీ వ్యవహారం మీద నవ్వారు తప్ప, మరణించిన మత్స్య కార్మికుల పట్ల కాని, వారిం కుటుంబ సభ్యుల పట్ల కాని, వారికి మించిన సానుభూతి ఈ ప్రభుత్వానికి వుంది. ఎవరూ ఈ పవరిస్థితిని సంతోషంగా భావించడం లేదు, అందరమూ తీవ్రంగా ఖండిస్తున్నాము, ఇటువంటి పరిస్థితి రాకూడదనే కోరుకుంటున్నాము. ఎవరైనా రావాలని అనుకుంటే, వారు రాజకీయ లబ్ది కోసమే కోరుకుంటారేమో కాని, ఈ ప్రభుత్వానికి అటువంటి ఆలోచన లేదు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఒక్కోసారి బాగా బాధ వుంటుంది. ఆ బాధలో 1, 2 తప్పులు దొర్లే అవకాశం వుంటుంది. ఇటువంటి సంఘటన జరిగిన తరువాత మీకు ఏ మాత్రమైనా సీరియస్‌నెస్ వుంటే, మీరు నవ్వకుండా బాధ పడాలి. మీకు బాధ లేకుండా నవ్వుతూ వుంటే, అది చాలా దారుణమైన సంఘటన. ఇంత దారుణం జరిగిన తరువాత మీరు సిగ్గుపడాలి. బలహీన వర్గాల వారిపైన ఇంత దారుణంగా

దాడి జరిగితే, ఆ సందర్భంలో మాట్లాడినపుడు ఒక్క మాట స్లిప్ అయిందని మీరు నవ్వే పరిస్థితికి వచ్చారంటే, ఇంత దారుణమైన సమస్య పట్ల మీకు ఎంత సీరియస్‌నెస్ వుందో అర్థమవుతోంది. దయచేసి ఈ నాన్‌సీరియస్‌నెస్‌ను వదిలిపెట్టండి. దయచేసి కనీసం మనిషి ప్రాణాల విలువను చూడండి. ఒకవైపున పేదవారు కష్టాలు పడుతూ వుంటే, మీరు నాన్ సీరియస్‌గా వుండడం మంచిది కాదని, సీరియస్‌గా వుండాలని మరొకసారి మనవి చేస్తున్నాను.

డా. జి.విజయరామారావు : స్పీకర్ సర్, ప్రజలు అవకాశం ఇచ్చినపుడు, ప్రభుత్వాన్ని నడిపే అవకాశం వారికి చేజిక్కినపుడు, ఇప్పుడు వారు చెప్పిన చిత్తశుద్ధి, అంకిత భావం గతంలో వారు ఎంతవరకూ ప్రదర్శించారనే ది ఆలోచించాలి. అప్పుడు వారి చేతిలో కూడా అవకాశం వుండేది. అటువంటి సంఘటనలు జరిగినపుడు వారు ఏ విధంగా డీల్ చేసారో వారు కూడా ఆలోచించుకోవాలి. వారు చెప్పిన అంకిత భావం ప్రజలకు కనిపించలేదు కాబట్టే వారు ఇప్పుడు ఇటు వైపు కూర్చున్నారు. ఆ రోజు బషీర్‌బాగ్‌లో జరిగిన సంఘటనను గురించి ఎవరూ మరచిపోరు. పిట్టల్ని కాల్చినట్లుగా కాల్చారు. ఆ రోజు మరి ప్రజల పట్ల అంకిత భావం, దయార్ద్ర హృదయం వారు కనబరచి వుండి వుంటే, ఎవరూ ఈ రోజున ఏమీ అనకపోయి వుండేవారు. ప్రజా సమస్యల పట్ల రియాక్ట్ అయిన విధానం గురించి ఈ హౌజ్‌లో అన్ని వర్గాల వారికీ తెలుసు, ఎవరూ మరచిపోలేదు. ఈ రోజు జరిగిన సంఘటన విషయానికి వస్తే, గతంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ వచ్చిన సందర్భంగా, అక్కడున్న ప్రజలు కొందరిని తరలించి, గంగవరంలో వారికి నివాసాలు ఏర్పాటు చేసారు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు గంగవరం పోర్టు నిర్మాణానికి అనుమతినిచ్చి, రెండోసారి మళ్లీ ఆ ప్రజలను, మత్స్యకారులను, ఆ కుటుంబాలను అక్కడ నుంచి తరలించి, దూర ప్రాంతాలకు పంపిస్తామంటే, వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో వున్న ప్రభుత్వాలు సరియైన నిర్ణయాలు తీసుకుని, సరియైన రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ ప్యాకేజ్ ఇచ్చి వున్నట్లయితే, ఈనాడు ఈ సమస్య ఇంత జటిలమయ్యేది కాదు. గత ప్రభుత్వాలు సరిగ్గా నిర్ణయం తీసుకోకపోతే ఇప్పుడున్న ప్రభుత్వమైనా రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ ప్యాకేజ్ సక్రమంగా వర్తింపజేసే విధంగా వుండి వుంటే ఈ విధమైన సంఘటనలు జరిగి వుండేవి కానే కాదు.

ఈ సంఘటన యొక్క పూర్వాపరాలను గురించి ఇందులో ఏ మాత్రమూ మెన్షన్ చేయలేదు. ఈ రోజు 7.30 తరువాత జరిగిన సంఘటనను గురించి మాత్రమే చెప్పారు. ఇందులో The D.C.P. ( Law & Order ) and three A.C.s.,P., with sufficient number of Inspectors and 10 platoons of A.P.S.P./AR., were present at the spot అని చెప్పారు. అంటే సఫీషియంట్ నంబర్‌లో పోలీసులను ప్రభుత్వం తరలించింది. సఫీషియంట్ నంబర్ అంటే ఏమిటి ? అక్కడ ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. అవసరమైతే వారిని బలవంతంగా లాఠీతో, తుపాకులతో లోబరచుకునేందుకు, బెదిరించేందుకు ముందుగానే పోలీసు అధికారులు, యంత్రాంగం సరియైన సమూహాలతో అక్కడకు వెళ్లారంటే, కావాలనే ఈ సంఘటనకు పాల్పడినట్లుగా కనిపిస్తోంది.
ఉ. 11.40

ఇక్కడ ఒక విషయం గమనించాలి. జిల్లా అధికార యంత్రాంగం ఉంది, కలెక్టర్ గారు ఉన్నారు. అనేక సంతకాలు ఉన్నాయి. ఈ సంఘటన ఉదయం 7.30 గంటలకు జరగలేదు. మూడు, నాలుగు రోజుల నుండి ఈ సంఘటన జరుగుతున్న సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం అందరూ వారి దగ్గరు వెళ్లి, వాళ్ల

డిమాండ్స్ ఏమిటి,  వాళ్ల కోరికలు ఏమిటి , ఆర్. ఆర్ ప్యాకేజ్ క్రింద ఇంకా అధనంగా ఎంత డిమాండ్ చేస్తున్నారని తెలుసుకోవాలి కదా.  ప్రభుత్వ పరంగా ఏమి ఇవ్వగలుగుతాము, ఏమి ఇవ్వలేము అని కన్విన్స్ చెయ్యగలిగే బాధ్యత  జిల్లా అధికార యంత్రాంగానికి లేదా?  ఒకేసారి పోలీసులను తరలించి, ఆడవాళ్లు, మగవాళ్లు అని చూడకుండా వారిని నిర్ధాక్షిణ్యంగా అమానుషంగా బాదడం ఎంతవరకు సవంజసం?  ఫైరింగ్ చేస్తే ఇద్దరు చనిపోయారు, ఇంకొకరు ప్రమాధకర పరిస్థితులలో ఉన్నారు.  ఇంకా చాలా మందికి గాయాలు అయ్యాయి.  ప్రభుత్వ పరగా, నిర్ధిష్టంగా చేపట్టగలిగిన చర్యల గురించి స్టేట్‌మెంట్‌లో కవర్ కాలేదు.  ఆర్. ఆర్  ప్యాకేజ్ సంగతి గురించి ప్రభుత్వం చెప్పాలి.   వాళ్లు ఎంతవరకు డిమాండ్ చేస్తున్నారు,  ప్రభుత్వం ఎంతవరకూ ఇవ్వగలుగుతుంది అనేవి స్టేట్‌మెంట్‌లో చెప్పవలసిన అవసరం ఉంది. అట్లాగే,  గాయపడిన వారి కుటుంబాలకు, చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వవలసిన అవసరం ఉంది.  చేపలు పడితే తప్ప వాళ్ల కుటుంబాలు గడవవు.  పోలీస్ ఫైరింగ్‌లో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించవలసిన అవసరం ఉంది.  చనిపోయిన వారి కుటుంబాలకు పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారి కుటుంబాలకు అయిదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలి.  అంతే కాకుండా ఈ సంఘటనలో పోలీస్ అధికారులు ఎవరైతే  నిర్ధాక్షిణ్యంగా వ్యవహరించారో, వెనుకా ముందు  చూడకుండా ఫైరింగ్‌కు ఆర్డర్ ఇచ్చారో, ఆ పోలీస్ అధికారులపైన వెంటనే చర్య తీసుకొని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా, పోలీస్ అధికారులు అతిగా వ్యవహరించకుండా  ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది.  ఈ దిశలో ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం,  ఆర్.ఆర్ ప్యాకేజ్‌ను సమర్థవంతంగా, సక్రమంగా లబ్ధిదారులకు అందరికీ వర్తింప చేసే విధంగా దీనిని రివైవ్ చేసి సక్రమంగా ఆర్.ఆర్ ప్యాకేజ్ అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.  అలాగే, ఎక్స్‌గ్రేషియా ఇస్తూ సంబంధిత అధికారుల పైన తక్షణమే చర్య చేపట్టాలని టి.ఆర్.ఎస్ పక్షం నుండి డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పెద్దలు హోం మినిస్టర్ గారు  స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇది ఏ విధంగా ఉందంటే, దొంగే " దొంగ, దొంగ " అని జనం నుండి తప్పించుకుపోయినట్లు ఉంది.  ఏమిటి సార్ ఇది? Police opened fire in the air. The crowd grew more violent and continued to attack the Police.  ఇక్కడ  మరీ సిగ్గుచేటుగా ఉంది. The injured villagers  have not been traced so far. అంటే సముద్రంలో కలిపారా?  ప్రభుత్వమా లేక ప్రైవేట్ వ్యక్తులా?  నేను ఎవరిని ఉద్దేశించి మాట్లాడడం లేదు. ప్రభుత్వం అంటే  it is for the State, for the Public.  ఎవరు ఎక్కడికి  పోయారో మనకు తెలియదు. పది ట్రూప్స్ వెళ్లాయి అక్కడకి.  మాంసం ముద్దలు  చేసుకొని తిందామనుకున్నారా వాళ్లు?

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

(ట్రెజరీ బెంచెస్ వైపు చూస్తూ) ఆగండయ్యా, మీ గతి కూడా అంతే అవుతుంది.  అనవసరంగా మాట్లాడకండి.  సిగ్గుతో తల వంచుకోవాలి.

అధ్యక్షా, ఈ స్టేట్‌మెంట్ అత్యంత బాధాకరం.  మన ప్రభుత్వంలో  మన వాళ్లు  ఆఫ్టాల్ ఒక ప్రైవేటు పోర్టు కోసం చేస్తున్నారు.  గవర్నమెంట్‌కి ఏమి ప్రాణాలు పోవడం లేదు.  1986 నుండి అక్కడ పెండింగ్‌లో ఉంది. పెద్దలు రాజశేఖర రెడ్డి గారు ఇక్కడ నుండి గంటల తరబడి మాట్లాడారు.  మీరున్నారు, నేనున్నాను. 25 వ తేదీనాడు టెన్షన్ వచ్చింది.  అంతకుముందు పెద్దలు రామ్మోహనరావు గారు  ఏమి మాట్లాడారు? మీరు ఛైర్‌లో ఉన్నారు కదా!   రోశయ్య గారు  కోస్టల్ ఏరియా డెవలప్‌మెంట్ గురించి మాట్లాడుతుంటే నేను ఈ

మాట చెప్పాను. రోశయ్య గారు! పేదలకు ఉరితాళ్లు కావొద్దు, పెద్దలకు ఆహారం కావొద్దు మీ డెవలప్‌మెంట్ అని చెప్పాను. మా ప్రశ్నకు రామ్మోహన రావు గారు ఏమి చెప్పారంటే, ఎన్నికలు ఉన్నాయి, ఎన్నికలు ఉన్నాయి కాబట్టి నేను ప్యాకేజ్ అనౌన్స్ చెయ్యలేదు, ఖచ్చితంగా ఏదో ఒకటి చేసే, పేదలను ఆదుకున్న తరువాతే పనులకు వెళ్తాము అని చెప్పారు. 25వ తేదీన జరిగింది అక్కడ. అత్యంత సిగ్గుతో తలవంచుకోవాలి. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన వర్గాలు అవి. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించిన వర్గాలు అవి. ఎంత సిగ్గుమాలని పని ఇది? ఈ జానారెడ్డి గారు అపాయింట్ చేశారా వారిని? Government is a continuous process. కిరాతకంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుంది. ఆ రోజు కాల్చినవారే ఈరోజు కాల్చారు. కాబట్టి వారు అటువెళ్లారు. వీరు ఎటు వెళ్తారో? విచారం వ్యక్తం చెయ్యకపోవడం ఎంత బాధాకరం సార్. Is it democratic country. నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. గంగవరం పోర్టు అనేది ప్రైవేట్ వారికి సంబంధించినది. మనకు సేవలు అందించి ఉండొచ్చు నేను కాదనడం లేదు. ఈ గంగవరం అనే గ్రామం విశాఖ స్టీల్ ప్లాంట్ పెట్టినప్పుడే తీసివేయబడింది. రెండవసారి, తీసివెయ్యబోతున్నారు. కనీసం నేచురల్ జస్టిస్ ఉండదా? నేచురల్ జస్టిస్ సహజనీయం. రెండవసారి తీసివెయ్యడం కోసం ఇరవై అయిదు వేల రూపాయలు ఇస్తామంటే అన్ని పార్టీల వాళ్లు ఇది సరైనది కాదండి, వాళ్లు చేపలు పట్టి పొట్టపోసుకుంటున్నారని చెప్పారు. అలాంటప్పుడు ఊరుకోవాలి కదా. పొద్దున్నే వారికి ఎవరికి అధికారం ఇచ్చారు? అధికారులా లేక బ్రిటీష్ వారు పంపించిన రాయబారులా? వాళ్లు ఆలోచించి, ప్యాకేజ్ ఇవ్వాలని ఆపాలి కదా. ఆపకుండా పైగా వారు ఏమి చేశారంటే మొత్తం బోట్లు తగలబెట్టారు. చట్టసభలో ఉన్న పెద్దల ఆస్తులను ఎవరైనా ధ్వంసం చేస్తుంటే ఊరుకుంటారా? వీళ్ల ఆస్తికి ఒక రక్షణ, పేద వాడి ఆస్తికి ఒక రక్షణా? నిస్సిగ్గుగా తలవంచుకోవాలి సార్ ఈ హౌస్. వారి దగ్గర ఉండే ఆయుధం బోట్లు నడిపే కర్రలు. కొడుతుంటే పాము అయినా వేటాడుతుంది సార్. అంతకంటే నిస్సహాయులా వాళ్లు? ప్రభుత్వం కావాలనే ప్రైవేటు వాళ్ల కొమ్ము కాయడం కోసం ఈ ధారుణానికి ఒడిగట్టింది సార్. చర్చలు విఫలమయ్యాయి. జిల్లాకలెక్టర్ గారు ఆల్ పార్టీస్‌ని పిలిపించవచ్చు కదా! మోహన్ రెడ్డి ఏమైనా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియానా? ఆయనను మాట్లాడనివ్వడా కలెక్టరు. " సంగతి తేలుస్తాం' - డిప్యూటి కలెక్టర్ , సిగ్గుందా సార్ అసలు. ఉద్యోగులా లేక నాజీలా? హిట్లర్లా వీళ్లు? ఎవరది సార్ డబ్బు? రేపు అప్రాప్రియేషన్ బిల్ పాస్ చెయ్యబోతున్నాము. ఎందుకు సార్ అది, ఈ మందిని చంపడం కోసమా? ఇప్పుడన్నీ గిలిటన్ చెయ్యబోతున్నాము, మందిని కాల్చుకొని తినడం కోసమా? నిన్న జరిగిన సంఘటనకు సంబంధించి జిల్లా యంత్రాంగానికి బాధ్యత ఉంటే ఆంధ్రా దేశానికి పరిపాలన చేసే వాళ్లయితే, ప్రైవేట్ వాళ్లకు ఊడిగం చేసేవాళ్లు కాకపోతే వీళ్లందరినీ పిలిచి మాట్లాడాలి కదా! మాట్లాడేది పోయి పది ట్రూపులను పంపించారు. ఒకటి కాదు రెండు కాదు పది. 144 సెక్షన్ అంట. పది మంది ఎ.సి.పిలు, నాలుగు వందల మంది పోలీసులు సార్. కడుపుతో ఉన్న ఆడ మనిషిపై రాళ్లు వెయ్యడం అంటే పోలీసులు సిగ్గుపడాలి. ఇళ్ల మీద బాంబులు వేస్తారా? ఇదేమైనా ఫ్యాక్షన్ రాజ్యం అనుకున్నారా?

మ. 11.50

ఇళ్లపై బాంబులు వేయడం ఏమిటి. ఆ పోర్టుని అక్కడ కట్టకపోతే, మీ సర్కారు క్రిందకు మీదకు అయిపోతుందా.

మిస్టర్ స్పీకర్ :- నర్సింహయ్యగారు ముగించండి.

శ్రీ నోముల న ర్సింహయ్య :- అధ్యక్షా, మీరు మాట్లాడవద్దంటే కూర్చొంటాను. అక్కడ మత్స్యకారులు చచ్చిపోతున్నారు. రోశయ్య గారు, మంత్రి గారు గతంలో సభలో హామీ ఇచ్చారు. ప్రతిపక్షాల వారితో చర్చించకుండా ఈ కార్యక్రమాన్ని ఎందుకు చేశారు. వందలాది మంది పోలీసులను ఎందుకు తీసుకు వెళ్లారు. పోలీసులను పెద్దలకు ఊడిగం చేయించడానికి పెట్టుకొన్నారా, లేక పేద వాడికి సర్వీసెస్ చేయడానికి పెట్టుకొన్నారా తేల్చాల్సిన అవసరం ఉంది. ఆ జిల్లా కలక్టర్ నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు ఉన్నారు. జిల్లాలో ఇంతటి కిరాతకం జరుగుతుంటే, రెక్కాడితే కానీ డొక్కాడని పేద వారి పై అటువంటి చర్యలకు పాల్పడుతుంటే, జిల్లా కలక్టర్ ఏమి చేశారు, మీ యంత్రాంగం ఏమి చేసిందని అడుగుతున్నాను. డెప్యూటీ కలక్టర్ బాబు జాగీరా అది, గంగవరం పోర్టుని ఆయనకు జాగీరుగా మీరు వ్రాసి ఇచ్చారా. చేపలను పట్టుకొనే హక్కు మత్స్యకారులది. అది వారి కాన్స్టిట్యూషనల్ రైట్. మీరు వీరికి అమౌంట్ ఇవ్వకుండా, ప్యాకేజీ ఇవ్వకుండా, రిహాబిలిటేషన్ కల్పించకుండా, ఈ విధంగా చేసే అధికారాన్ని మీకెవ రిచ్చారు. సహజమైన న్యాయానికి వ్యతిరేకంగా ప్రవర్తించే హక్కు మీకెవరిచ్చారు. ఇది అత్యంత బాధాకరంగా ఉంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో లక్షలాది మంది మత్స్య కారుల మనో భావాలు దెబ్బతింటున్నాయి. ఈ ప్రభుత్వం ఏదిపడితే అది చేయడానికి కాదు. ఇప్పటికే ఒక వ్యక్తి చనిపోయాడు. మరో అమ్మ చనిపోయే పరిస్థితి ఉంది. జానారెడ్డి గారి స్టేట్మెంట్ అయ్యే వరకు ఆమెను బ్రతికించారు. అప్పటిదాక బ్రతికించి, మొత్తం బ్రతికిస్తే ఇంకా మంచిది. ఆ చనిపోయిన కుటుంబంలో బోడిపాటి నర్సరాజు, పాపారావు, సిహెచ్. రాజు ఉన్నారు. మిగతా వారు మీకు కనిపించుకుండా పోయారు, వీరంతా చావు బ్రతుకు మధ్య ఉన్నారు. మీ మానవ మృగాలు ఏమైనా, కోసుకొని ఖైమా చేసుకొని తింటారా ఏమి చేస్తారో చెప్పాలి.

(అంతరాయం )

ఇప్పటికీ ట్రేస్ అవుట్ కాలేదని అంటున్నారు. ధర్మాకుమార్ ఎవరు. ఎ.సి.పి.లు డి.సి.పి.లు.... అరుపులు మీకు ఎందుకయ్యా మీర ంతా సిగ్గుతో తల వంచుకోవాలి. వారు (తెలుగుదేశం) గతంలో ఎలక్ట్రిసిటీ ఉద్యమంలో, ప్రజలను కాల్చి చంపినందుకు అటువైపు (ప్రతిపక్షం)పోయారు. నామ రూపాలు లేకుండా పోయారు. మీరు అలాగే, నామరూపలు లేకుండా పోతారని ఛాలెంజ్ చేసి చెపుతున్నాను. ఎన్నికల ముందు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అన్నారు. అంటే, ఆ రోజుల్లో ఉన్న చీకటి రోజుల రాజ్యమా ఇది, లేక సోనియాగాంధీ నాయకత్వంలో ఉన్న రాజ్యామా మీరు చేసేది. ఈ రోజు ఈ చావులకు కారణం ఎ.సి.పి.లు డి.సి.పి., సి.ఐ., ఎస్.ఐ. లని చెపుతున్నాను. వారిపై చర్యలు తీసుకొంటారా, లేదా. అధికార యంత్రాంగం, జిల్లా నాయకత్వం, బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించనందుకు వారిపైన బాధ్యత తీసుకొంటారా, లేదా. పోలీసులు చనిపోతే పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇస్తామన్నారు. వీరికి కూడా పది లక్షలు ఎందుకు ఇవ్వరని అడుగుతున్నాను. గాయపడిన వారికి రూ.5లక్షలు ఇవ్వాలి. ఈ విషయంలో న్యాయ విచారణ జరిపి, సహజ న్యాయానికి వ్యతిరేకంగా, ఆస్థి హక్కును నాశనం చేసినందుకు అధికారులపై చర్య తీసుకొంటారా, లేదా చెప్పాలి. అక్కడ పనులను ఆపుతారా, లేదా చెప్పండి. మీకు గంగవరం పోర్టు ముఖ్యమా, లేక ఆంధ్ర ప్రదేశ్లో ఉన్న పేద ప్రజలు ముఖ్యమా చెప్పండి. గంగవరం పోర్టు ముఖ్యమైతే, ప్రైవేటు వారికి ఉడిగం చేయాలనుకొంటే అ పనులు ఆపకండి. కానీ, ప్రతిపక్షంలో రాజశేఖరరెడ్డి గారు ఉన్నప్పుడు ఖచ్చితంగా ఆపాలని చెప్పారు. నేడు ఆ పనులను ఆపుతారా, లేదా, చెప్పాలి. అక్కడి ప్రజలకు ఖచ్చితంగా న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. వాస్తవంగా, ప్రభుత్వం పేద ప్రజల కోసం పాటుపడే ప్రభుత్వంగా ఉండాలి, కానీ, ప్రైవేటు వారి కోసం మాత్రమే ఉన్న ప్రభుత్వంగా, ఈ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుంది. అక్కడ బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయకుండా, ఈ రకమైన పనులను ఆపు చేయకుండా, ఎక్స్గ్రేషియా

ఇవ్వకుండా, జిల్లా అధికారులపై తగిన చర్యలు తీసుకోకుండా ఉంటే, మీతో సహకరించడానికి మేము సిద్ధంగా లేము. ప్రభుత్వం కూడా, గంగవరం పోర్టు లాగే రాజు గారికి ధారా దత్తం అవుతుందా, ప్రజలకోసం ఉండి పనిచేస్తుందా. జరిగిన దానికి విచారం వ్యక్తం చేసి, మా డిమాండ్స్‌ని ఒప్పుకొంటుందా, లేదా చెప్పాలి. ఆ రోజు పిట్టల్ని కాల్చినట్లు కాలిస్తే పదకొండు రోజులు నిరాహారదీక్ష చేశాము. మరి వీరి ఆస్థులను కాపాడకుండా వారి ఇళ్లపై బాంబులు వేస్తున్నారు. వీరికి ఈ హక్కు ఎవరు ఇచ్చారని అడుగుతున్నాను. గతంలో సభలో ఇచ్చిన హామీని మీరు తప్పిన విషయంలో ఏ రకమైన వివరణ ఇస్తారో ఇవ్వాలి. ఆ రకంగా చెప్పి చేతులు కడుక్కోవాలి. లేకపోతే ఈ పరిస్థితుల్లో మిమ్మల్ని మత్స్య కార్మికులు, ప్రజలు, వెనుకబడిన వర్గాల వారు క్షమించరు. ఈ విషయాలను మీరు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి):- అధ్యక్షా, హోం శాఖ మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చూస్తే, పూర్తిగా పోలీసు శాఖ వారు వ్రాసి ఇచ్చిన స్టేట్‌మెంట్‌గా, ఏకపక్షంగా ఇచ్చిన స్టేట్‌మెంట్‌గానే కనిపిస్తోంది. అక్కడ జరిగిన సంఘటన తీరుతెన్నులు ప్రతిబింభించడం లేదు. వాస్తవాలు ఇందులో పొందుపరచడం లేదు. ఏ రకమైన సంఘటనలు చోటు చేసుకొన్నాయో, ఈ స్టేట్‌మెంట్‌లో పొందు పరచకపోవడం వల్ల పోలీసు శాఖ మంత్రిగా న్యాయం జరపడం లేదని తెలియజేస్తున్నాను. వాస్తవంగా ఈ సంఘటన పది పద్నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇది ఈరోజకీరోజు వచ్చింది కాదు. 1984లో విశాఖపట్నం పోర్టు దగ్గర నుండి అప్పుడు లేచిపోవడం జరిగింది. ఇప్పుడు ఈ గంగవరం పోర్టు వచ్చిన తరువాత, 7 కి.మీ. వెళ్లి పడవ నడుపుకోవాల్సి రావడం ఆవేదనకు గురిచేస్తున్నది. వారికి పునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్న విషయాన్ని స్పష్టంగా గుర్తించాలి. ప్రభుత్వానికి అనేక పద్ధతుల్లో వీరు విజ్ఞాపన పత్రాలను పెట్టుకొన్నారు. శాంతియుతంగా, ధర్నాలు పికెటింగ్స్ చేశారు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఊరుకొంది. ఈ విషయమై ఇదే సభలో మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు గారు, ఆల్ పార్టీ మీటింగ్ పిలిచి, అవసరమనుకున్న పద్ధతిలో దీనిపైన చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. అది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. ఇదే శాసనసభలో, హామీ ఇచ్చిన తరువాత కూడా ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరం. శనివారం నాడు ఏమి జరిగిందంటే, డెప్యూటీ స్పెషల్ కలక్టర్ మోహన్‌రెడ్డి గారు వెళ్లి 'మీ అంతు చూస్తాం, మీ సంగతి తేలుస్తాం' అని ఆయన అక్కడున్న వారిని రెచ్చగొట్టిన పరిస్థితి ఉంది. మత్స్య కారులు ఆవేదనలో ఉండి, నిరాశ నిస్పృహలో ఉన్న వీరిని రెచ్చకొట్టె విధంగా కలక్టర్ గారి చర్యలు కనిపిస్తున్నాయి.

స్టేట్‌మెంట్ చూస్తే, ఎ.సి.పి., ఏ.ఆర్. లు అసలు అక్కడ 144 సెక్షన్ విధించాల్సిన పరిస్థితులు ఎందుకు వచ్చాయని ప్రశ్నిస్తున్నాను. జిల్లా కలక్టర్ హెడ్ క్వార్టర్స్‌లో ఉంటారు. ఆయన వీరందర్ని ఒకసారి పిలిచి, సమస్యను పరిష్కరిస్తే సరిపోయేది. అటువంటిది చేయకుండా ఉండడం ఎంతవరకు సమంజసం. సంఘటనకు బాధ్యులు ఎవరన్న విషయం చర్చించాలి. మనందరికి తెలుసు, ఆనాటి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచినప్పుడు డిసెంబరు 28వ తేదీ 2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీల విషయంలో ఛలో అసెంబ్లి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా, పోలీసులు ప్రజలపై కాల్పులు జరుపగా, ముగ్గురు బలైనారు. ఆ చీకటి రోజుని, దుర్దినం అని ఆ రోజు ఆ ప్రభుత్వం పై పెద్దఎత్తున ఆందోళన చేశాము. ఈ రోజు అసెంబ్లీ జరుగుతుంటే, శనివారం రోజున కూడా సభ జరిగింది. పోలీసులు, అధికార యంత్రాంగం శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయన్న జ్ఞానం, ఆలోచన లేకుండా మత్స్యకారులపైన గంగపుత్రులపైన దాడి చేయడంలోని ఆంతర్యం ఏమిటని అడుగుతున్నాను.

మ. 12.00

ఈ రోజున మీ ద్వారా అడుగుతున్నాను. ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాను. వాస్తవంగా మత్స్యకారులకు పునరావాసం కల్పించ వలసిన బాధ్యత ప్రభుత్వం పైన లేదా? ఆ విధంగా అడగడం అన్యాయమా అని అడుగుతున్నాను. పునరావాసం కోసం అడుగుతున్న వారికి న్యాయం చేయడంలో ఎందుకు విఫలం అయ్యారు? ప్రభుత్వాన్ని కోరేది ఈ సంఘటనకు ఎవరు బాధ్యులు? ఎవరు ఈ దారుణానికి ఒడిగట్టారు? ఒక్కరే చనిపోయినట్లు మంత్రి గారు ధృవీకరిస్తున్నారు. వాస్తవానికి ఇద్దరు చనిపోయారు. ఒకరు స్టీలు ప్లాంటు ఉద్యోగి, రెండవ వారు ఒక నెల బాలింత అయిన స్త్రీ అని వార్తలు వస్తున్నాయి. ఇద్దరు ముగ్గురు సీరియస్‌గా ఉన్నారని, 6-7 మంది తీవ్రగాయాలతో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. 40-50 మంది లాఠీ చార్జ్ జరిగి ఆసుపత్రిలో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఇలాంటి దశలో స్టేట్‌మెంట్ అసంపూర్తిగా, అసమగ్రంగా ఉంది. పూర్తి సమాచారం పొందు పరచని విధంగా ఉంది.

ఇంకా, నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ రోజున మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాము. కాంగ్రెసు పార్టీ అనేక సందర్భాలలో పేదల పక్షాన పని చేస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యమని చెప్పింది. పేదల పక్షాన ఉంటే ఇటువంటి సంఘటనలకు ఒడిగడతారా? యంత్రాంగం తప్పు అయితే వారిని నిలదీయండి. సీరియస్‌గా చర్య తీసుకోండి మీ మీద బురద లేకుండా చూసుకోండి. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ అయినందున ప్రజలకు జవాబుదారుగా ఉండవలసిన బాధ్యత మీ మీద ఉంది. ప్రజాస్వామ్యం అంటే పోలీసులు ఏ రకంగా రాజ్యమేలుతున్నారు? గంగవరానికి సంబంధించి గంగపుత్రులకు న్యాయం చేయడానికి ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. అలాగే కొన్ని డిమాండ్సు ప్రభుత్వం ముందు ఉంచ దలచుకున్నాము.

ఈ సంఘటనపై జ్యుడిషియల్ ఎంక్వయిరీకి తక్షణమే ఆర్డరు వేసి ప్రభుత్వ నిజాయితీని రుజువు చేసుకోవలసిన అవసరం ఉంది. ఎవరు తప్పు చేసినా, డెప్యూటీ కలెక్టరు అయినా, ఎసిపి అయినా వారిపైన చర్య తీసుకోవడానికి వెనుకాడ కూడదని డిమాండు చేస్తున్నాను. పోలీసులు చనిపోయినప్పుడు ముఖ్యమంత్రి గారు గాని, మంత్రి గారు గానీ ఉదారంగా ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నారు. పేద వాళ్లు ఆకలితో అలమటిస్తున్నారు. దారుణంగా, దుర్మార్గంగా పోలీసుల చర్యలకు బలౌవుతున్నారు. ఆ విధంగా బలి అయిన వారికి రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. కాల్పులకు గురి అయిన వారికి రూ 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. దెబ్బలు తగిలి కాళ్లూ చేతులూ పోయి నడవలేని స్థితిలో ఉన్న వారిని మంచి ఆసుపత్రులలో చేర్పించి ట్రీట్‌మెంట్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉండాలని డిమాండు చేస్తున్నాను. అక్కడ డెప్యూటీ కలక్టరో, పోలీసులో ఎవరైతే ఈ సంఘటనలకు బాధ్యులు అయ్యారో వారిని వెంటనే సస్పెండు చేసి ప్రభుత్వం యొక్క నిజాయితీని రుజువు చేసుకోవాలని డిమాండు చేస్తున్నాను.

ఆల్ పార్టీ మీటింగును తక్షణమే పిలిచి , ఇప్పటి వరకు జరుగుతున్న పనులు, బోట్ కాంట్రాక్టరు, ప్రైయివేటు కాంట్రాక్టరు విధానాన్ని నిలుపుదల చేసి, ఆల్ పార్టీ మీటింగు పిలవాలని కోరుతున్నాను. పునరావాసం కావలసిన మత్స్య కారులకు రెండవ సారి పునరావాసాన్ని కల్పించి వారి న్యాయ సమ్మతమైన

సమస్యల పరిష్కారానికి ఆల్ పార్టీ మీటింగును తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ రకమైన డిమాండు ప్రభుత్వం ముందు ఉంచుతున్నాను. వీటి పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. ఆ వాస్తవాలను ఇందులో పొందుపరచడం న్యాయమని విన్నవిస్తున్నాను. జరిగినది దురదృష్టకరమైన, దారుణమైన సంఘటనగా భావిస్తూ సిపిఐ పార్టీ తరఫున ఇలాంటివి పునరా వృతం కాకుండా ప్రభుత్వం పోలీసు అధికారులను కంట్రోలు పెట్టడానికి తగిన చర్య తీసుకోవలసిందిగా డిమాండు చేస్తున్నాను.

శ్రీ టి. గురు మూర్తి రెడ్డి (పెందుర్తి): అధ్యక్షా, గంగవరం, దిబ్బపాలే లకు సంబంధించి జరిగిన సంఘటనలు దురదృష్టకరమని భావిస్తున్నాము. నిజానికి దిబ్బ పాలెంలో, గంగవరంలో జరిగిన సంఘటనల మీద అనేక సార్లు చర్చలు చేయడం జరిగింది. దిబ్బపాలానికి ప్యాకేజీ ఇవ్వడం జరిగింది. గంగవరానికి ప్యాకేజి ఇచ్చే సందర్భంలో విశాఖపట్నం ఉప ఎన్నిక బై ఎలక్షన్ రావడం వల్ల ఆలశ్యం అయింది. వాస్తవానికి అన్ని పార్టీల తరఫున హైదరాబాదు రావడం జరిగింది. మా జిల్లా మంత్రి కొణతాల రామకృష్ణ గారు వారితో గంటసేపు చర్చలు చేయడం జరిగింది. దానిలో నేను, మినిష్టరు గారు, అన్ని పార్టీల సభ్యులు కలసి ముఖ్యమంత్రి గారిని కలవడం జరిగింది. ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్యాకేజి అనేది బాగా చేస్తామని, ఆందోళన చెందనవసరం లేదని, పూర్తిగా న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది. సభ్యులు మాట్లాడినప్పుడు గతంలో దాదాపు 9 సంవత్సరాల నుంచి ఈ పోర్టు వస్తుందని చెబుతున్నారు. గతంలో ప్రభుత్వం ఒక నిర్ణయం చేసి ఉంటే బాగుండేది. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల గంగవరానికి ఈ పరిస్థితి వచ్చింది.

గత ప్రభుత్వమే ప్యాకేజి ఇచ్చి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఆ రోజు ఉన్న వారు ఏమి చేశారో ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఆ రోజు ఉన్న పరిస్థితి ఏమిటని మేము అడుగుతున్నాము. కొంత మంది పెద్దలు మాట్లాడారు. ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. దిబ్బపాలానికి గాని, గంగవరానికి గానీ పూర్తి న్యాయం చేస్తామని అన్ని పార్టీల వారు వచ్చి ముఖ్యమంత్రి గారిని కలిస్తే వారు స్పష్టంగా చెప్పారు. వారికి న్యాయం చేస్తామని . రేపు జిల్లా మినిష్టరు గారు కూర్చుని, తప్పకుండా న్యాయం చేసే విధంగా చేయాలని అందరం చెప్పాము. ముఖ్యమంత్రి గారిని కలసిన తర్వాత వారు సంతోషంగా వెళ్లారు. కొంతమంది కావాలని పని కట్టుకుని, కొన్ని పార్టీలు తమ వ్యక్తి గత ప్రచారం కోసం ఈవేళ మాట్లాడుతున్న మాటలు చూస్తే ఆశ్చర్యకరంగా ఉన్నాయి. గతంలో ఇటువంటి సందర్భంలో కోర్టుకు ఏం చెప్పారు? దానిని గురించి ఆలోచన చేశారా? ఏ విధంగా సైటు క్లియర్ చేశారు? ఇది రెండవ సారి మారిందో, లేక మూడవ సారి మారిందో తెలియదా? మీరు చేసిన తప్పులను మా మీదకు నెట్టి చెప్పడం బాధాకరం .

నేను ఒక ప్యాకేజిని దిబ్బపాలేనికి ఇచ్చాము. గంగవరానికి ఇవ్వడానికి ఎలక్షన్ కోడ్ ఇబ్బంది రావడం వల్ల నిర్ణయం చేయలేకపోతే మీరే అనౌన్సు చేశారని చెప్పే పరిస్థితిలో ఉన్నారు. అక్కడ ఉన్న పరిస్థితులలో దురదృష్టకరమైన సంఘటనలు కింది స్థాయిలో జరిగి ఉండవచ్చు. అటువంటి అధికారుల మీద జ్యుడీషియల్ ఎంక్వయిరీ గాని, మెజిస్టీరియల్ ఎంక్వయిరీ గానీ వేయండి. తప్పు చేసిన అధికారులను శిక్షించండి. మాకు అభ్యంతరం లేదు. ఈవాళ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఫిషర్‌మెన్ కమ్యూనిటీ కొరకు ఏమి చేయాలో ముఖ్యమంత్రి గారు చెప్పారు. వారికి న్యాయంగా ఎక్క.డ కావాలో అక్కడ ఇవ్వండి అన్నారు. వాళ్లు కూడా చూసుకుని ఎక్కడ స్థలం కావాలో అక్కడ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. అప్పకొండ ఏరియా బాగా లేదని అంటే

యారాడ కావాలని యూనియన్సు, అన్ని పార్టీలు కోరితే ప్రభుత్వం స్పందించి ఫిషర్‌మెన్ కమ్యూనిటీ వారికి స్థలాలకు ఎంపిక చేయండని ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు.

ఆ రోజు గ్రౌండు క్లియర్ చేసేపుడు స్థల సమీకరణ ఎందుకు చేయలేదు? ఏ విధంగా పెడితే మంచిదో ఆలోచించారా? మీ చేతిలో అధికారం ఉంది కదాఅని సైటు క్లియర్ చేశారు గాని , నింద మాత్రం మామీద వేయడం మంచిది కాదు. పెద్ద మనసుతో ఆలోచించండి. ప్రతిష్టలు పెంచుకోవడానికి రెచ్చగొట్టవద్దని కోరుతున్నాను. ఈవాళ జరిగిన సంఘటనకు మీ కంటే మేమే ఎక్కువ బాధపడుతున్నాను. ముఖ్యమంత్రి గారిని రమ్మని కోరాము. మీరు న్యాయం చేయమని కోరితే, 4 రోజుల క్రితం ముఖ్యమంత్రి గారు చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు జరిగాక నేను మినిష్టరు గారితో కలసి కూర్చుని అందరికీ న్యాయం చేయడానికి ప్యాకేజీ తయారు చేస్తామని, న్యాయం చేస్తామని చెప్పారు. గంగవరం పోర్టుకు ఎవరూ వ్యతిరేకం కాదు. కావాలని కొందరు ఎక్కడినుంచో అక్కడకు వచ్చి గంగపుత్రులకు అన్యాయం చేసే పరిస్థితి ఉంది. మేము న్యాయం చేస్తామని వారికి నమ్మకం కలిగింది. ఈ రోజు ప్యాకేజిని పూర్తి స్థాయిలో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. అక్కడ సర్వే జరిగింది. గంగవరం ఆర్ఎఫ్ కాలనీ వారికి తప్పుగా ఇచ్చారని ఆరోపణలు చేశారు. దానిని డిస్కస్ చేశాము.

మ.12.10

అక్కడ ఉన్న గ్రామస్థులు, అన్ని పార్టీలు కూడా చెప్పారు. కొన్ని తప్పుడు చెక్కులు ఇచ్చిన వ్యక్తి ఏ విధంగా ఇచ్చాడో ఆలోచన చేశారా? దానిని కూడా మేము ఆలోచన చేశాము. ఇవ్వాళ అక్కడ తప్పు చేశారు. మొన్న మంత్రిగారు, ముఖ్యమంత్రి కూడా చెప్పారు. ఎవరైతే తప్పుడు చెక్కులు ఇచ్చారో, ఆ అధికారిని అవసరమైతే సస్పెండ్ చేస్తామని స్పష్టంగా చెప్పి, దాని గురించి ఎంక్వైరీ చెయ్యమని చెప్పారు. ఎంక్వైరి చేసిన తరువాత ఊళ్లో వాళ్లు, అన్ని పార్టీల వాళ్లు కూర్చొని చర్చించుకొని దిబ్బపాలెం, గంగవరం వారికి పూర్తిగా న్యాయం చేయాలని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వంలో గంగవరం పోతుందని చెప్పిన తరువాత కూడా మీరు చేసిన కార్యక్రమమే కొనసాగుతుంది. ఊరు పోవడం లేదని మేము స్పష్టంగా చెప్పాము. ఎట్టి పరిస్థితులలోను కాలుష్యం జరగడం లేదని అభిప్రాయం వుంది కనుక 250, 300 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. అక్కడ 3260 మంది సర్వే చేశారు. వారు అడిగినటువంటి డిమాండ్, మీరు సర్వే చేసిన రిపోర్టు రెండూ కూడా, మాకు అందరికి కూడా డబ్బు ఇవ్వండని ఉన్నాయి. మీరు గ్రామస్థుల అందరి మధ్యలో నిర్ధర చేసుకోండి, మీరు ఒపెన్ లిస్టు చదవండి, ఎవరు జన్యుయన్ అనుకున్నారో మీరు తీసుకోండి. వాళ్లు ఎందుకు ఉన్నారో, ఇంతకుముందు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అక్కడ ఉన్న దుర్భరమైన సంఘటన ఏమంటే కొద్దిమంది కావాలని రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేశారు. వాళ్లకి అన్యాయం జరగకుండా చూడాలని చెప్పి మమ్మల్ని ముఖ్యమంత్రిగారు హెచ్చరించడం జరిగింది. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆ సైట్ ఏ విధంగా చేశారు? ఎంపిక చేసినప్పుడు ఈ ఆలోచన వారికి రాలేదా? వారు చేసిన నిర్వాకంవల్ల ఇది అంతా జరిగింది. ఇవ్వాళ మా పార్టీ మీద తోయడానికి ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను. జరిగిన సంఘటన దురదృష్టకరమే! అఖిలపక్ష కమిటి వేయండి, అందరికి న్యాయం చేయడానికి ప్రయత్నం చేయండని చెబుతున్నాను. ఇప్పుడే నేను నోముల నరసింహ్మయ్య గారి దగ్గరకు వెళ్లాను, అన్నా అందరం కలసి కూర్చొని చర్చించి ప్యాకేజి ఇద్దామని చెప్పాను. వాళ్లకి అన్యాయం జరుగుతున్నందున, న్యాయం ఏవిధంగా చేస్తే బాగుంటుందో ఆలోచించే ప్రయత్నం చేద్దామని చెప్పి నేను అడిగాను. మా ఇన్‌ఛార్జ్ మంత్రి జక్కంపూడి రామమోహనరావుగారు కూడా ఇప్పుడే చెప్పారు. మా జిల్లా మంత్రిగారు చెప్పారు. అన్ని

పార్టీల వాళ్లం కూర్చొని వాళ్లకి పునరావాసమే  కాకుండా  పర్మినెంటు ప్యాకేజి ఇచ్చే విధంగా  ప్రయత్నం చేద్దామని వారు చెప్పారు.  చాలా మంది  వ్యక్తులు చనిపోవడం చాలా బాధాకరం.  ఇది ఏ విధంగా జరిగిందో, ఎందుకు జరిగిందో తెలుసుకునేందుకు  ఒక జుడిషియల్ ఎంక్వైరీ వేయించండి.  తప్పు చేసిన వ్యక్తి  ఎవరైనా  తప్పకుండా శిక్షించాలని  కూడా  మేము  కోరుతున్నాము.   గతంలో  కూడా  మేము  చెప్పడానికి  వచ్చినప్పుడు  పిట్టలను కాల్చినట్లు  కాల్చిన పరిస్థితులు ఉన్నాయి.    దయచేసి  అందరం కూడా కూర్చొని సమిష్టిగా అలోచిద్దాము. గంగమ్మను  నమ్ముకొన్న  వ్యక్తులు  ఉన్నారు,  వాళ్లకు  న్యాయం  చేసే  విధంగా,  చచ్చిపోయిన  వ్యక్తులకు ముఖ్యమంత్రిగారు కూడా వీలైనంతవరకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలి. ఎక్స్‌గ్రేషియా ఇచ్చినా కూడా  నష్టపోయిన కుటుంబాలకు  నష్టాన్ని పూడ్చే విధంగా  ముఖ్యమంత్రిగారు  ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని కూడా నేను కోరుతున్నాను.  ఇతర పార్టీ పెద్దలను అందరిని కూడా కోరుతున్నాను. దురదృష్టకరమైన సంఘటన  జరిగాయి .  అందరం  కూర్చొని  సమగ్రమైన  ప్యాకేజి  పూర్తి  స్థాయిలో  అందే  విధంగా  మనం ప్రయత్నం చేద్దాము.   దళారులు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేస్తారు.  అలాంటి వ్యక్తులను ప్రక్కన పెట్టి, పార్టీల తాలుకా పెత్తనాన్ని పెంచుకోవాలనే ప్రయత్నాన్ని ప్రక్కన పెట్టి  గంగవరం, దిబ్బపాలానికి సరైనటువంటి ప్యాకేజి జరిగే విధంగా  మనందరం కూడా ప్రయత్నం చేద్దామని చెప్పి అన్ని పార్టీల పెద్దలకు విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب سید احمد پاشاہ قادری - جناب اسپیکر صاحب آج صبح تقریبا 7.30 یا 8.00 بجے جو واقعہ رونما ہوا ہے - اس پر تمام جماعتوں نے اظہار خیال ہے - ہوم منسٹر صاحب کا جواب بھی ہمارے سامنے ہے۔ پسماندہ طبقات سے تعلق رکھنے والے غریب لوگوں پر پولیس ظلم و زیادتی کی ہے - یہ بڑے افسوس کی بات ہے اور ہم اس کی مذمت کرتے ہیں - ان لوگوں کو متبادل جگہ فراہم کرکے ان کے مسئلہ کو حل کرسکتے تھے - لیکن اچانک اقدام کرتے ہوئے لوگوں کی جانوں کیساتھ اُن کی زندگیوں کیساتھ کھلواڑ کرنا مناسب بات نہیں ہے - ہماری پارٹی اس واقعہ پر شدید احتجاج کرتی ہے - ہماری پارٹی حکومت سے مطالبہ کرتی ہیکہ مرنے والوں کو معقول معاوضہ دیا جائے اور زخمی لوگوں کو فوری طبی امداد دی جائے - جن لوگوں کو نقصان ہوا ہے ان کی امداد کریں - اس سارے واقعہ کی تحقیقات کریں اور خاطی عہدیداروں کے خلاف کاروائی کریں -

---

శ్రీ జి. కిషన్‌రెడ్డి(హిమయత్‌నగర్): అధ్యక్షా, నేను ఫిబ్రవరిలో గంగవరానికి వెళ్లాను. అక్కడ ఉన్న మత్స్య కార్మికులను ఉద్దేశించి నేను మాట్లాడాను.  ఇది చాలా రోజుల నుంచి  జరుగుతున్నటువంటి సమస్య . ఈ రోజు సమస్య పరిష్కారం చేస్తున్నామని చెప్పడం జరిగింది.   చర్చలు మాత్రం జరగలేదు. అన్నీ  పార్టీల అఖిలపక్ష  బృందం,  ఐక్యవేదిక  ఆధ్వర్యంలో  మార్చి  7వ  తేదీన  ఇక్కడకు  రావడం  జరిగింది.  వచ్చి ముఖ్యమంత్రిగారిని  కలసి  వెళ్లారు.    ఆ గ్రామానికి ప్యాకేజి ప్రకటించే వరకు పనులు చేపట్టవద్దని చెప్పడం జరిగింది.  జిల్లా మంత్రి రామకృష్ణగారిని కలసి వారు కూడా చెప్పారు.   మీరు ఇన్ని రోజులు ఎందుకు రాలేదు?

సరే, ఇప్పుడు వచ్చారు కాబట్టి ఈ సమస్యను పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ రోజు వరకు సమస్య పరిష్కారం కాలేదని నేను అడుగుతున్నాను. మీరు ఈసమస్యను పరిష్కారం చేయాలి. విశాఖపట్నం ఎన్నికలు ఉన్నాయని చెబుతున్నారు. పరిష్కారం చేయకుండా పనులు ఎట్లా మొదలు పెట్టారు? హోం మంత్రిగారు ఈ పనులను ఆపడం కోసం వచ్చారని అంటున్నారు. మీరు పనులు ఎందుకు మొదలు పెట్టారని నేను అడుగుతున్నాను. మీరు, అఖిల పక్ష బృందానికి మేము పనులు మొదలు పెట్టాము, వారం రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. మార్చి 7 వతారీఖున ఇదే అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారి ఛాంబరులో అఖిలపక్షం వాళ్లు కలసినప్పుడు ఈ సమస్య వచ్చింది. మీకు బాధ్యత లేదా అని నేను అడుగుతున్నాను. ఈ రోజు కాల్పుల వరకు రావడం, కాల్పులలో చనిపోవడం అంటే ప్రభుత్వం ఏమి చేస్తుందని చెప్పి నేను అడుగుతున్నాను. ఉదయం 7.30 , 8 గంటల మధ్య గ్రామంలో గ్యాదరింగ్ అయినారని చెప్పారు. ఆ గ్రామానికి చెందిన మత్స్య కార్మికులు గ్రామంలో ఉండకుండా బయటకు పోతారా? గ్రామంలోని వాళ్లు ఆ గ్రామంలోనే ఉంటారు. మీ పోలీసు వాళ్లు ఎందుకు వెళ్లారని నేను అడుగుతున్నాను. గ్రామంలో ఉన్నటువంటి వాళ్లు ఏకమైనారని ఇచ్చారు. గ్రామాన్ని మీరు ఖాళీ చేయించారా? గ్రామాన్ని పూర్తిగా వాళ్లకు హ్యాండ్ఓవర్ చేశారా? 10 ప్లాటూన్ల పోలీసులు ఎందుకు వెళ్లారండీ, ఏమి అవసరం? చేపలు పట్టే వృత్తి ని తరతరాలుగాఆధారం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నటువంటి వారు, దయచేసి ఇవ్వాలని వారు అడుగుతున్నారు. 3 నెలలు అయినది. ఈ 3 నెలలు పై కలెక్టరుగారు వచ్చి మంత్రిగారితోటి మాట్లాడారా? నేను తరువాత కలెక్టరు గారితోచెప్పాను. కొత్తగా కలెక్టరుగారు వచ్చారు. ఇంతవరకు మత్స్య కార్మికులతోటి కలెక్టరుగారు మాట్లాడలేదు. ఇప్పుడు మాట్లాడుతుంటే అసెంబ్లీలో బల్లలుచరుస్తున్నాము. ఆ విషయం మీద మాట్లాడుతున్నాము, ఇక్కడ బల్లలు చరుస్తారు. అక్కడేమో తుపాకులు పేలుస్తారు. తెలుగుదే శం వాళ్లు కాల్చారు. ఇప్పుడు మేము అధికారంలోకి వచ్చాము కాబట్టి మేము కూడా కాలుస్తామని వంతులు వేసుకొని కాలుస్తారా? ఆ పద్ధతిలో ఈ రోజు ఏమి జరిగింది. ఆడ, మగా తేడా లేకుండా నిర్ధా క్ష ణ్యంగా వ్యవహరించారు. మా పార్టీకి సంబంధించిన డివిజన్ సెక్రటరి తాతారావును రాత్రి అరెస్టు చేశారు. డివిజన్ సెక్రటరీ ప్రకాష్ అనే వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. ఆ ఏరియాబిజెపి నాయకుడు నక్కా వెంకటరమణ అనే పేరుగల వాడు ఇంట్లో వుంటే పోలీసు వాళ్లు పట్టుకుపోతారని పారిపోతే, లేడీస్‌ని బూతులు తిట్టారు, అనేక మంది వామపక్ష కార్యకర్తలను రాత్రి అరెస్టు చేశారు.

మ.12.20

అధ్యక్షా, ఇందిరమ్మ రాజ్యం అంటే ఏది? రాత్రికి రాత్రి ఎమర్జన్సీ విధించి ప్రజలను జైళ్లలో వేయటమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే? కార్మికులను విభజించటానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేశారు. ఒక్కొక్క నాయకుని పిలిచి, మత్స్యకారుని పిలిచి డబ్బులిచ్చి ఈ ఉద్యమాన్ని దెబ్బతీయటానికి ప్రయత్నం చేశారు. విభజించి పాలించే విధంగా ప్రయత్నంచేశారు. దిబ్బపాలెంకు ఇప్పటికే ప్యాకేజ్ ప్రకటించారు. గంగవరానికి ప్యాకేజ్ ప్రకటించటంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారు? ఈనాడు దిబ్బపాలెంకు ఇచ్చిన ప్యాకేజ్ గంగవరానికి కూడా వర్తింపచేయాలి. ఐక్యవేదిక అఖిలపక్షం వారితో ఎందుకు కలెక్టర్‌గారు సమావేశం ఏర్పాటుచేయలేదు? ఇప్పుడు కూడా గ్రామస్తులతో మాట్లాడాను. పోలీసులు మా గ్రామంనుండి పోవాలంటున్నారు. వెంటనే పోలీసులను గంగవరం నుండి వెనక్కు పిలిపించాలని ముఖ్యమంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను. అక్కడ ఎటువంటి శాంతిభద్రతల సమస్యా లేదు. పోలీసులే వారిని కొట్టారు, టియర్ గ్యాస్ ప్రయోగించారు, వారి ఇళ్ల మీద బాంబుల వేశారు, ప్రాణాలతో ఆటలాడుకున్నారు. పోలీసులు ఆ గ్రామంనుండి వెళ్లిపోతే ఎటువంటి సమస్యలూ రావు. కనుక వెంటనే పోలీసులను వెనక్కు పిలిపించాలి.

ఈ సంఘటనకు బాధ్యులైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి. స్పెషల్ ఆఫీసర్, పోలీసు అధికారులు ఎవరైతే బాధ్యతారహితంగా ప్రవర్తించారో, కాల్పులు జరిపే పరిస్థితి ఎందుకు వచ్చిందో దానికి సంబందించిన బాధ్యతను ప్రభుత్వం తీసుకుని బాధ్యులైన అధికారులపై ప్రభుత్వం చర్య తీసుకోవాలి. ఈ సంఘటనపై న్యాయవిచారణ జరిపించవలసినదిగా బి.జె.పి. తరపున డిమాండ్‌చేస్తున్నాను. ఈ కాల్పుల సంఘటన, నిన్న జరిగిన లాఠీఛార్జ్ అధికారులయొక్క ఓవరాక్షన్ ఫలితమే. ఇది టోటల్ ఓవరాక్షన్, ఇర్రెస్పాన్సిబిలిటి. ఆ ప్రైవేట్ కంపెనీకి తొత్తుగా, ఏజెంట్స్‌గా అధికారులు ప్రవర్తిస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఇందులో గవర్నమెంట్ షేర్ 13% ఉంది. దీనిపై గవర్నమెంట్ రెస్పాన్సిబిలిటి తీసుకోవాలి. గవర్నమెంట్ షేర్ ఉన్నప్పటికీ ఈ పరిస్థితి ఎందుకు ఉత్పన్నమైనది? రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది భూములను ప్రభుత్వం తీసుకుంటున్నది. రంగారెడ్డి జిల్లాలో కూడా అదే పరిస్థితి నెలకొని ఉన్నది. పోలీసులనుపెట్టి భూములను తీసుకోవాలని అనుకుంటున్నారు. ఎమ్.ఎల్.ఎ.లుగా ఉన్న మనం పోటీచేసే కాన్‌స్టిట్యుయెన్సీ వేరే వారికి పోతుంటే మనకు ఎంత బాధగా ఉంటుంది? తరతరలుగా ఆ గ్రామంలోనే పుట్టి పెరిగినవారి ఇళ్లను, భూములను తీసుకుంటుంటే కడుపు మంట ఎంత ఉంటుందో, బాధ ఎంత ఉంటుందో ఒక్కసారి ఆలోచన చేయాలి. ఎమ్.ఎల్.ఎ. సీటు పోతుంటేనే తట్టుకోలేని పరిస్థితి మనకు ఉన్నది. వారి ఇళ్లు, సంపద పోవటమేకాకుండా వారు పెరిగిన, తిరిగిన గ్రామంలోని భూములను తీసుకుంటుంటే ఎంత బాధ ఉంటుందో ఒక్క క్షణం ఆలోచించండి. అటువంటివారిని కూర్చుండబెట్టి మాట్లాడి ఒప్పించే బాధ్యత మీపై లేదా? ఆరకంగా చేస్తున్నారా? అక్కడ వారు ధర్నా చేస్తున్నారు, రెండు నెలలనుండి ధర్నాచేస్తున్నారు. స్థానిక ఎమ్.ఎల్.ఎ.గారికి కూడా తెలుసు. రెండు నెలలనుండి ఆందోళన చేస్తుంటే కలెక్టర్‌గారు వారితో మాట్లాడారా? అఖిలపక్ష బృందాన్ని వారు పిలిపించారా? ప్రభుత్వం దీనిపై తప్పకుండా న్యాయవిచారణ జరిపించాలి. అఖిలపక్ష బృందంతో వెంటనే కలెక్టర్‌గారు మాట్లాడాలి. ఇక్కడినుండి అవసరమైతే ఫ్లోర్‌లీడర్స్ అక్కడకువెళ్లి ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరించటానికి ప్రయత్నించాలి. అక్కడి ప్రజలను కాల్చిన దోషులు ఎవరైతే ఉన్నారో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రాములు(మెట్‌పల్లి): అధ్యక్షా, ఈ సంఘటనను అందరూ ఖండించారు. గంగపుత్రులకు అన్యాయం జరిగిందని, తప్పు జరిగిందని అందరం అనుకుంటున్నాము. తమరు ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పిలిచారు. మంత్రిగారు 29వ తేదీన అఖిలపక్షం ఏర్పాటుచేస్తామన్నారు. దీనిపై పెద్దయెత్తున చర్చ జరిగింది. నా అభ్యర్థన ఏమంటే గంగపుత్రులకు ప్రత్యేకమైన ప్యాకేజ్ ఇవ్వాలి. మరణించినవారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ప్రతి విషయానికీ జుడిషియల్ ఎంక్వైరీ అడుగుతుంటారు. జుడిషియల్ ఎంక్వైరీ అనేది సమస్యను దాటవేసేందుకేగాని మరొకటి కాదు. జుడిషియల్ ఎంక్వైరీకి పోకుండా సరైన చర్యలు తీసుకుని మంత్రిగారు నష్టపోయినవారికి ఒక ప్యాకేజ్ చెప్పాలని కోరుతున్నాను. ఈ సంఘటనను అందరూ ఖండించాలని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు): అధ్యక్షా, గంగవరం దుస్సంఘటనను సి.పి.ఐ.(ఎమ్.ఎల్) న్యూ డెమొక్రసి తరపున ఖండిస్తున్నాను. ఇందాక ప్రతిపక్ష సభ్యులు, వామపక్ష సభ్యులు మీ పోడియంచుట్టూ మూగి ఉన్నప్పుడు మీరు క్వశ్చన్ అవర్ తరువాత మినిస్టర్‌గారు స్టేట్‌మెంట్ ఇస్తామని అంటే వీరెందుకు గొడవచేస్తున్నారు, క్వశ్చన్ అవర్ తరువాత చెబుతారుకదా అని నేను అనుకున్నాను. ఇప్పుడు చూస్తే మంత్రిగారి స్టేట్‌మెంట్ చావగొట్టి చెవులు మూసినట్లుగా ఉన్నది. తెలుగుదేశంవారు కాల్చి చంపలేదా అని

అటువైపునుండి సమాధానం వస్తున్నది. అధికారానికి ఎవరు వచ్చినప్పటికీ కాల్చుకుంటూ చంపుతూపోతారా? అధికారం కాపాడుకోవటానికి పోలీసులను వినియోగించుకుంటారా? పోలీసులకు విచ్చలవిడిగా అధికారాలు ఇచ్చి జనాన్ని చంపుకుంటూపోతుంటే మేమందరం చూస్తూపోలేము కదా? ఇందిరమ్మ రాజ్యం, ఇందిరమ్మ రాజ్యం అంటే మాకు ఒక అనుభవం ఉన్నది. ఇందిరమ్మగారి నాయకత్వంలో ఎమర్జన్సీ ప్రకటించి వామపక్షాలను, ఎదురుతిరిగినవారిని అందరినీ జైళ్లలో వేశారు. ఇదే పద్ధతిలో రాష్ట్రప్రభుత్వం ప్రవర్తిస్తోందా అన్పిస్తోంది. నూకరాజు అనే వ్యక్తి, పెంటమ్మ అనే మహిళ, మరొక గర్భిణీ స్త్రీ కూడా చనిపోతుందేమోనని అంటున్నారు. కాళ్లతో, బూట్లతో తొక్కి చంపటం చాలా దుర్మార్గమైన పని. ఇది మీరు ఆలోచించాలి. ప్రభుత్వానికి ఒక సూచన చేయదలచాను. పోలీసులు ఇటువంటి విషయాల్లోగాని లేక మరే రక్షణపరమైన విషయాలుగాని కంట్రోల్‌చేసేప్పుడు తమ పరిధికి లోబడి ప్రయత్నం చేయాలి తప్ప వారిని చంపుకుంటూ పోకూడదు. జనంవద్ద ఏమీ లేవు. వారివద్ద తుపాకులు ఉన్నాయి. తమవద్ద తుపాకులు ఉన్నాయని జనాన్ని చంపుకుంటూపోతుంటే ఎట్లా? చనిపోయిన జనానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తామని అంటున్నారు. ప్రాణంతీసి ఎక్స్‌గ్రేషియా ఇస్తామంటే సరిపోతుందా? పది లక్షలు, ఇరవై లక్షలు ఇచ్చినప్పటికీ పోయిన ప్రాణం తిరిగివస్తుందా? చంపి డబ్బులు ఇస్తామంటారా? న్యాయవిచారణ అంటున్నారు. ఇప్పటిదాకా జరిగిన న్యాయవిచారణల్లో న్యాయం ఎక్కడ జరిగిందో కన్పించటంలేదు. న్యాయవిచారణ ఖచ్చితంగా జరగాలి. ఎన్నికలకు సంబంధించి క్రొత్తగా ప్రాసెస్‌లోకి తీసుకువచ్చే కార్యక్రమాలు చేపట్టకూడదు. ఆల్‌రెడీ ప్రాసెస్‌లో ఉన్న కార్యక్రమాలు, సమస్యలు పరిష్కరించటానికి ఇది వర్తించదు. డిలే చేసుకుంటూ పోతుంటే ప్రజలు ఆందోళనచెందుతారు. ఇంతటి దుర్మార్గమైన చర్యను, తీవ్రమైన చర్యను ఖండిస్తున్నాను. ప్రభుత్వంవైపునుండి ఇటువంటి దుస్సంఘటనలు మరల జరగకుండా మీరు సూచనలు, సలహాలు తీసుకోండి. ఇటువంటి సంఘటనలు మరల ఎక్కడ జరిగినప్పటికీ తీవ్రంగా పరిగణించాలి. ప్రభుత్వంలో ఎవరు ఉన్నప్పటికీ, తెలుగుదేశం లేక కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ జనాన్ని చంపుకుంటూపోవటం సరైన పద్ధతి కాదు. ఎన్.టి.ఆర్.గారి హయాంలో టంగుటూరులో పొగాకు రైతు, చంద్రబాబునాయుడుగారి హయాంలో కరెంట్ ఛార్జీలు తగ్గించాలన్నవారిని చంపటం జరిగింది. ఈరోజు ఆ స్థలంలో వద్దని చెబుతున్న వారిని కంట్రోల్ చేయలేక, వారిని ఒప్పించలేక ఇంతటి దారుణమైన చర్యకు ఒడిగట్టినందుకు మనందరం బాధపడాలి. ఈ చర్యలకు పాల్పడిన, రెచ్చగొట్టిన అధికారులను సస్పెండ్‌చేయాలని, వారి మీద వెంటనే యాక్షన్ తీసుకోవాలని మా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాను.

మ.12.30

శ్రీ ఎల్.రాజారావ్(పాడేరు): అధ్యక్షా, గంగవరంలో గంగపుత్రుల మీద జరిగిన సంఘటన చాలా బాధాకరమైనది, పరమ దుర్మార్గమైనది, అతి కిరాతకమైనది. అధ్యక్షా, నిర్వాసితులంటే పేద వారు. పేదవారిని ఎప్పుడూ నిర్వాసితులను చేస్తూనే వుంటారా? గంగవరంకు సంబంధించి చాలా రోజులుగా సమస్య రగులుతూ వున్నది. అక్కడ ధర్నాలు, ఆందోళనలు జరుగుతూనే వున్నాయి. అన్ని రాజకీయ పక్షాల నుంచి ఈ సమస్య పరిష్కారం చేయాలన్న విజ్ఞప్తి ప్రభుత్వం దృష్టికి వస్తూనే వున్నది. వారు అధికారుల్ని కోరుతూనే వున్నారు. కాని సమస్యను పరిష్కారం చేయకుండా నాన్చాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? అంటే పేదలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం చేయాల్సిన అవసరం లేదా? వాళ్లు మా సమస్యల్ని పరిష్కారం చేయమని డిమాండ్ చేస్తే లాఠీలతో కొట్టడమో, లాకప్పులో పెట్టడమో, ఇంకా మాట్లాడితే కాల్చి చంపేస్తారా ఎవరూ అడిగేవారు లేరని? ఈ విధంగా ప్రభుత్వాలు భావించడం పరిపాటి అయ్యింది. ప్రతి విషయంలో కూడా పాలకపక్షం ప్రధాన ప్రతిపక్షాన్ని నిందిస్తున్నది. మీరు అధికారంలో వున్నప్పుడు నగరంలోని బషీర్‌బాగ్‌లో చంపలేదా అని చెప్పి. అంటే

అధికారంలో వుంటే చంపడానికి ప్రయత్నం చేస్తారా? అధికారంలో వున్నప్పుడు చంపుతూ పోతారా? అంటే మీకు అధికారం ఇచ్చింది చంపడానికా? దీనికి సంబంధించి అక్కడ మూడు రోజులుగా గొడవ జరుగుతున్నది. జిల్లా యంత్రాంగం ఏమి చేస్తున్నది? జిల్లా యంత్రాంగం వారి తాలూకు సమస్యల్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం లేదా? వారితో మాట్లాడాల్సిన అవసరం లేదా? ఎందుకు వారు వ్యతిరేకిస్తున్నారో ఆ విషయాలు కూడా తెలుసుకోవాల్సిన బాధ్యత అధికారుల మీద వున్నది. మరి జిల్లా యంత్రాంగం నిద్ర పోతున్నదా? ఆ విధంగా వారితో మాట్లాడకుండా, వారి సమస్యల్ని అర్థం చేసుకోకుండా, వారి సమస్యల్ని సామరస్యంగా పరిష్కారం చేసే ఆలోచన చేయకుండా కేవలం బలప్రయోగం ద్వారా వారిని అణగద్రొక్కి, వారిని నిర్వాసితులను చేసి ప్రత్యామ్నాయం గురించి అడిగితే ఈ విధంగా కాల్చి చంపే ప్రయత్నం చేయడమనేది మంచిది కాదు. ఇది ప్రభుత్వానికి కాని, అధికారులకు కాని మంచిది కాదు. గంగపుత్రులు బ్రతకడానికి సముద్రం తప్ప వేరేఆధారం లేదు. వారికి చేపలు పట్టే వృత్తి తప్ప ఇతర వృత్తుల ద్వారా బ్రతకడానికి వారికి అవకాశం లేదు. వేరే మార్గం లేదు. గంగపుత్రులకు ఆస్తిపాస్తులు, భుక్తి, ముక్తి విముక్తి ఏది అయినా సముద్రమే. అటువంటి వారికి ప్రభుత్వం పోర్టు నిర్మించడానికని చెప్పి ఖాళీ చేయమని చెప్పారు. ఖాళీ చేయమని ఆదేశాలిచ్చిన ప్రభుత్వం మరి వారికి ప్రత్యామ్నాయ జీవనాధారం చూపవలసిన బాధ్యత లేదా? ప్రత్యామ్నాయ జీవనాధారం చూపమని అడిగిన వాళ్లనుకాల్చి చంపడమే ప్రత్యామ్నాయమా? వేరే ప్రత్యామ్నాయమే లేదా? ఈ రోజు గంగవరంలోని గంగపుత్రులు నిర్వాసితులను చేసి వున్న వూరి నుండి ఖాళీ చేయమని చెప్పి నందున వాళ్లు తమకు వేరే జీవనాధారం చూపమని అడిగినందున ఈ రోజు ఫైరింగ్ ఆర్డర్స్ ఇచ్చి ఫటాఫట్ మని కాల్చి చంపారు. రేపు పోలవరం ప్రాజెక్టు విషయంలో కూడా దాదాపు రెండు లక్షల మంది గిరిజనులు నిర్వాసితులు కాబోతున్నారు. వాళ్లు కూడా ప్రత్యామ్నాయం కోసం అడిగితే ఇలాగే చేస్తారా?

అధ్యక్షా, నిర్వాసితులకు సంబంధించిన సమస్యలనుప్రభుత్వం మానవత్వంతో ఆలోచించాల్సిన అవసరమున్నది.వాళ్ల సమస్యల్ని సహృదయంతో అర్థం చేసుకొని పరిష్కారం చేయాలనే ఆలోచన ప్రభుత్వాలు చేయకుంటే భవిష్యత్తులో ఈ సమస్యలు మరింత జటిలమైపోయి ఎదురుతిరిగే అవకాశాలను మనం ఊహించలేము. ఎందుకంటే ఇది బ్రతుకుతెరువుకు సంబంధించిన సమస్య. వారి జీవనాధారం దెబ్బతినిపోయే పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాల కోసం డిమాండ్ చేస్తే తుపాకులను వాళ్ల గుండెల మీద పెట్టి బలప్రయోగం ద్వారా వారిని ఖాళీ చేయించే ప్రయత్నం చేయడం మంచి పద్ధతి కాదు. ప్రాణాలు తీయటమే ప్రత్యామ్నాయమని ప్రభుత్వం భావించటం పరమ కిరాతకం, దుర్మార్గం, ఇది అన్యాయమని చెప్పి మా బహుజన్ సమాజ్ పార్టీ తరఫున ఖండిస్తూ ఇందుకు బాధ్యులైన అధికారులు ఎవరైతే వున్నారోవారి మీద చర్యలు తీసుకోవలసిన అవసరముంది.

అధ్యక్షా, ....... ఈ విధంగా చేయమని ఫైరింగ్ ఆదేశాలు ఇచ్చిన వాళ్లపై చర్యలుండవు. అలాంటినేరం చేసిన అధికారులను వదిలేసి, వాళ్లను రక్షించే ప్రయత్నం చేసి ఎవరైతే ఆ ఆదేశాలను ఆచరణలో పెట్టారో అలాంటి సామాన్యుల మీద నెపం నెట్టేసి వాళ్లమీద యాక్షన్ తీసుకునే సంఘటనలు వున్నాయి. కనుక ఎవరైతే ఫైరింగ్ చేయమని ఆదేశాలిచ్చారో ఆ అధికారుల మీద క్రిమినల్ యాక్షన్ తీసుకోవాలి. హత్య చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష విధిస్తారో ఆవిధంగా ఫైరింగ్ ఆర్డర్స్ ఇచ్చి ముగ్గురు ప్రాణాలను బలి తీసుకున్న అధికారుల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని చెప్పి నేను డిమాండ్ చేస్తున్నాను. అదేవిధంగా కాల్పుల్లో చనిపోయిన వారికి పది లక్షల రూపాయల చొప్పున, గాయాలైన వారికి ఆరు లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా ఈ కాల్పులు ఎందుకు జరిగాయి, ఏ విధంగా జరిగాయి, ఎవరివల్ల

జరిగాయి అనే విషయాలమీద నిజానిజాలు పరిశీలించటానికి గాను ఒక జుడీషియల్ ఎంక్వయిరీ జరిపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ నేను ముగిస్తున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, గంగవరంకు సంబంధించి గత కొద్దికాలంగాజరుగుతున్నవి చాలా విచారించదగ్గ సంఘటనలు. అక్కడ ప్రాణాలు పోగొట్టుకోవటమనేది కూడా ఒక కుటుంబానికి కాని లేక కొన్ని కుటుంబాలకు మాత్రమే కాకుండా ఒక వ్యవస్తకు సంబంధించిన విషయం. గతంలో కూడా ఆరు నెలలకంటే ముందునుంచి కూడా అక్కడ గొడవలు జరిగితే వెంటనే ప్రభుత్వం ఎవరైతే అక్కడ కొత్తగా వచ్చిన వ్యక్తులకు కాంపెన్జేషన్ ఇవ్వటానికి ప్రయత్నం చేశారో ఆ ఆదేశాలు రద్దు చేసి అక్కడ వున్న వారికే కాంపెన్జేషన్ ఇవ్వాలని......

(తెలుగుదేశానికి చెందిన గౌరవ సభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు గారి నుంచి అంతరాయం )

అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి ఎప్పుడు కూడా ఎవరినో ఏదో రకంగా కాపాడాలనో లేక ఎవరికో అన్యాయం చేయాలనో ఆలోచన చేదు. కనుక నిష్పక్షపాతంగా ఆ రోజున నిర్ణయం తీసుకొని అక్కడున్న గంగపుత్రులకు న్యాయం చేసే కార్యక్రమాలు మొదలుపెట్టటం జరిగింది. ఈ గంగపుత్రులను గతంలో కూడా వారిటైంలో చంపిన సంఘటనలు చాలా వున్నాయి. అనవసరంగా చరిత్రలోకి వెళ్లవద్దు. దయచేసి ఇప్పుడు జరుగుతున్న పరిస్థితుల గురించి మాట్లాడుకుందాము. వెనక్కి వెళ్లి మాట్లాడుకుంటే అందరికి కూడా చాలా చరిత్రలుంటాయి. గత రెండు రోజులుగా జరిగిన సంఘటనల వల్ల ఈ రోజు కాల్పులు జరగటం నిజంగా విచారించదగ్గ విషయం.

మ.12.40

పోయిన ప్రాణాలను ఎవరమూ తీసుకరాలేము, కాంపెన్జేషన్ ఎంత ఇవ్వగలమన్నది సమస్య కాదు. ఆ కుటుంబాలకు ఎంత కాంపెన్జేషన్ ఇచ్చినా మళ్లీ ఆ పోయిన ప్రాణాలను మనం తీసుకరాలేము. వాళ్లను కాంపె న్జేట్ చేయలేము. ఈ ప్రభుత్వం మీకు అండగా వుంది, మీతో ఈ ప్రభుత్వం ఉంటుంది, మీకు అన్ని రకాల ఆత్మ స్థైర్యం ఇవ్వడానికి ఈ ప్రభుత్వం వుందనే విషయాన్ని తెలియజేస్తున్నాం . కాంపెన్జేషన్ లేదా వారి జీవి తాలు కుదుటపడడానికి కావలసిన విధంగా సహకారం ఇవ్వాలన్నది ప్రభుత్వ ఆనావాయితీగా వస్తున్నది. ఏదే మైనప్పటికీ అధికారులు తప్పు చేసినా, ఎవరు తప్పు చేసినా వారికి సరైనటువంటి శిక్ష ఇవ్వవలసిన అవసరం వుంది. ఈ ప్రభుత్వం ఎవ్వరినీ వెనకేసుకరాదు. గంగవరం పోర్టు విషయంలోగాని, ల్యాండ్ అక్విజిషన్‌లో గాని ఒక మంచి ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వ డానికి, ఎవ్వరికీ నష్టం రాకుండా, ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయం జరగడా నికి కావలసిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. దిబ్బపాలెం గ్రామానికి సంబంధించి అక్కడి పెద్దలందరూ కూర్చుని వారికి కావలసిన నష్టపరిహారం గాని, పోయిన భూములు, ఇళ్లకు నిధులు ఇచ్చి, వాళ్లకు కావలసిన ఇళ్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమం జరిగింది. సుమారు రూ. 7.43 కోట్లతో వారికి ప్యాకేజీ ఇవ్వడం జరిగింది. ఇళ్లు పోయిన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడమే గాకుండా ఏదైతే క్యాటిల్ వుందో వాటి మెయిన్‌టెనెన్స్‌కు రూ. 1200 ల చొప్పున ఆ కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. రూ. 44500 ల చొప్పున రూ. 5.65 కోట్లు, అలాగే దిబ్బపాలెంలో వున్న ఫిషర్‌మెన్‌కు రూ. 1.56 కోట్లు ఇవ్వడం జరిగింది. అక్కడ సజావుగా జరిగింది. అయితే ప్రక్కనే గంగవరం అనే గ్రామం కూడా వుంది. దీనికి ఒక చరిత్ర వుంది. గతంలో స్టీలు ప్లాంటు నిర్మించినపుడు వారి భూములు పోతే వారికి ప్రత్యామ్నాయంగా ప్రస్తుతం వున్న స్థలానికి తీసుకొచ్చి గంగవరం అని పేరు పెట్టారు. రిహాబిలిటే షన్ కాలనీ ఇది. అప్పుడు వాళ్లు ఒకసారి నష్టపోయి వున్నారు. వాళ్లలో కొంతమందికే స్టీలు ప్లాంటులో ఉద్యో

గాలు వచ్చాయి. సుమారు ఆరేడు వేల మందికి స్టీలు ప్లాంటులో ఉద్యోగాలు ఇచ్చారు, ఇంకా ఎనిమిదివేల మందికి ఉద్యోగాలు ఇవ్వవలసిన అవసరం వుంది. అయితే పోర్టుకు సంబంధించినంత వరకు గంగవరం గ్రామంలో ఒక ఇళ్లు గాని, ఒక సెంటు భూమి గాని ఆ పోర్టులో పోవడం లేదు. ముందు మాట్లాడిన సభ్యులకు ఆ విషయం తెలియక ఆవిధంగా మాట్లాడారు. అక్కడ స్థలం గాని, ఇళ్లు గాని ఏమాత్రం పోవడం లేదు. కాని ఎవరైతే ఫిషర్‌మెన్ ఉన్నారో వారి వృత్తికి సంబంధించిన ఫిషింగ్ యాక్టివిటీ ఇప్పుడు జరగదు. ఇప్పుడు అక్కడ ఆ యాక్టివిటీ జరిగే అవకాశం లేనందువల్ల, ప్రత్యామ్నాయంగా వీరికి ఫిషింగ్ యాక్టివిటీ చేయడానికి గంగవరం నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో వున్న యారాడలో రూ. 5కోట్లతో వారికి కావలసిన ఒక జెట్టీని నిర్మించి, అక్కడికి వెళ్లడానికి రూ. 6కోట్లతో ఒక రోడ్డు నిర్మించడానికి కావలసిన కార్యక్రమాలు మొదలు పెట్టడం జరిగింది. వాళ్లు అక్కడ నుంచి వెళ్లడానికి ఆర్‌టిసి వాళ్లతో మాట్లాడి, జాలర్లు ఎటువంటి పైసలు ఇవ్వకుండా సబ్సిడీతో ప్రయాణం చేసేలా బస్సు ఏర్పాటు చేస్తామని కూడా తెలియపరచడం జరిగింది. గంగవరం పోర్టు వల్ల ఏదైతే ఫిషింగ్ వృత్తి లేకుండా నష్టపోతున్నారో వారికి రూ. 6.56 కోట్ల ప్యాకేజీ కూడా ఎనౌన్స్ చేయడం దరిగింది. 1038 మంది ఫిషర్‌మెన్ బెనిఫిషియరీస్‌ను ఐడెంటిఫై చేసి వారికి పేమెంటు ఇవ్వడం మొదలు పెట్టారు. మొన్ననే వారం రోజుల క్రితం అక్కడి అఖిలపక్షం వాళ్లు ఫిషర్‌మెన్‌కు సంబంధించిన ముఖ్య నాయకులు హైద రాబాదుకు రావడం జరిగింది. వాళ్లతో మాట్లాడినపుడు సంపూర్ణమైన న్యాయం చేస్తామని స్పష్టంగా చెప్పాం . రెండో సారి ఎన్యూమరేట్ చేసినపుడు 3500 మంది వున్నారని లిస్ట్ ఇవ్వడం జరిగింది. అప్పుడు మేము స్పష్టంగా చెప్పాం, గతంలో స్టీలు ప్లాంటులో భూములు పోనివారు కూడా దొంగ సర్టిఫికేట్లు సృష్టించి అక్కడ ఉద్యోగాలు చేస్తున్న పరిస్థితి వుంది, ఇక్కడ కూడా ఈ మూడు వేల మంది గ్రామస్తులు కాదు, ఇక్కడ కూడా లిస్టులో పొరపాట్లు జరిగాయని చెప్పాం, ఇప్పుడే ఆ విషయం కిషన్‌రెడ్డిగారు చెప్పారు. ఆ లిస్టులో పొరపాట్లు జరిగాయి, మళ్లీ రీఎంక్వైరీ చేయిస్తే మీకు న్యాయం జరుగతుంది లేదంటే ఆ రోజుల్లో స్టీలు ప్లాంటులో ఉద్యో గాలు సంపాదించడానికి ఏవిధంగానైతే చేశారో అదే విధంగా రేపు ఉద్యోగాలు ఇచ్చేటపుడు వారే ముందుంటారు, మీరు వెనకబడిపోతారు, మీకు అన్యాయం జరుగుతుందని తెలియజేస్తే వారందరూ అంగీక రించి రీఎంక్వైరీ చేయడానికి ఒప్పుకున్నారు. గతంలో వాళ్లు రీఎంక్వైరీకి ఒప్పుకోలేదు. రీఎంక్వైరీ చేయించి తప్పుడుగా ఎన్యూమరేట్ చేశారని, అధికారుల మీద తగు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. వారికి పూర్తి న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది. తర్వాత వాళ్లు ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళితే ఏవ్యక్తికి అన్యాయం జరగడానికి వీలులేదు, అందరికి సమపాళ్లలో న్యాయం జరగాలని వారు అధికారు లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో వాళ్లందరూ తిరిగి వెనక్కి వెళ్లిపోయారు. దురదృష్టవశాత్తు , ప్యాకేజీ నిర్ణ యం చేసినా మళ్లీ వాళ్లతో మాట్లాడడానికి ఎన్నికల నిబంధన అడ్డురావడం జరిగింది. గత మూడు, నాలుగు నెలల్లో విశాఖ జిల్లాలో ఎన్నికల నిబంధనల వల్ల వారితో చర్చించి నిర్ణయం ప్రకటించే అవకాశం లేనటువంటి పరిస్థితులున్నాయి. ఎవ్వరమూ ప్రకటించలేని పరిస్థితిలో ఉన్నాం . అక్కడ మంచి వాతావరణం ఏర్పడింది, కాని ఈ దురదృష్టవశాత్తు ఈ రెండు రోజుల్లో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. మేము చాలా స్పష్టంగా చెప్పాం, మీకు అక్కడ డైరెక్ట్ గా ఎక్కువ ఉద్యోగాలు రావు. మీ ఊరు కూడా పోవడం లేదు, ఊరు ఖాళీ చేసి వేరే చోట ఇవ్వమని అడగడం మీకు కూడా మంచిది కాదన్నాం . ఎందుకంటే ఇప్పటికే అక్కడ భూముల విలువ కోట్లలో పెరిగింది, ఇక ముందు కూడా పెరగవచ్చు . అక్కడ గ్రీన్ పోర్టు వస్తోంది, అత్యంత అధునాతమైన పోర్టు వస్తోంది, అక్కడ భూములు విలువలు పెరుగుతాయి, మీ ఇళ్ల విలువలు కూడా పెరుగు తాయి, దయచేసి ఇక్కడి నుంచి వెళ్లిపోవడానికి ప్రయత్నం చేయవద్దు అని చెబితే వారు కూడా అందుకు అంగీ కరించారు. ఈ విధంగా చెప్పిన తర్వాత మళ్లీ రీసర్వే చేయడానికి పేర్లు ఇస్తామన్నారు. లిస్టును గ్రామస భలో పెట్టి అందులో అర్హులైన వారు, కాని వారిని ఐడెంటిఫై చేసి సహకరించమని అడిగాం . ఆరకంగా సహ

కరిస్తామంటూనే ఉద్యోగాలకు సంబంధించి కేటగారికల్‌గా అస్యూరెన్స్ ఇవ్వమంటే, అక్కడ పర్మనెంటుగా వుండే ఉద్యోగాలు చాలా తక్కువ వుంటాయి కాబట్టి దిబ్బపాలెం వారి విషయంలో ఏవిధంగా ఇస్తున్నామో అదే రకంగా మీకు కూడా అవకాశం ఉన్నంత మేరకు మీ క్వాలిఫికేషన్‌కు తగు ఉద్యోగాలు కల్పిస్తామన్నాం, పోర్టులలో చాలా వరకు కాంట్రాక్ట్ ఉద్యోగ అవకాశాలుంటాయి కాబట్టి, ఈవెన్ కన్‌స్ట్రక్షన్ టైములో ఏవైతే ఉద్యోగాలుంటాయో వాటిని స్థానికులకు ఇచ్చిన తర్వాతే పై నుంచి తీసుకొచ్చే వారికి ఇవ్వడం జరుగుతుందన్నాం . మీకు ఇవ్వకుండా ఏ ఒక్కరినీ పైనుంచి తీసుకొచ్చే ప్రసక్తే లేదని స్పష్టంగా చెప్పాం, ఇప్పటికీ కూడా ప్రభుత్వం అదే స్టాండు మీద వుంది. పర్మనెంటు ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఎందుకంటే ఉన్నవి చాలా తక్కువని చెప్పారు. కాంట్రాక్ట్ ఉద్యోగాలు వారికి ఇస్తామని చెప్పాం . అక్కడ డ్వాక్రా గ్రూపులలో వుండే మహిళలకు ఫ్యాషన్ టెక్నాలజీ శిక్షణ కోసం వారికి ఒక్కొక్కరి మీద రూ. 3వేలు ఖర్చు పెట్టి ట్రెయినింగ్ సెంటర్లను అక్కడ ఏర్పాటు చేస్తున్నాం . ఆ ట్రెయినింగ్ సెంటర్లలో శిక్షణ కోసం ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళను తీసుకోమని చెప్పాం . పోర్టులో డిమాండ్ వుండే పనులకు అంటే డ్రైవింగ్ గాని, ఎలక్ట్రిషియన్ వంటి వాటికి ట్రెయినింగ్ ఇచ్చి వారి స్కిల్స్ ఇంప్రూవ్ అయిన తర్వాత ప్రమోటర్ల ద్వారా వారికి సూటబుల్ ఉద్యోగాలు ఇప్పిస్తామని వారికి తెలియపరచడం జరిగింది. వారికి సంబంధించి అన్ని రకాల న్యాయం చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది. వారికి ఎటువంటి అన్యాయం జరగదు. కాని ఈ నాడు కొన్ని రెచ్చగొట్టే కార్యక్రమాలు జరగడం చాలా దురదృష్టకరం . మేము అది కూడా చెప్పాం, మీకు జెట్టీ కాని పక్షంలో ఏదైతే కన్‌స్ట్రక్షన్ జరుగుతోందో, అందులో మీరు కూడా వెళ్లి పని చేయండి, మీరెందుకు ఊర్కే కూర్చుంటారు, మనకు హక్కు వుంది, మీకు అందులో పనులు కల్పించే ఏర్పాట్లు చేస్తామన్నాం . ఇప్పుడు ఫిషింగ్‌కు వెళ్లే అవకాశం లేదు కాబట్టి ప్రత్యామ్నాయంగా పనులు చేసుకునే అవకాశం వుంది, ఈలోపు జెట్టీ నిర్మాణం జరుగుతుందని చెప్పాం . ఫిషర్ మెన్‌కు ప్యాకేజీ కూడా ఇచ్చారు. ఒక్కొక్క ఫిషర్‌మేన్ కుటుంబానికి రూ. 3వేలు ఏడు నెలలపాటు ఇవ్వడానికి, 119 బోట్స్ ఓనర్స్‌కు వాటి మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించి రూ. 3వేలు ఇచ్చే ఏర్పాటు చేయడం జరిగింది. వారికి కావలసిన నెట్స్‌కు రూ. 2వేల చొప్పన ఏడు నెలల పాటు ఇవ్వడానికి ఈ ప్యాకేజీలో ఎనౌన్స్ చేయడం జరిగింది. చేపలు పట్టిన తర్వాత వాటిని అమ్మడానికి వెళ్లే 493 మహిళా వెండర్స్‌కు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఏడు నెలలపాటు ఇవ్వడానికి, వారి ప్రత్యామ్నాయ జీవనానికి కావలసిన ఏర్పాటు ప్యాకేజీ అన్నీ కూడా సిద్ధంగా వున్నాయి. ఏదేమైనప్పటికీ ఈరోజు ఇటువంటి సంఘటన జరగడం చాలా విచారించదగ్గ విషయం . తప్పనిసరిగా మనమందరమూ కూర్చుందాం . వారికి అన్ని విధాలా న్యాయం చేయాలనే ఆలోచనతో వున్నాం . వారి ప్రాణాలు పోయినపుడు మీరెంత బాధ పడ్డారో అంతకంటె రెట్టింపు బాధ మేము పడుతునానం . దిబ్బపాలెం, గంగవరం ప్రజలు మొదటి నుంచీ కూడా మాతో వున్నవాళ్లే . వాళ్ల విషయంలో అందరికంటె ఎక్కువ కన్‌సర్న్ మాకే వుంది, వాళ్లను జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత మామీద వుంది. వారు ఇక్కడికి వచ్చి వెళ్లి వారం రోజులు అవలేదు. ఎన్నికలు అయిపోవాలి, ఈలోపు మాట్లాడుదాం, మాట్లాడడమే తప్ప ఎనౌన్స్ చేయడం కుదరదు, ఎన్నికలు అయిపోయిన తర్వాత అది అమలు పరచే కార్యక్రమం చేద్దాం, దయచేసి సహకరించండని చెప్పాం .

మ.12.50

ఆ రకంగా కార్యక్రమాలు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. చాలా రకాలుగా చెబుతున్నారు. గంగవరం చాలా మంచి ప్రాంతము. ఆసియా ఖండంలోనే అనుకూలమైన న్యాచురల్ పోర్టు అది. ప్రభుత్వపరంగా చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. దురదృష్ట వశాత్తు గతంలో అధికారంలో ఉన్న వారు ప్రయివేటు వ్యక్తులకు పిలిచి ఇవ్వడం జరిగింది. మేము ఎమ్‌పిలుగా ఉన్నప్పుడు దీనిని కేంద్రప్రభుత్వం

అభివృద్ధి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తామని కాడా చెప్పడం జరిగింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు ఉపయోగపడుతుందని రు.400 కోట్లు ట్రాన్స్ పోర్టుకు అవుతుంది. దాని వల్ల పోర్టు ప్లేస్డ్ ప్లాంట్ పెట్టడానికి ఉంది. స్టీల్ ప్లాంట్‌కు కూడా ఇవ్వాలి. మీరు ప్రయివేటు వ్యక్తులను ఎంకరేజ్ చేసి మేము చేశామని అనడం అన్యాయము. గతంలో త్వరితగతిన అది పూర్తి చేయడమేకాక వారికి సామాజిక న్యాయం జరిగే విధంగా ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలియచేస్తున్నాను. జ్యుడిషియల్ ఎంక్వైరీ కాకుండా మెజిస్టీరియల్ ఎంక్వైరీ వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. చనిపోయిన వారికి కంపెన్సేషన్ రు.3 లక్షలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గృహ వసతి, ఉద్యోగావకాశాలు ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు సుముఖంగా ఉన్నారు. గౌరవసభ్యులు రు.10 లక్షలు ఇవ్వాలన్నారు. అటువంటిది ఎప్పుడూ లేదు. ఇది చాలా మంచి ప్యాకేజి. వారిని కూర్చోపెట్టి వారికి చెబితే వారందరూ అంగీకరించేటువంటి ప్యాకేజి. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా అక్కడ ఏ ఒక్క కాంట్రాక్ట్ లేబరు, డెయిలీవేజ్ అయినా దిబ్బపాలెం, గంగవరం గ్రామస్తులు అయిన తరువాతే వేరే వారిని తీసుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డిః ఈ రోజు పోలీసు కాల్పులు జరగడం, ఒక వ్యక్తి మరణించడం విచారించదగ్గ విషయము. ఏ ప్రభుత్వం అయినా ప్రజల సంక్షేమం ఆశించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రభుత్వం అధికారంలో ఉంటుందే తప్ప ప్రజలను బాధించడం కోసం వారిని ఇబ్బందులపాలు చేసి కాని పోలీసులున్నారని వారందరిపై కాల్పులు జరుపుతూ అధికారం జరపదు. అది సభ్యులకు కూడా తెలుసు. అయినా జరిగిన సంఘటనకు విచారిస్తూ వాస్తవాలను అవగాహన చేసుకోవడానికి వీలుగా తెలియచేస్తున్నాను. ప్రతిపక్ష సభ్యులు ఇతర పక్షాలు అన్ని రెచ్చగొట్టడం, దౌర్జన్యం అనే అంశాలను చెప్పారు. అసలు పోలీసులు శాంతిభద్రతలను కాపాడడానికి ఉన్నారు తప్ప దౌర్జన్యం చేయడానికి రెచ్చగొట్టడానికి కాదు. నేను ఇప్పుడు మాట్లాడుతుంటే రెచ్చగొట్టడానికో, దాడి చేయడానికో అనే విధంగా స్వీకరించకూడదు. ఒకవేళ ఇతర పార్టీలు మాట్లాడితే మాట్లాడాయి. కాని ప్రతిపక్షం ఇటువైపు కొన్నిసార్లు, అటువైపు కొన్నిసార్లు మారుతున్నప్పుడు మనం పరిస్థితి అర్థం చేసుకోవాలి. మనం అధికారంలో ఉన్నపప్పుడు ఈ విధంగా చేశామా, చేస్తామా? అని ఆలోచించాలి. ప్రతిపక్షంలోకి పోగానే ఒకరకంగా, ప్రభుత్వంలో ఉండగా ఒక రకంగా ఏ ఒక్కరు ఉండకూడదు. వారు ఇక్కడున్నా, అక్కడున్నా, వారు ఒకే రకంగా మాట్లాడాలి. నిన్న , మొన్న మీరు చూసే ఉంటారు. ఒక పోలీసు కానిస్టేబుల్ అతని దగ్గర తుపాకీ ఉన్నప్పటికీ అతని వెనుకపడి తెడ్లతో, కట్టెలతో కొడుతుంటే అతను ఎంతో సంయమనం పాటించాడు. ఒకసారి అర్థం చేసుకోండి. మొన్న జరిగిన సంఘటనలో ఎంతో సంయమనం పాటించడానికి ప్రయత్నం చేశాము. కాని అదుపు తప్పినప్పుడు శాంతిభద్రతల కోసం చేశాము కాని ప్రజలను హింసించడానికి కాని ఇంకోరకంగా చేసింది కాదు. గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి. పోలీసులు ఎందుకు గేదర్ అయ్యారు. అనే అంశాన్ని సభ్యులు లేవనెత్తుతున్నారు. గతంలో ప్రభుత్వంలో ఉన్నవారు ప్రభుత్వానికి వస్తామనుకొనేవారు అడ్మినిస్ట్రేషన్ పరిపాలన సాగించే పరిస్థితులను , బాధలను, ఇబ్బందులను అర్థం చేసుకోవాలి. కలెక్టరు పోలీసుకు, కమీషనర్‌కు ఒక లేఖ వ్రాశారు. "I submit that the work at Gangavaram port is in full swing at Dibbapalem beach. On 25th, when boats were being shifted there was serious law and order situation and in the process some senior officers from both Police and Revenue were manhandled. Again some of the villagers have given a call that they will stop port work from Monday onwards, i.e., 27.3.2006. There is a likelihood of serious law and order problem tomorrow in these villages. You are requested to provide sufficient police bandobust to ensure that port

work is not stopped under any circumstances." ఇది ఒక కలెక్టరు పోలీసుకు రెక్వెస్ట్ చేసిన తరువాత పోలీసు యొక్క డ్యూటీ బందోబస్తు పెట్టి అక్కడ శాంతిభద్రతలు కాపాడవలసిన అవసరం ఉందా, లేదా? ఆ విధంగా పోలీసు ప్లాటూన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. దానిని అందరూ అర్థం చేసుకోవాలి. ఒట్టిగా గేదర్ అయిన వారిని చేయడం కాదు. ఎక్కడ పని జరుగుతుందో ఆ భాగానికి రావడానికి ప్రయత్నం చేస్తున్నప్పుడు చెక్ పాయింట్ , ఎంట్రీ పాయింట్ ఏర్పాటు చేసుకొని పోలీసులు కాపలా ఉన్నారు. పోలీసులు ఛేదించడానికి చేసిన ప్రయత్నంలో లాఠీ ఛార్జ్ చేయడం జరిగింది. కాని ధర్నా చేస్తూ పీస్‌ఫుల్‌గా ఉన్న వారిపై కాదు. టియర్‌గ్యాస్‌ను ఉపయోగించి వీలులేని పరిస్థితులలో ఇటువంటి పరిణామం జరగడం దురదృష్టకరం . పరిస్థితి ఇదని సభ్యులు గమనించాలి. మా మంత్రి మండలి చాలా వివరాలు అక్కడున్న పరిస్థితిని తెలియచేయడం జరిగింది. ప్రభుత్వం వద్ద ఉన్నసమాచారం అంతా మంత్రిగారు తెలిపారు. కాబట్టి ఇంకా ఎలాబరేట్‌గా పోవలసిన అవసరం లేదు. అక్కడ పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్న విషయాన్ని సభ్యులకు తెలియచేస్తున్నాను. ఒక్కళ్లే అని చెబుతున్నారు. మాకు సమాచారం లేక కాదు. మీరందరూ అర్థం చేసుకోండి. చనిపోయిన ఒక మనిషిని మాత్రమే మేము ట్రేస్ చేయగలిగాము. ఫైరింగ్, లాఠీఛార్జి జరిగిన తరువాత ఎక్కడి వారక్కడ పరుగెత్తి ఇళ్లలో దూరారు. దెబ్బలు తగిలిన వారు పరుగెత్తారు. ఎంతమంది ఇన్‌జూర్ అయిందీ, ఎంతమందికి ఏమయింది తెలియడానికి రెండు, మూడుగంటల టైమ్ పడుతుంది. మీరు ఒక గంటలో సమాధానం కావాలని అన్నారు.

మ.1.00

కానీ వీరు ఒక గంటలో స్టేట్‌మెంట్ ఇవ్వమన్నారు. ఆ సమాచారం పూర్తిగా రాకముందే ఇది ఏమిటని అన్నారు. ఎలా ఉంటుందో గమనించాలి. అయినా ఇప్పటివరకూ అందించిన సమాచారం ప్రకారంగా ఒకరే చనిపోయిన వారున్నారు. వాస్తవం. రెండవది పెంటమ్మ విషయం ఇప్పటికీ ట్రేస్ కాలేదు. ప్రయత్నం జరుగుతోంది. ఒకవేళ షెల్స్ పోవడంవల్లకానీ, ఆందోళనకొద్దీ గుండె ఆగి చనిపోయి ఉంటుంది. లేక ఏదైనా షెల్స్ పడి అయిఉంటుంది. ఇంకా పూర్తిగా సమాచారం రాలేదు.

( అంతరాయం )

అది మీడియా సమాచారం, ఇది డైరెక్ట్‌గా వచ్చిన సమాచారం. ఈ సమాచారం వస్తోంది. వారు మాట్లాడినంతసేపు సమాచారాన్ని సేకరించడానికే ప్రయత్నం చేస్తున్నాను. 16 మంది లాఠీ దెబ్బలు, ఇతర గాయాలతో ఆ గ్రామస్థులు ఆసుపత్రులలో చేరినట్లు సమాచారం ఉంది. ఒక వ్యక్తి చనిపోయినట్లు ఉంది. ఒక వ్యక్తి తీవ్రగాయాలతో బాధపడుతున్నట్లు తెలిసింది. పెంటమ్మ విషయం తెలియలేదు. హౌజ్ పూర్తయ్యేలోపు సమాచారం కోసం ప్రయత్నం చేస్తాను. ఆ సమాచారం వస్తే, వాస్తవ విషయాలు తెలుస్తాయి. పోలీసులకు మాత్రం 23 మందికి గాయాలు అయ్యాయి. ఇది ఎలా తెలిసిందంటే, ఇటు ఫోర్స్, అటు ఫోర్స్ ఉన్నాయి. ఇటువైపు ఫోర్స్ నుండి వెంటనే సమాచారం ఉంది. అటువైపు ఫోర్స్ నుండి సమాచారం లేదు. కానీ గ్రామినికి పోవాలంటే, అందర్నీ ఒకసారి ఆలోచించమంటున్నాను. పరారీ అయిన వారి గ్రామానికి పోయి సమాచారాన్ని సేకరించాలంటే, అందుకు ఒకరిద్దరు పోలీసులు వెళితే మళ్లీ ప్రమాదం జరిగే అవకాశం ఉంది. సమాచారం సేకరించడానికి కొంత సమయం పడుతుంది ముగ్గురిని మాత్రమే ప్రివెన్షన్ అరెస్ట్ చేయడం జరిగింది, వేరే అరెస్ట్ చేయలేదు. సుబ్బారావుగారు, సత్యనారాయణగారు, నర్సింగరావుగార్లను అరెస్ట్ చేయడం జరిగింది. మిగతా వారు లేరు. ఏది ఏమైనా వారందరి సమస్యలను పరిష్కరించాలనేది ప్రధాన సమస్య. మొత్తం సమస్యను పరిష్కరించడానికి, ఏది ఏమైనా 29వ తేదీ సాయంత్రం ఫైనాన్స్‌మినిస్టర్, సంబంధిత మంత్రి ఆర్

అండ్ బి మంత్రిగారు, సంబంధం లేకున్నా నేను కూడా మేమంతా సమావేశమయి అఖిలపక్షంతో ఈసమస్యను పరిష్కరించడానికి ఏర్పాటు చేస్తున్నామనే విషయం తెలియచేస్తున్నాను. ఆ సమస్యను పరిష్కారం చేసే లోపు అక్కడ శాంతిభద్రతలు కాపాడడానికి నేను చేస్తున్న ప్రయత్నానికి వారందరినీ సహకరించమంటున్నాను. లాఠీ ఛార్జ్ తరువాత ఇప్పుడే అందిన సమాచారం ప్రకారంగా, 47 మందిని అరెస్ట్ చేసినట్లు తెలియవచ్చింది.ఇంకా ఏదైనా అక్రమంగా అరెస్ట్‌లు ఉంటే, దానికి సంబంధం లేని వారి మీద ఏమయినా చర్య తీసుకొన్నా ప్రభుత్వం తప్పకుండా ఆలోచించి అటువంటివి జరగకుండా వారికి న్యాయం జరగడానికి వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నాను. వారు చెప్పిన సమాచారం కానీ, నాకు వచ్చిన సమాచారం మీద నేను పరిశీలన చేసి అక్కడ అక్రమంగా అన్యాయంగా ఉన్న దాని మీద ప్రభుత్వం ఇంకా ఏదైనా మెర్సీగా ఉండవలసినది ఆలోచించి చేస్తామని సభ్యులకు తెలియచేస్తున్నాను. ఆ సమస్యని పరిష్కరించడానికి ప్రభుత్వం స్పందించి ఉంది. వెంటనే సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. కానీ ఆ తరువాత ఇది చింతించడం, విచారించడం, పోలీసు కాల్పులు జరిపించడం, డబ్బు ఇవ్వడం అనే విషయం ఒక మిత్రులు చెప్పారు. తప్పకుండా ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, మిగతా పక్షాలు తెలిపాయి. సభ్యులకు ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఏది ఏమైనా ప్రభుత్వం ఈ చర్యలు చేసి డబ్బులు ఇవ్వాలని అనుకోదు. పరిస్థితులు అర్థం చేసుకొని సహాయం చేయడానికి ప్రభుత్వం ముందు ఉండే భావనలో ఉంది. సహాయం చేయడంలో తప్పు లేదు. సహాయం కోరిన పక్షాలన్నింటికి తెలిపేదేమంటే, నేను ఇంకా ముఖ్యమంత్రితో మాట్లాడలేదుకానీ, వారు చెప్పిన విషయాలకు స్పందిస్తూ, రు.3 లక్షల రూపాయలు చనిపోయిన కుటుంబాలకు సహాయం చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. గాయపడిన వారందరికి మొత్తం చికిత్సకు ఎంత ఖర్చు అవుతుందో అంత ప్రభుత్వం భరిస్తుందనీ, వారికి అయిన గాయాలను, వారు మానుకున్న పనిని బట్టి వారికి ఎక్స్ గ్రేషియా ఎంత చెల్లించాలో, ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రభుత్వాన్ని ఒప్పించి వారికి తగు విధంగా సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తానని చెబుతున్నాను. మేము చేస్తున్న శాంతిభద్రతల కార్యక్రమం తప్ప, పోలీస్ దౌర్జన్యం, కిరాతకం, దుర్మార్గం కాదు. ప్రజలను కాపాడేదానిలో చేసే ఈ పనులలో కొంత వాస్తవాలను గమనించి అందుకు అభినందించమంటున్నాను. జరిగినదానిలో అతి ఏదైనా ఉంటే దానికి బాధ్యులైనవారిపై ఎప్పటికప్పుడు చర్య తీసుకోవడం జరుగుతుంది. అటువంటిది జరగకుండా చూడడానికి ప్రయత్నం చేస్తాము. వారి మీద మెజిస్టీరియల్ ఎంక్వయిరీ ఆర్డర్ అవుతోంది. ఒకవేళ అందులో జరిగిన లోపాలు ఉంటే వాటి మీద చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తూ ఇంకా టైమ్ టు టైమ్ గంట గంటకూ అక్కడ జరిగే పరిస్థితిని ప్రభుత్వం పరిశీలిస్తూ అక్కడ ఎటువంటి టెన్షన్ లేకుండా చూడడం జరుగుతుంది. 29వ తేదీన ఎస్.పి,గారు, కలెక్టర్‌గారు, సంబంధిత అధికారులను ఇక్కడికి పిలిపించి జరిగిన సంఘటనలను ఆ తరువాత పరిష్కారానికి అవసరమైన మార్గాలను అన్వేషిస్తామని తెలియచేస్తున్నాను. వారందరూ కూడా ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: న్యాయశాఖామంత్రిగారు చెప్పిన తీరు, కొణతల రామకృష్ణగారు చెప్పిన తీరుకి, హోమ్ మినిస్టర్‌గారి తీరుకి రెంటికీ కాంట్రావర్షియల్‌గా ఉంది. కలెక్టర్‌గారు చాలా సానుభూతిగా వ్యవహరించారని వారు చెప్పారు. వీరేమో కలెక్టర్‌గారు ఎలా చేయాలో, ఏమి చేయాలో చెప్పమన్నారని అన్నారు. వారు చెప్పిన వర్షన్స్ రెంటిల్లోనూ తేడా ఉంది. వారు కట్టేది ప్రైవేట్ పోర్ట్. ఈ రోజు కొణతలగారు కొంచెం అర్థం చేసుకోవాలి. 7 కి.మీ దూరం పొమ్మంటున్నారు. కొణతలగారు దయచేసి అర్థం చేసుకోవాలి. వారంతా సుమారు అటూ, ఇటూ పోయి ఎన్ని చేపలు పట్టుకోవాలి. విశాఖ పోర్ట్ దేశంలోనే ప్రఖ్యాతి గాంచినది. దాని ప్రక్కల చేపలు ఉండవచ్చు. గంగవరం ప్రక్కన చేపలు ఉండరాదా? చేపల వాసన ఇక్కడ పడరాదా? వారికి

చేపల వాసన అంటే అలర్జీనా. విశాఖ దగ్గర ఉండడం ఏమిటి? ఇక్కడ లేదంటే ఎలా? ఇలా అయితే మొత్తం బొంబాయి పరిస్థితి ఏమిటి? దేశంలో ఎన్నో చోట్ల ఉంది. 7 కి.మీ పోతారా? మేము ఆస్తులు పోయాయని అన డం లేదు. మొన్న సమావేశంలో వారు రు.25,000 ఇస్తామన్నారు. నెగోషియేషన్స్‌లో చెప్పిన ఆ మొత్తం ఎవరికి కావాలి? 7 కి.మీ షుమారుగా నడిచిపోతే రానూ, పోనూ గంటన్నర అవుతుంది. వారు చేపలు పట్టేది ఎప్పుడు? బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. మన బస్సుల సంగతి తెలియదా. వీరిని అడగకుండా, నచ్చచెప్పకుండా తెప్పలు ఎందుకు తగులవేయడానికి, ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు? ఒక్క మాట పేపర్లో వచ్చింది ఈ సందర్భంగా చెప్పదలచాను. ఇది అత్యంత బాధాకరంగా ఉంది. ' ఈ క్రమంలో దిబ్బపాలెం తీరు నుండి యారాల పోర్ట్‌కి తరలించాలని నిర్ణయించారు. మత్స్యకారులు దీనిని వ్యతిరేకిస్తున్నప్పటికీ శనివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో బోట్లు తరలించు కార్యక్రమం చేపట్టారు. అయితే మధ్యాహ్నం పెద్ద సంఖ్యలో మత్స్యకారులు బోట్స్‌ని తరలింపుకు అడ్డగించారు'. వారిని నచ్చచెప్పవలసిన స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ దుందుడుగుగా వ్యవహరించి, నేను చెప్పినట్లు వినకుంటే, ఈ రోజు మీ సంగతి తేల్చేస్తానన్నారు . ఇది ఏమిటి? వీరు అధికారులా? వీరా అధికారం చేసేది? ఆఫ్‌ట్రాల్ ఒక ప్రైవేట్ పోర్ట్ కోసం ఇంత మంది ఈ విధంగా హింసిస్తారా? నచ్చచెప్పాలి. ఇది చేయలేకపోతే ఏమి చేస్తారు? వీరి పోర్ట్ దగ్గరకు వారు వచ్చారా, వీరింతలో ఇళ్ల మీద టియర్ గ్యాస్ ఎందుకు వేశారు? ఇళ్లకు పోయినట్లు వీరి స్టేట్‌మెంట్ తెలుస్తుంది. పోర్ట్ దగ్గరకు వారు వచ్చారా? ఐదారు వందల మంది పోలీసులను తీసుకొని వెళ్లి, ఏ.సి.పిలు., ఎస్..పిలను తీసుకొనివెళి ఇలా చేయడం ఏమిటి? వీరేమైనా బ్రిటిష్ పోలీసులా? కనీసం వీరి కలెక్టర్ రాత్రి 12 గంటల నుండి మా జిల్లా కార్యదర్శిన నిర్బంధంలో పెట్టారు, తెల్లవారు అరెస్ట్ చేశారు జిల్లా కార్యదర్శి నర్సింగ రావుని. అయితే వీరు ప్రమాదవశాత్తు అది జరిగిందన్నారు. అయితే ఇది ఎందుకు రాత్రి జరిగింది. రాత్రి నుండి ఎందుకు ప్లాన్‌లో ఉన్నారు. వీరి వ్యాఖ్యానాలకు, చేష్టలకు కలిసింది. కూడబలుక్కుని చేశారు. కూడబలుక్కుని కాల్చి చంపుతారు. ఇది అత్యంత దుర్మార్గం. విశాఖ, బొంబాయి ఇలా చాలా చోట్ల బోట్స్ ఉండడంవల్ల నష్టం లేదు.

మ.1.10

ప్రభుత్వం అన్నీ అంగీకరించింది. పోయిన ప్రభుత్వం అంగీకరించింది. ప్రభుత్వం అనేది కంటిన్యువస్ ప్రాసెస్. అప్పుడు ఇక్కడ ఉండి మాట్లాడినవన్నీ మరచిపోయారా?

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్యగారూ, 29 తేదీ నాడు ఆల్ పార్టీ మీటింగ్ పెడతామని చెప్పారు.

శ్రీ నోముల నర్సింహయ్యః సర్, దానివల్ల ఏమి లాభం? అధ్యక్షా, ఒక నెల బాలింత ఇంట్లో ఉంటుంది కదా. తమరికి తెలియదా? ఆమె మీద ఎందుకు కాల్పులు జరిగాయి? ఆమె కనిపించకుండా పోయింది. ఇటువైపున్నవారి సమాచారం వచ్చింది కానీ అటువైపు ఉన్న వారి సమాచారం రాదా? ఏమి జరుగుతుందో మేము చెబుతాము. ఎవరిని ఎవరు హాస్పిటల్‌కు తీసుకెళ్లాలి. ఇక జిల్లా యంత్రాంగం ఎందుకు? ప్రజాప్రతినిధులు ఎందుకండీ అక్కడ? కనీసం ఏమి జరుగుతుందో చూడలేరండీ. అక్కడ జరిగినది రాక్షస చర్య అని భావించడంలేదా? మెజిస్టీరియల్ ఎంక్వయిరీ ఏమిటండీ? మెజిస్టీరియల్ ఎంక్వయిరీ అవుతూనే ఉంటుంది. మీరు ఆ చర్యలను, కాల్పులు చేసిన నేరస్తులను కాపాడతారా? నేరస్తులను కాపాడాలనుకుంటే మీరు అంతకంటె పెద్ద నేరస్తులవుతారు. న్యాయ విచారణ వేస్తారా, లేదా చెప్పండి. రెండవది మీరు ఇప్పుడు అవతలివైపు సమాచారం దొరకలేదని అంటున్నారు. వైద్యం చేయిస్తామంటున్నారు. మేము అడుగుతున్నది.

కలెక్టర్ ఒక ప్రయత్నం కూడా చేయకుండా, డిప్యూటీ కలెక్టరు ఇదంతా చేయడం ఏమిటి? పోలీసులు వారిని తీసుకెళ్లి కాల్చడం మీకు చట్టబద్ధంగా అనిపిస్తుందా? సహజ న్యాయానికి వ్యతిరేకంగా అనిపించడంలేదా? మీరు పిట్టలను కాల్చినట్లు కాల్చారని వారిని అన్నారు. మీరు గద్దలను కాల్చినట్లు కాల్చేస్తారా? ఇండ్లలోకి వెళ్లి కాల్చేస్తారా? ఒక గర్భిణీ స్త్రీ ఇంటినుంచి బయటికి వెళ్లలేదు కదా. ఇండ్ల మీద బాంబులు వేస్తారా? సర్ ఇదెట్లా ఉందంటే ఆవు పోయి చేలో మేస్తుంటే దూడ గట్టున మేయదు. ఇంకా నడి చేనులోకి పోతుంది. మీరు ఇంకా దూడలాగా నడి చేలోకి పోతారా? అందుకని......

(శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి గారితో అంతరాయం)

చల్లా రామకృష్ణారెడ్డిగారూ, ఇది రాజ్యం, అట్లా ఉండదు. ప్రజాస్వామ్యంగా ఉంటుంది. అందుకని నేనేమంటున్నానంటే మీరు జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయండి. 7 కిలోమీటర్లు పోకుండా నచ్చచెప్తామని మీరు అంటున్నారు. ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ప్యాకేజీ ఇవ్వలేమని చెప్పారు. చల్లా రామకృష్ణారెడ్డిగారూ, మీ ప్రక్కనున్న మంత్రిగారు ప్యాకేజీ ప్రకటించలేదన్నారు. ఈ రకంగా చంపేస్తే ఎంతో కొంత మొత్తం ఇస్తే సరిపోతుంది అనుకుంటున్నారా జానారెడ్డిగారూ? కొంత మంది గొంతుకోసి నీళ్లు పోస్తారు కొంత పాపం పోతుందని. జానారెడ్డిగారు నీళ్లు పోసే కార్యక్రమం చేస్తున్నారా గొంతుకోసిన పోలీసులను పట్టుకొని కూడా? మీ పోలీసులు మీ కంట్రోల్‌లో ఉన్నారా? ఉంటే కనీసం మీకు ఇన్ఫర్మేషన్ రాదండీ? మీ పోలీసులు మీ కంట్రోల్‌లో లేరా? పోలీసులు గత కాలంలో ఏ రకంగా వెహికల్స్‌ను పగులగొట్టారో అంతకంటే రౌడీవాళ్లలా పనిచేస్తున్నారు. మీరెవరి మీదా చర్య తీసుకోకపోతే ఖచ్చితంగా మీకు మరొకసారి సరైన జవాబు చెబుతారు. ప్రజాస్వామ్య హక్కును నాశనం చేస్తున్నారు. ఖచ్చితంగా మేం చేసిన డిమాండ్లను మీరు ఆలోచించాలి. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయండి. కాల్పులకు కారకులైన అధికారులను సస్పెండ్ చేయండి. ఎక్స్‌గ్రేషియా ఎవరికి కావాలండీ? మీరిచ్చేది మూడు లక్షలు. మేము భిక్షమెత్తి ఇస్తాము 5 లక్షలు. ఎవరికి కావాలి మీ వైద్యం? మేము భిక్షమెత్తి వైద్యం చేపిస్తాము. అందుకని సస్పెండ్ చేయమనండి. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయమనండి. గంగవరం పోర్టు పనులను ఖచ్చితంగా ఆపాలి. పనులు ఆపుచేయించండి. 1986 నుంచి లేని తొందర ఇప్పుడు ఎందుకు? అనవసరంగా మీ అధికారాన్ని భూస్థాపితం చేసుకోవద్దని హెచ్చరిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: వెంకటరెడ్డిగారూ, మళ్లీ రిపిటీషన్ రాకుండా any further demand. This is the last round of clarification. ప్రభుత్వం రిప్లై ఇస్తుంది.

శ్రీ చాడ వెంకటరెడ్డి: అధ్యక్షా, మళ్లీ రిపిటీషన్ రాకుండానే సమాధానం ఇమ్మనండి. సరైనటువంటి సమాధానం రాలేదు కాబట్టి మళ్లీ అడగాల్సి వస్తోంది. ప్రధానంగా మంత్రి కొణతాల రామకృష్ణగారు చెప్పారు మంచి ప్యాకేజి ఇవ్వడానికి నిర్ణయించుకొన్నామనీ, అనౌన్స్ చేయలేకపోయామని. వారు మాట్లాడినారని, సవ్యంగానే జరిగిపోతుందని చెప్పారు. అన్నీ సవ్యంగా జరిగితే ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడింది. అన్నీ మంచిగా జరిగిన తర్వాత ఈ సంఘటన ఎందుకు జరిగిందని అడుగుతున్నాను. ఇలాంటి సంఘటన జరగడానికి ఏ పరిస్థితి దాపురించింది. ఈ సంఘటన శనివారంనాడు జరిగింది. కానీ హోం మంత్రిగారి సమాధానం చూస్తుంటే మొన్నటినుంచి అనగా శనివారంనుంచి జరుగుతున్న పరిస్థితి. వారి పడవలను తీసుకెళ్లి ప్రక్కన పెట్టడానికి ప్రయత్నిస్తున్న పరిస్థితి. అయితే మత్స్యకారుల బాధ ఏమంటే మా వృత్తి పోతోందని, మా బ్రతుకులు బజారు పాలౌతాయని. మేము ఇక్కడ పని నడవనిస్తే మేము ఎచటికి వెళ్లాలని? వారు అక్కడికి 7 కిలోమీటర్ల దూరం వెళ్లాలనే ఆవేదనతో, బాధతో ఉన్నారు. సహజంగానే ఎవరికైనా అలాగే ఉంటుంది. ఆ

పనులు నడవనిస్తే వృత్తి లేక బజారుపాలౌతామని ఎవరికైనా ఉంటుంది . వారు ఇప్పటివరకు పునరావాసానికి గురైనటువంటివారు. ఇప్పుడు రెండవది. వారు 7 కిలోమీటర్ల దూరం వెళ్లాలి. అందువల్ల అలాంటి దశలో పనులు ఆపితే ఏమి పోతుంది. కలెక్టరుగారేమో ఆఫీసర్లను, అధికారులను పోలీసు బందోబస్తు చేయమని ఆదేశించారు. అందుకని ఎ.సి.పిలను మొత్తం పది బెటాలియన్లను , ఆర్మ్‌డ్ రిజర్వ్ వాళ్లను అందరినీ కదిలించి వందలాది పోలీసులను దింపి, ఏదేమైనా మొత్తంమీద మత్స్యకారులను భయభ్రాంతులకు గురిచేసి అతి దారుణంగా పనులు జరిపించడానికి, ఏదేమైనా పనులు ఆపము అని చెప్పి ఒక ప్రైవేట్ కంట్రాక్టరుకు వత్తాసు పలికే పద్ధతిలో విధానాలు ఉండడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. అందుకని మా డిమాండ్ ఏమంటే దానికి కారణమైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మూలంగానే ఇదంతా జరుగుతున్నది. మీ అంతు చూస్తామని ఆయన మాట్లాడిన తీరుతెన్నులు చాలా స్పష్టంగా పత్రికలలో వచ్చాయి. మీడియాలో కూడా వచ్చింది. ఆయనను ఎందుకు సస్పెండ్ చేయకూడదు? పోలీసు అధికారులను ఎందుకు సస్పెండ్ చేయకూడదు? ఎక్కడ కాల్పులు జరిగితే అక్కడ సాధారణంగా మెజిస్టీరియల్ విచారణ జరుగుతుంది. జ్యుడిషియల్ విచారణ ఎందుకు ప్రభుత్వం చేయకూడదు? ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి మూడు లక్షలు ఏమిటి? ఒక్కరు చనిపోయారని చెబుతున్నారు. ఇద్దరు చనిపోయారని మాకు సమాచారం వచ్చింది. పెంటమ్మకూడా చనిపోయింది. ఇంకా కొందరు సీరియస్‌గా ఉన్నారని సమాచారం వచ్చింది. ఇలాంటి దశలో ఇప్పుడైనా అక్కడ పనులు ఆపండి. మళ్లీ ఉద్రిక్తత ఉండేటువంటి పరిస్థితి. ఇప్పటికే ప్రభుత్వంవైపునుండి 29 నాడు ఆల్ పార్టీస్ మీటింగ్ ఏర్పాటు చేశామన్నారు. చాలా మంచిది. అప్పటిదాకా పనులు ఆపమని చెప్పండి. రాష్ట్రంలో అసెంబ్లీకన్నా పెద్ద సభ ఏముంది? అసెంబ్లీయే ప్రధానమైన పెద్ద సభ. ఈ సభలో ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ కూడా హామీ రావలసిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్: Yes, చెబుతారు.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, నేనడిగేదేమంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయమని. కాల్పులకు గురైనవారికి నష్టపరిహారం, 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని నేను ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

డా. జి.విజయరామారావు : స్పీకర్ సర్, అనేక సందర్భాలలో, ప్రమాదాలైన సందర్భంగా, లేక ఆత్మాహుతులైన సందర్భంలో ప్రభుత్వం ఉదారంగా ముందుకు వచ్చిన సందర్భాలున్నాయి. పోలీసు ఫైరింగ్‌లో చనిపోతే అంటీ అంటనట్లు మూడు లక్షల రూపాయలు ఇస్తాము, దానితోనే సరిచేసుకోమంటే ఎట్లా? ఆ నష్టపరిహారం ఎక్కువ చేయాల్సిన అవసరముంది.. దానిని పది లక్షలకు పెంచమని డిమాండ్ చేస్తున్నాను. అట్లాగే గంగవరం పోర్టులో జరుగుతున్న పనులను అఖిల పక్ష సమావేశం జరిగేవరకు ఏమాత్రం పనులు చేయకూడదు. స్టేటస్‌కో మెయిన్‌టైన్ చేయాలి. అఖిలపక్ష సమావేశంలో నిర్ణయించిన తర్వాతనే పని జరగాలి గానీ ఇప్పుడు మాత్రం పని ఎక్కడ కూడా జరగకూడదు. పని జరగకుండా ఆపాలి అలాగే ఈ సంఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులందరి పైన చర్య తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకా, ముందు ఆలోచించకూడదు.
మ 1.20

మిస్టర్ స్పీకర్:– విజయరామారావు గారూ ఒక్క నిముషం వినండి. ఇప్పుడు మినిస్టర్ గారు స్టేట్‌మెంట్ చేశారు. ఆ తరువాత మీరు అందరూ మీ అభిప్రాయాలు తెలిపారు. మీ అభిప్రాయాలు తెలిపిన తరువాత ప్రభుత్వం వారి ఒపీనియన్ చెప్పారు. ఏమి యాక్షన్ తీసుకుంటారో చెప్పారు. ఫర్దర్ యాక్షన్ కొరకు

ఇప్పుడు ఏమైనా ఉంటే మీ డిమాండ్ ఉంటే చెప్పండి. మళ్లీ రిపిటిషన్ కాకుండా. Then let the Government respond.

డా. జి. విజయరామారావు:- గవర్నమెంట్ రెస్పాండ్ అయిన దానిలో మేము సాటిస్ఫై కాలేదు. అందుకే ఇంతమంది సభ్యులు అనుబంధ ప్రశ్నలతో రావలసి వచ్చింది.

మిస్టర్ స్పీకర్:- అందుకే మీకు చెప్పడం జరిగింది.

డా. జి. విజయరామారావు:- హోమ్ మినిస్టర్ గారు కాకుండా ముఖ్యమంత్రి గారు స్పందిస్తే సంపూర్ణంగా జవాబు వచ్చే అవకాశం ఉంటుంది. బాధితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం దొరికే విధంగా ఉంటుంది. మరొకసారి ఆలోచించండి. వారిని పూర్తి స్థాయిలో ఆదుకునేందుకు, ఎక్స్ గ్రేషియో పెంచమని, అక్కడ పనులు జరగకుండా స్టాటిస్కో మెయిన్‌టెయిన్ చేయాలని, బాధ్యులైన అధికారులపైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. చర్య జరగకుంటే, వారిని సస్పెండ్ చేయకపోతే వారు ముందు ముందు కూడా అధికారులు ఇలాంటి చర్యలు చేపట్టే అవకశాం ఉంటుంది. వారు చేసిన చర్యకు వారి పైన సరైన చర్య ఉండాలి. అధికారులను సస్పెండ్ చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా,

MR. SPEAKER; Anything specific.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- మంత్రి కొణతాల రామకృష్ణ గారు అక్కడ జరుగుతన్న ఇబ్బందులను వారు చాలా బాగా చెప్పారు. చాలా స్మూత్‌గా మాట్లాడారు. అక్కడ జరుగుతున్న దానికి ఇక్కడ చెప్పిన దానికి చాలా డిఫరెంట్‌గా ఉంది. మా పార్టీ మాజీ అధ్యక్షులు, సుమారు నాలుగు సంవత్సరాలు ఎమ్.ఎల్.సి గా ఉన్న పి.వి. చలపతిరావు గారి నాయకత్వంలో తుపాకీ గుళ్లకు, లాఠీ దెబ్బలకు గాయపడిన వారిని చూడడానికి వెళితే ఆ పెద్దమనిషిని అరెస్టు చేశారు. ఇప్పుడే పది నిముషాల క్రితమే ఇది జరిగింది. అక్కడ అరెస్టులు జరుగుతున్నాయి. రాజకీయ పార్టీగా గాయపడిన వారిని మనం పరామర్శించకుండా ఉంటే ఇంకా ప్రజలలో ఉద్రిక్త వాతావరణం వస్తుంది. కాబట్టి రాజకీయ పార్టీలు వెళ్లి సముదాయించవలసిన పరిస్థితి ఉంది. రాజకీయ నాయకులు పోకపోతే ఇంకా ప్రజలు తమకు జరిగిన అన్యాయానికి రెచ్చిపోయి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడతాయి. కాబట్టి ప్రభుత్వం ఈ రకంగా అరెస్టు చేయడం అన్నది చూస్తే ఇది మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక ఎక్కడ ఉన్నామో తెలుసుకోవలసిన అవసరం ఉంది. పి.వి. చలపతి రావు గారిని ఇప్పుడు అరెస్టు చేశారు. దయచేసి మా ప్రధానమైనడిమాండ్ పెట్టాము. పోర్ట్ పనులు ఆపండి. 29 వ తేదీన all Party meeting అంటున్నారు. కాబట్టి 29 వ తేదీ మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్న తరువాతే పనులు ప్రారంభించండి. అంతవరకు పనులు ఆపండి. ఆ విషయం చెప్పమని కోరుతున్నాము. ఈ సభ ద్వారా పోర్టు పనులు ఆపుతామని చెప్పమనండి. మేజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ అనేది ఆనవాయితీ, దాని ద్వారా వచ్చేది లేదు. పోయేది లేదు. న్యాయ విచారణ జరపాలని అడిగాము. కాబట్టి ప్రభుత్వం వారు న్యాయ విచారణకు ఆదేశించవలసిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER; The Leader of the Opposition now put forward his point.

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్:- ప్రధాన ప్రతి పక్షం మాకు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పేది ఏమంటే it will be either Leader of the Opposition or anybody from the Party.

శ్రీ కొమిరెడ్డి రాములు:- అధ్యక్షా, ఒక్క నిముషం ఇవ్వండి సార్.

MR. SPEAKER : You have already put forward your demand and raised certain issues. You have reiterated your demand. Now, kindly wait for Government's reply.

శ్రీ కె. అచ్చన్నాయుడు:- అధ్యక్షా, ఈ రోజు జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన. జరిగిన విషయం హోమ్ మినిస్టర్ గారికి అంతా తెలుసు. అయితే ఎందుకు సభలో ఎప్పుడు కూడా చెప్పే అలవాటు ఆయనకు లేదు. ఇప్పుడు సభ అయిపోయిన వెంటనే వెళ్లి ఏమేమి జరిగిందో అన్ని మళ్లీ ప్రెస్ మీట్ పెట్టి చెప్పే అలవాటు ఆయనకు ఉంది. ఇది చాలా తప్పుడు విధానం. మీరు కూడా అర్థం చేసుకున్నారు. ఇంత సమయం అయితే మనం చర్చించవలసిన అవసరం లేదు. అన్నీ తెలుసు కనుక సభలో చెప్పకుండా బయటకు వెళ్లి చెప్పే అవకాశం ఉంది. అది మానుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలయింది. నేను స్పష్టంగా అడుగుతున్నాను. మీరు కూడా అర్థం చేసుకోవాలి. బలహీన వర్గాలు ఎవరు ఎక్కడ దొరికినా అక్కడ వారి పైన కక్ష తీర్చుకోవాలనే ఏకైక ధ్యేయం తప్ప ఈ ప్రభుత్వానికి ఇంకొకటి లేదు. నేను మంత్రి గారిని స్పష్టంగా అడుగుతున్నాను. ఈ రోజు జిల్లా మంత్రి గారు ఆ నియోజక వర్గ ఎమ్.ఎల్.ఏ గారు కూడా మాట్లాడుతూ సిగ్గుపడడం లేదు. ఇంత సంఘటన జరిగితే సిగ్గుపడి ఈ సమాజానికి, ఈ రాష్ట్రానికి క్షమాపణ చెప్పవలసింది పోయి ఇంకా ఎదురు దాడికి వచ్చారు. నేను స్పష్టంగా ఉన్నది ఉన్నట్లు చెబుతున్నాను. ఈ రోజు గురుమూర్తి రెడ్డి గారు --

మిస్టర్ స్పీకర్:- మీరు మీ అభిప్రాయం చెప్పండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు:- నేను ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. 25 న సంఘటన జరిగింది. 25 న సంఘటన జరిగితే ప్రభుత్వానికి ఈ విషయం పైన శ్రద్ధ ఉంటే వెంటనే అఖిలపక్షం వారిని పిలిచి అందరినీ కూర్చోపెట్టి నచ్చచెప్పవలసిన అవసరం ఉంది. ఒక మాట చెబుతున్నాను.అక్కడ మోహన్ రెడ్డి గారు స్పెషల్ డెప్యూటీ కలక్టర్ చాలా ఏరగెంట్. ఆయనను అడిగితే నాది కడప జిల్లా నన్నేమి చేస్తారు? మీ అంతు చూస్తాను అని చెప్పి బెదిరించారు.

MR. SPEAKER : You have expressed your opinion on the issue. Do you want to tell anything specifi ? పూర్తి చేయండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు:- ప్రభుత్వానికి ఈ ఇష్యూపైన ఏమైనా సరి చేసుకోవాలనుంటే ఈ ఇష్యూని సామరస్యంగా పరిష్కారించాలనే ఉద్దేశ్యం ఉంటే మొన్న ఇష్యూ జరిగినప్పుడు నిన్న ఎందుకు All Party Meeting పెట్టలేదు. అక్కడ ఉన్నటువంటి పెద్దలను పిలిచి సమస్యను పరిష్కరించకుండా ఆదరాబాదరా ఈ

రోజు అంటున్నారు. 29 న మీటింగ్ పెడతాము అంటున్నారు. కలక్టర్ గారి పైన యాక్షన్ తీసుకోవాలి. కలక్టర్ గారు అక్కడున్న వారికి నష్టపరిహారం చెల్లించకుండా పోలీసు బందోబస్తు కావాలని ఎందుకు హోమ్ శాఖవారికి, కమిషనర్ గారికి లేఖ రాశారు? రెవిన్యూ మినిస్టర్ గారు స్పష్టం చేయాలి. ఎందుకంటే నష్టపరిహారం ఇవ్వకుండా కలక్టర్ ఏ ఉద్దేశ్యంతో లెటరు రాశారు. కావాలని వారు పోలీసు బందోబస్తు ఉపయోగించారు. మొన్న 25న మాకు వృత్తి పోతుంది, మా ప్రాణాలు పోతున్నాయి మేము బతకలేక చాలాఇబ్బందిగా ఉంది మాకు నష్ట పరిహారం ఇచ్చి సమస్య పరిష్కరించాలంటే నిన్న కనీసం దానిపైన జిల్లా కలక్టర్ గానీ అక్కడున్న అధికారులు కానీ ఆల్ పార్టీ మీటింగ్ కానీ, అక్కడున్నటువంటి పెద్దలతో కానీ సంప్రదించలేదు. ఈ రోజు 7.00 గంటలకు వెళ్లారు. ముందుగా ప్లాన్ చేసుకున్నారు. ఏదైనా సరే, ఎంత అడ్డు వచ్చినా సరే వారిని అందరినీ చంపి అయినా పోర్ట్ నిర్మాణం పనులు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు ముందుకు వెళ్లారు. ఈ రోజు ఎమ్.ఎల్.ఏ గారు మాట్లాడుతున్నారు. పత్రికలు ఘోషిస్తున్నాయి. ఎమ్.ఎల్.ఏ గారు 250 షెడ్స్ ప్రత్యేకంగా ఇతరుల పేర్లతో వేయించారు.

మిస్టర్ స్పీకర్:- ఎలిగేషన్. కౌంటర్ ఎలిగేషన్ మీల్లి డీవియేషన్.

శ్రీ కె. అచ్చన్నాయుడు:- ఎమ్.ఎల్. ఏ గారు మాట్లాడుతుంటే వారి వెనుక ఉన్న కాంగ్రెస్ పార్టీ మెంబర్స్ చాలా చక్కగా చప్పట్లు కొడుతున్నారు. ఈ రోజు అందరమూ సిగ్గుపడాలి. అక్కడ అందరూ చచ్చిపోతున్నారు. ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే కోరుతున్నాను. బలహీన వర్గాల పట్ల మీకేమైనా చిత్తశుద్ధి ఉంటే మీకు అంకితభావం ఉంటే ఈ రోజు సూమోటోగా ఈ రోజు మేము అడిగినవాటి పైన ప్రభుత్వం స్పందించాలి. మేము ఒక్కటే అడుగుతున్నాము. పోర్ట్‌కు ఎవరమూ వ్యతిరేకం కాదు. జిల్లా మంత్రి గారు అంటున్నారు. మీరు ఆ రోజు ప్రైవేటు వారికి ఇచ్చారు అన్నారు. మేము ప్రైవేటు వారికి ఇచ్చాము. పోర్టు అక్కడ కావాలి. అయితే నిబంధనల ప్రకారం జరగాలి. అక్కడున్న నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు అందాలి. అక్కడ పోర్టు వల్ల ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూడాలన్నది మాపార్టీ అభిమతం. ఈ రోజు మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు స్పందించి చెప్పాలి. ఇప్పుడు ఇస్యూ జరిగింది. గతంలో కమ్యూనిస్టు సోదరులందరూ చెప్పారు. బషీర్‌బాగ్‌లో మూడు సంవత్సరాల క్రితం జరిగిన దానికి దిమ్మ కట్టారు. స్థూపం కట్టారు. ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఎందుకు స్పందించడం లేదు? విషయం చిన్నదైనా సరె ఇంకా ఇద్దరి, ముగ్గురి ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పారు. మినిస్టర్ గారు చెబుతారు.

మ.1.30

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా,

( ఇంటరప్షన్స్ )

శ్రీ కె. అచ్చన్నాయుడు: అధ్యక్షా, ఒక్క నిముషం . ముఖ్యమంత్రిగారు స్పందించి ఇందులో బాధ్యులైన పోలీస్ అధికారులను, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ మోహన్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను. సస్పెండ్ చేసిన తరువాత జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయండి. అప్పుడు బాధ్యులు కానివారిని రివోక్‌చేసే అవకాశం వుంటుంది. ఒక్కొక్కరికి రు.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా యివ్వండి. అధ్యక్షా, అందరికీ

తెలుసు, ఇంతవరకు పనులు మొదలుకాలేదు. నాలుగైదు రోజులు పనులు ప్రారంభించకపోతే నష్టం లేదు. వీరందరికి నష్టపరిహారం చెల్లించి , అందరికీ న్యాయం చేసిన తరువాత పనులు ప్రారంభిస్తే బాగుంటుంది. 29 వ తేదీన అఖిల పక్ష మీటింగ్ అని అన్నారు. రెండు రోజుల్లో ఆగిపోయేది ఏమీ వుండదు. పనులు నిలుపుదల చేసి బాధ్యుడైన ప్రతి అధికారిని వెంటనే సుమోటోగా సస్పెండ్ చేసి , జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేసి , రాష్ట్రంలో వున్న గంగపుత్రులందరికి ఒక మెసేజ్ యివ్వవలసిన అవసరం ప్రభుత్వం పైన వుంది. ఆ విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. గురుమూర్తి రెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు అచ్చన్నాయుడు గారు తెలిసి మాట్లాడుతున్నారో, తెలియక మాట్లాడుతున్నారో గాని యాక్చువల్‌గా పత్రికల్లో చూసి మాట్లాడుతూ వున్నారు. వారికి ఒక్క విషయం మనవిచేస్తున్నాను. మీరు లేని తప్పులను సృష్టించవద్దు . దీన్ని రాజకీయం చేయవద్దు. మీరు చేసిన తప్పులు మా మీద రుద్దడానికి ప్రయత్నం చేయవద్దు. మీరు ఏమి తప్పులు చేశారనేది వెనక్కు వెళ్లి చూడండి. ఎన్ని హత్యలు చేయించారో, మీ మీద ఎన్ని కేసులు వున్నాయో వెనక్కి వెళ్లి చూసుకోండి. నేను దానిలోకి పోవడం లేదు.

( ఇంటరప్షన్స్ )

MR. SPEAKER: What is your point?

శ్రీ టి. గురుమూర్తి రెడ్డి: అధ్యక్షా, మా ముఖ్యమంత్రిగారు నీతిగా, నిజాయితీగా అక్కడ జరిగిన సంఘటన విషయంలో స్పందించారు. గంగవరం పోర్ట్ చైర్మన్ కూడా ఒకటే చెప్పారు. ' ఎవరినీ యిబ్బంది పెట్టవద్దు . నష్టం చేయవద్దు. అందరికీ న్యాయం చేయండి. ఎవరినీ ఏడిపించవద్దు' అని పోర్ట్ చైర్మన్ చెప్పారు. మా ముఖ్యమంత్రి కూడా అక్కడ జరిగిన సంఘటన విషయంలో స్పందించారు. దీనికి సంబంధించి నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాను. అచ్చంనాయుడు రాజీనామా చేస్తారా? గత ప్రభుత్వంలో మీపార్టీ వారు మునిసిపాలిటీలో వున్నా వారి అశ్రద్ధ వల్ల అప్పుడు పాకలు వేశారు. మా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని నన్ను పిలిపించి జరిగిన పొరబాటు గురించి చెబితే మా ప్రభుత్వంలో పాకలు తీయించాము. మీరు చేయలని పని మా ప్రభుత్వం చేసింది. మీరు గొప్పలు చెబుతారు ఏమిటి? స్థానికులకు న్యాయం చేయడానికి మేము ప్రయత్నించాము, న్యాయం చేశాము.

( ఇంటరప్షన్స్ )

ఈనాడు దిబ్బపాలెం వారికి బ్రహ్మాండమైన ప్యాకేజ్ యిచ్చారు. ఊరి పేరే దిబ్బపాలెం . ఏ ఒక్క పార్టీని, ఏ ఒక్క నాయకుడిని పిలవకుండా నేను కూర్చొని సెటిల్ చేశాను. గంగవరంలో గొడవ ఎందుకు అయింది? మీరు కావాలని రెచ్చగొట్టి వారికి అన్యాయం చేశారు.

MR. SPEAKER: That is enough. You have made your point very clear. Now, the Minister will give reply.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, అక్కడి పరిస్థితిని గురించి వివరంగా తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా నోముల నర్సింహయ్య గారు మాట్లాడినప్పుడు చర్యలు తీసుకోవాలని, ఎక్స్‌గ్రేషియా యివ్వాలని, చికిత్స

చేయించాలని, పనులు కావాలని డిమాండ్ చేశారు. అలాగే బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని కోరారు. నేను ఎక్స్‌గ్రేషియా యిస్తానంటే వద్దు అంటారేమిటి?

శ్రీ నోముల నర్సింహయ్య: మేము రు. 5 లక్షలు అడిగాము.

శ్రీ కె. జానారెడ్డి: ఏది ఏమయినా మీరు చెప్పిన అన్ని విషయాల్లో ప్రభుత్వం స్పందించింది. 29 వ తేదీనాడు అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి ఈ సమస్యలను పరిష్కరించడం కోసం మీరిచ్చే సూచనలను కూడా గమనించడానికి తయారుగా వున్నది. ఒకటి రెండు రోజుల్లో సమావేశమయ్యే విషయం మీరు గమనించవలసి వున్నది. సభలో రెండు నిముషాల్లో తేలదు. పనులు ఆపుదల చేయాలనే పట్టుదల సరి కాదు. వారి సమస్యల పరిష్కారం అతి ముఖ్యం . సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది. వాళ్ల డిమాండ్స్ ఫుల్‌ఫిల్ చేయడానికి ప్రభుత్వం చాలా తీవ్రంగా ఆలోచిస్తుంది. కానీ మీరు స్థంభింపజేయాలనడం సరి కాదు. ఒక పక్క ప్రభుత్వానికి మీరు సహకరించాలి. ప్రభుత్వం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం చేయాలి. సభ ద్వారా ప్రభుత్వానికి తెలియజేశారు. ప్రభుత్వం స్పందించింది. పరిష్కరించడానికి తయారుగా వున్నామనే విషయం చాలాసార్లు చెప్పాము. ఒక ప్రైవేటు వ్యక్తికి మేము సహకరిస్తున్నామని అంటున్నారు. ఇది అసందర్భమైన విషయం . ప్రైవేటు కాంట్రాక్టర్ రోడ్ నిర్మాణం చేస్తున్నాడు. అక్కడ శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమైనప్పుడు అవి ప్రైవేట్ కాంట్రాక్టర్ చేస్తున్నట్లా? ప్రజా ప్రయోజనమైన పనికి ఆటంకం కలిగింది. పోర్ట్ నిర్మాణం అనేది ప్రజా ప్రయోజనం కొరకే. కాంట్రాక్టర్ ప్రైవేటు వ్యక్తి కావచ్చు. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అనేది గమనించాలి. ఒకవేళ అధికారులు ఎవరైనా అతిగా వ్యవహరించినా, లేదా యితరత్రా ప్రజలను యిబ్బందిపెట్టే విధంగా వ్యవహరించినా, ఏ పరిస్థితుల్లో ఏ విధంగా జరిగిందనే అంశంపై వారి పై అధికారులతో నివేదికను తెప్పించుకొని తగు చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. 29వ తేదీ అఖిల పక్ష సమావేశంలో మీరంతా రండి. చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఒక్కరికే ఎక్స్‌గ్రేషియా యిస్తామని అన్నామని చెప్పారు. ఒకవేళ ఒక్కరు కాదు, యిద్దరు కాదు, నలుగురు కాదు, పోలీస్ యాక్షన్‌లో చనిపోయిన వారు ఎంతమంది వున్నా ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం యిస్తుందని మనవి చేస్తున్నాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, I just wanted to make few points clear. For whatever reasons -
జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమైన సంఘటన. అక్కడ గంగవరం పోర్ట్ నిర్మిస్తున్నామంటే మా ప్రభుత్వం వచ్చిన తరువాత మొదలు పెట్టింది కూడా కాదు. ప్రైవేట్ ఆర్ పబ్లిక్ అనే కాంట్రవర్సీకి యిప్పుడు పోవలసిన అవసరం లేదు. మేము అపోజిషన్‌లో వుండి , గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తరఫున లేదా స్టేట్ గవర్నమెంట్ తరఫున చేయండని కోరాము. రీజన్స్ ఏమైనప్పటికీ ప్రైవెటైజేషన్ చేసే కార్యక్రమం చేయాలని ఆరోజు గవర్నమెంట్‌లో వున్న తెలుగుదేశం ప్రభుత్వం అనుకున్నది. రైట్.
మ.1.40

After all, the Government is a continuous process. It has got to go on. తెలుగుదేశం ప్రభుత్వం ఒక మంచి పని మొదలుపెట్టిన తరువాత, ఈవేళ మా ప్రభుత్వం వచ్చిన తరవాత ఆ మంచి పనిని కంటిన్యూ చేస్తున్నాము. ఆ పని చేసే సందర్భంలో, సమయంలో ఏ ఒక్కరికి అయినా ఏ చిన్న ఇబ్బంది కల్గినా, all of us will be feeling sorry about it. ప్రజలందరికీ ఉపయోగపడవలసిన మంచి పని చేస్తున్నప్పుడు ఏ

ఒక్కరికి ఇబ్బంది జరగకుండా ఉండాలనే ప్రయత్నం చేస్తున్నాము. ఏ ప్రాజక్టు కట్టినా ఎంతో కొంత రిహాబిలిటేషన్ అయితే ఉంటుంది. అదే విధంగా ఈ పర్టిక్యులర్ గంగవరం పోర్టుకు సంబంధించి రిహాబిలిటేషన్ చేయవలసింది దిబ్బపాలెం అనే గ్రామంలో. ఆ దిబ్బపాలెం గ్రామం యొక్క రిహాబిలిటేషన్ పూర్తయిపోయింది. సక్రమంగా జరిగింది. Mutual consentతో వారు, ప్రభుత్వం కూడా ఒప్పుకుని,ఆ మేరకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా జరిగిపోయింది. In fact, ఈ పోర్టుకు గంగవరం పోర్టు అని కాకుండా, దిబ్బపాలెం పోర్టు అని పేరు పెట్టవలసి ఉండెనేమో. నిజానికి నాకు తెలిసిన మేరకు గంగవరంలో there is no rehabilitation. అయితే విషయం ఏమిటంటే, గంగవరంలో 42 మందో, 52 మందో పనిచేస్తున్నారు నాకు సరిగా గుర్తు లేదు కాని. గంగవరం పోర్టు కనుక అక్కడకు వస్తే, బోట్లు ఆపరేట్ చేయడానికి వీలుండదు. వాటిని ప్రక్కకు షిఫ్టు చేయవలసి ఉంటుంది....

శ్రీ నోముల నర్సింహయ్య : రెండు వేలు ....

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : ఎన్నయినా ఉండనీయండి. ఆ 42 బోట్లల్లో ఒక్కొక్క బోటులో ఏడెనిమిది మంది సముద్రంలోకి వెళ్లి, ఆ బోట్లల్లో వచ్చిన catch ను తీసుకుని వెళ్లి, మళ్లీ వ్యాపారం చేసే వాళ్లు కొంత మంది ఉంటారు. అటువంటి వారిని ప్రక్క గ్రామాలకు తరలించడమో ఏదో సమస్య ఉంది. ఆ సమస్యకు సంబంధించి రిహాబిలిటేషన్ అన్నప్పుడు ప్యాకేజ్ ఏర్పాటు చేసుకున్నారు. That is being worked out very well. నేనల్లా సవినయంగా కోరేదేమిటంటే, దిబ్బపాలెంకు సంబంధించిన రిహాబిలిటేషన్ కంప్లీట్ అయిపోయింది. అక్కడ పనులు కూడా మొదలయ్యాయి. ఇప్పుడు ఉన్న సమస్యల్లా, ఈ 42 బోట్లను షిఫ్టు చేసే కార్యక్రమం జరగాలి. వాటి మీద ఆధారపడిన వారికి మాత్రం రిహాబిలటేషన్ చేసే కార్యక్రమం జరగాలి. దానికి సంబంధించి కొత్తగా మళ్లీ ఫిషింగ్ హార్బర్ ఒకటి 5 కోట్ల రూ.లతో కట్టాలన్నప్పుడు, in principle accept చేయడం జరిగింది. వాళ్లు మళ్లీ ఆ కొత్త ప్రదేశానికి వెళ్లి, సముద్రంలోకి పోయి వేటాడే పరిస్థితి వచ్చేంత వరకు ప్రతి కుటుంబానికి మూడు వేల రూ.ల చొప్పున డబ్బు ఇచ్చే ఏర్పాటు చేయడం కూడా జరిగింది. Everything is going on very well. మినిస్టర్‌గారయితే, రామోహ్మన్‌రావు అనుకుంటా, ఈ సభలో దీనికి సంబంధించి సమావేశాన్ని అవసరమైన మేరకు ఏర్పాటు చేస్తామని కూడా చెప్పడం జరిగింది. దిబ్బపాలెంకు సంబంధించి కంప్లీట్ రిహబిలిటేషన్ ఇచ్చి, పనులు జరుగుతున్నప్పుడు ఆ పనుల్ని ఆపడానికి గంగవరంకు సంబంధించిన వాళ్లు పోతే, అంటే వారికి సంబంధం లేని పోర్టు పనులు జరుగుతున్నప్పుడు, వాటిని ఆటంకపరచబోతే, దానిని అడ్డుకునే ప్రయత్నం ప్రభుత్వం చేసింది. అందులో భాగంగానే కలెక్టరుగారు పోలీసుల్ని ఆదేశించి, జరుగుతున్న పనులను అడ్డుకోకుండా చూశారు. ఆ ప్రయత్నంలో ఈ దురదృష్టకర సంఘటన జరిగింది. ఊరు మీద పడి బాంబులు వేసి ఏ ఒక్కరిని బాధ పెట్టాలని ప్రభుత్వం ఆలోచించలేదు. ఇందాక నర్సింహయ్యగారు అన్నారు బాంబులు వేశారని. పోలీసులు బాంబులు వేస్తారా? ఇదేమైనా ఫ్యాక్షన్ ఫైటా? ఇదేమైనా ఫ్యాక్షనిస్టులు బాంబులు వేసుకునే పద్ధతా? బాంబులు ఎందుకు వేస్తారు అధ్యక్షా ? ..

శ్రీ నోముల నర్సింహయ్య : టియర్ గ్యాస్ .....

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : టియర్ గ్యాస్ షెల్స్ అయినా, ఏదైనా. వారు వచ్చి పనులు ఆపే ప్రయత్నం చేస్తే, టియర్ గ్యాస్ వదలడం గాని, లాఠీ ఛార్జీ చేసే ప్రయత్నం గాని చేశారు. ఈ మొత్తం ఇన్సిడెంట్‌లో ఈరోజు 23 మంది పోలీసులు గాయపడ్డారు. 12 మంది ఆ గ్రామానికి సంబంధించిన వాళ్లు గాయపడ్డారు,

ఒక్కరు మరణించడం జరిగింది. నిన్న, మొన్న చూశారు. వీలైనంత వరకు మేము చాలా గట్టిగా పోలీసులకు చెపుతున్నాము – ఏ ఒక్క చోట కూడా పోలీసుల ద్వారా పొరపాటు జరిగిందని అనిపించవద్దు. Here, I want to quote one incident that has happened in Thotapally in Vizianagaram District. విజయనగరం జిల్లా తోటపల్లి బ్యారేజ్ విషయంలో కూడా ఏదో చిన్న సమస్య వస్తే, రిహాబిలిటేషన్ విషయమై ఆ గ్రామస్థులు ప్రాజక్టుపైకి వచ్చినపుడు పోలీసుల్ని తరుముకొంటూపోయారని, పాపం పోలీసులు పారిపోయారని పేపర్లో పెద్ద పెద్ద అక్షరాలతో వ్రాశారు. ఆ తరువాత రోజు నేను మా సమీక్షలో చెప్పాను --పోలీసులు పరుగెత్తుకొనిపోయారని, పారిపోయారని వ్రాసినా నేను బాధపడను, ఎందుకంటే లా అండ్ ఆర్డర్ మేయిన్‌టేయిన్ చేయాలని చెప్పి. ఎంతమంది ఉద్యమకారులు ఉంటే, అంత మంది పోలీసులు ఉంటారు. After all, ఎక్కడైనా ప్రజలు లేకపోతే ప్రజా నాయకులు చట్టాన్ని సక్రమంగా పాటించేలి, ఆచరించాలనే ఆలోచన అందరికీ ఉండాలి. పోలీసులు కూడా వీలైనంత వరకు ఎక్కడైనా చట్టానికి వ్యతిరేకంగా వెళ్లే పరిస్థితులు జరుగుతుంటే, ఆ పరిస్థితుల్ని ఎదుర్కొనే ప్రయత్నం చేయాలి. ఒకవేళ తప్పనిసరి పరిస్థితి అయితే కనుక మ్యాగ్జిమమ్ లాఠీఛార్జ్ వరకు పొమ్మని చెపుతాము. లాఠీ ఛార్జీ కాకుండా కాల్చే కార్యక్రమానికి ఎట్టి పరిస్థితుల్లోనూ పోవద్దని చెపుతాము. అయితే పోలీసుల మీద అటాక్ జరిగినపుడు, 23 గురు పోలీసులు గాయపడ్డప్పుడు, వాళ్లు రియాక్ట్ కావడం జరిగింది నాకు తెలిసినంత మేరకు. నిన్న కూడా నేను స్పెసిఫిక్‌గా చెప్పాను కాల్చడం అనేది absolutely last resort అని. ఆ విధంగా శాంతిభద్రతలను మేయిన్‌టేయిన్ చేయవలసిన బాధ్యత పోలీసులది. ఆ మేరకు చేయండి, వీలైనంత వరకు అందర్నీ కలుపుకుని పోండి అని చెపుతాము. ఇంత సంయమనం పాటించి, నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా తోటపల్లి బ్యారేజ్ విషయంలో పోలీసులు పారిపోయినా పరవాలేదనే విధంగా, మరుసటి రోజు అందరూ కూర్చొని మాట్లాడి మంచి చెడు చర్చించుకుని ఏదైనా ఏర్పాటు చేయమని చెపుతాము. ఇష్యూ precipitate అయ్యే వరకు తీసుకుని వెళ్లవద్దని చాలా గట్టిగా చెపుతున్నాము. Inspite of all that, ఏదో చిన్న ఇన్సిడెంట్ జరిగింది. పోలీసుల కాల్పుల్లో ఒక గ్రామస్థుడు చనిపోయాడు. It is absolutely an unfortunate incident. మనమందరం కూడా బాధ పడవలసిన అవసరం ఉంది ఇందులో. అందులో ఎంత మాత్రం తేడా లేదు. ఇటువంటి పరిస్థితుల్లో నేను ప్రతిపక్షాలన్నింటిని, ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షాన్ని కోరేదేమిటంటే, let us all sit together and sort it out. ఏదైనా సమస్య వచ్చినపుడు సార్టవుట్ చేసుకోవాలి తప్ప మీ పోలీసులు, మీ అధికారులు అని ఎనిమిదన్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారు మాట్లాడటం పద్ధతి కాదు. మీ పోలీసులు, మీ మోహన్‌రెడ్డి అని మాట్లాడటం తప్పు అధ్యక్షా. పోలీసులు ప్రభుత్వానికి సంబంధించిన పోలీసులు....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా .....

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : ఆయన ఏదో మాట్లాడుతారంటా ! I am yielding.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, జరిగిన సంఘటనను మేమందరం ఖండిస్తున్నామని ఇప్పటికే చెప్పాను. అయితే మీ పోలీసులు అనే మాట వాడలేదు. పోలీసులు అని మాత్రమే చెప్పాను. నేను అందుకే మంత్రిగారి స్టేట్‌మెంట్‌ను కూడా చాలా తప్పుపట్టాను. మంత్రిగారు స్టేట్‌మెంట్ చూస్తే, గ్రామానికి ఉదయం ఏడున్నర, ఎనిమిది గంటలకు పోయినపుడు, గ్రామస్థులందరూ ధర్నాలు చేసుకుంటున్నారు. మంత్రిగారు అయిదారు మందిని అరెస్టు చేశామని అన్నారు. కాని ఒక్క తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారినే 40 మంది వరకు అరెస్టు చేశారు. అలాగే మిగతా అన్ని పార్టీల వాళ్లను అరెస్టు చేశారు. ఇప్పుడు

ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. మంత్రిగారి స్టేట్‌మెంట్ చూస్తే, ఒక డిసిపి, ముగ్గురు ఎ.సి.పి.లను, పది ప్లాటూన్ల పోలీసు బలగాల్ని పంపించారు. ముఖ్యమంత్రిగారు ఇంకొక మాట చెప్పారు. నేను చెప్పడం కాదు. 20,40 బోట్లు అన్నారు. కాదు, గంగవరానికి సంబంధించి 100 బోట్లు అక్కడ ఉంటే, వాటిని తీసుకునిపోతుంటే, దిబ్బపాలెంకు ఏ విధంగా అయితే రిహాబిలిటేషన్ ఇచ్చారో, అదే నార్మ్స్ ప్రకారం మాకు కూడా రిహాబిలిటేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తే, మీరు చెప్పిన అధికారి మోహన్‌రెడ్డి ఎవరయితే ఉన్నారో, ఆయన బలవంతంగా ఆ బోట్లన్నీ లాక్కొనిపోతే, అప్పుడు ఘర్షణ జరిగింది. ఇవన్నీ నేను చెప్పడం కాదు. పేపర్లో వచ్చాయి. నీ సంగతి తేలుస్తా --" డిప్యూటీ కలెక్టరు" , అదే మాదిరిగా " పోర్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు దూకుడుతనమే దీనికంతటికి కారణం " అని పేపర్లు రివ్యూ వ్రాశాయి. అంటే ఈరోజు అక్కడ ఉన్న పరిస్థితుల్లో బాగా రెచ్చగొట్టిన వ్యక్తి మోహన్ రెడ్డి. అంతే తప్ప నేను మీ మోహన్ రెడ్డి అని చెప్పలేదు. మోహన్‌రెడ్డి మీద యాక్షన్ తీసుకోమని చెప్పాము. అన్ని పార్టీల వాళ్లు మాట్లాడినపుడు, అందరం కూడా యునానిమస్‌గా కోరింది అదే. రెండవది, ప్రభుత్వానికి సంబంధించిన మోహన్‌రెడ్డి అనే అధికారి ఎవరయితే ఉన్నారో, ఆయన ప్రభుత్వం తరపున అక్కడకు పోతున్నారు. అక్కడకు పోయినప్పుడు మాములుగా చేయవలసిన పని, అందర్నీ కన్విన్స్ చేయాలి.

మ. 1.50

మీ మినిష్టరు గారు మాట్లాడింది మీరు చూశారు. ఈ పోర్టు మేమే ఇచ్చాము. It is one of the best Ports - కొణతాల రామ కృష్ణ గారు చెప్పారు. ఇలాంటిది రాష్ట్రంలోనే ఉండాలి అని అన్నారు. ప్రయివేటు పార్టిసిపేషన్‌తో ఉండాలని మనం చేశాము. ముఖ్యమంత్రి గారు కూడా ఒప్పుకున్నారు. ఆ రోజు మేము గవర్నమెంటు చేస్తామన్నారు. ఈ రోజు మీరు ఇచ్చారు కాబట్టి ముందుకు పోతామన్నారు. దానిని నేను ఏమీ అబ్జక్షన్ చేయలేదు. అక్కడ ఎవరైతే మత్స్యకారులు ఉన్నారో వారికి ప్రోపర్‌గా రిహెబిలిటేషన్ ఇచ్చి , ఆ విధంగా ఆదుకోమని డిమాండు చేస్తున్నాము. ఈ రోజు వాళ్ల డెలిగేషను వచ్చింది. మీరు చెప్పారు, మినిష్టర్లు చెప్పారు, మా దగ్గరకు వచ్చారు. ఇన్ని జరిగినా గ్రామస్తుల ప్రోవకేషన్ అని మినిష్టరు గారు చెబుతున్నారు. హోం మినిష్టరు గారు లెటర్‌లో చదివారు. మినిష్టరు గారు లెటర్ రాశారు, ఎట్టి పరిస్థితులలోనూ పని జరగాలి అని. Work should be continued under any circumstances. Sir, 'any circumstances' అంటే ఏమి జరిగినా లా అండ్ ఆర్డరు పరవాలేదు గాని పని మాత్రం జరగాలని హోం మినిష్టరు గారు లెటర్‌లో చెప్పింది చూశాము. మేము కాల్పులు చేశామని హోం మినిష్టరు గారు చెప్పడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వంలో మీరు ఉన్నారు. ఎవరు చేసినా మీరు బాధ్యత వహించాలి. ఆ రోజు మీరు ఇక్కడ ఉన్నప్పుడు దీనికంటే ఎక్కువ మాట్లాడారు. దానిని గురించి నేను చెప్పడం లేదు. ఇది జరిగాక తగిన చర్య తీసుకోవాలే గాని మీరు సమర్థించుకోవడం మంచిది కాదని మా అభిప్రాయం . మేము కొన్ని డిమాండ్సు పెట్టాము. మానవతా దృక్పథంతో ఆలోచించి, ఆ డిమాండ్సు అన్నింటినీ ఒప్పుకోమని కోరుతున్నాము.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, శాసన సభలో అందరూ వింటూ ఉండగా బహుశా slip of tongue మీ పోలీసులు అని , మీ మోహన రెడ్డి అని స్పష్టంగా అన్నారు. ఇప్పుడేమన్నారు? మీ కలెక్టరు అన్నారు. కలెక్టరు మా సొంతం అవుతాడా? దయచేసి నేను ప్రార్థిస్తున్నాను. రికార్డు చూడండి. మీ మోహన రెడ్డి , మీ పోలీసులు అనకపోతే , ముఖ్యమంత్రి గారు అనని మాట మీరు అన్నారు అంటే ప్రభుత్వం తరపున ఓపెన్‌గా మేము అపాలజీ చెబుతాము. లేకపోతే మీరు కూడా హుందాగా slip of the tongue అన్నాను, సరైన మాట కాదు అని చెప్పి, మీరు సభ గౌరవాన్ని కాపాడండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇటువంటి ఇబ్బందులు వచ్చినప్పుడు we must try to find out some sort of solution. There is no point in accusing each other. The Government definitely owns the responsibility. మాకు సంబంధం లేదని అని అనడం లేదు. శాంతి భద్రతలను మెయిన్టెయిన్ చేసేటప్పుడు అది మా రెస్పాన్సిబిలిటీ . శాంతి భద్రతలను కాపాడేటపుడు ఇటువంటి ఇన్సిడెంట్సు జరిగితే దానిని ' ఓన్ ' చేసుకోవడం మా రెస్పాన్సిబిలిటి. ఒకటే చెప్ప దలచుకున్నాను.

దిబ్బపాలానికి సంబంధించి కాంపెన్సేషన్ సెటిల్ అయిపోయింది . సమస్య లేదు. గంగవరానికి సంబంధించి కొంతమంది తీసుకున్నారు. వేరే సమస్యలు ఏమీ లేవు. అన్నీ సక్రమంగా జరుగుతున్నాయి. స్థానికంగా గ్రామం యొక్క పరిస్థితి కూడా ఆలోచన చేయండి. ఆ గ్రామంలో వాళ్లు మా కాంగ్రెసు పార్టీకి ఎంతో అనుకూలంగా ఉన్న వాళ్లు. వారి గురించి ఏ కొంచెమైనా మాకు వ్యతిరేకత ఉంటుందా అధ్యక్షా! మీరేదో కక్ష గట్టి కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడల్లా బలహీన వర్గాలకు వ్యతిరేకంగా ఉంటారు, కాల్చేస్తారు, అది చేస్తారు, ఇది చేస్తారు అంటే న్యాయమా అధ్యక్షా? అచ్చం నాయుడు తెలియని వాడా? రెండు మూడు సార్లు శాసన సభ్యులుగా ఉన్నారు. గవర్నమెంటులో ఉన్నప్పుడు ఇటువంటి సమస్యలు ఎక్కడైనా వస్తే , ఆయన శాసన సభ్యులుగా ఉన్నప్పుడు పదిరి కుప్పం గాని, కారంచేడు గాని, నీరుకొండ గాని , వెంకట కృష్ణాపురం గాని వీటిలో ఏమి జరిగిందో నాకు తెలియదు అంటారా? కనీసం పోయిన సారి 4-5 సార్లు జరిగిన పవర్ స్ట్రగుల్‌లో బషీర్‌బాగ్‌లో ముగ్గురిని కాల్చినపుడు ఆయన ఉన్నాడు. అనవసరంగా లేనిపోని సమస్యలు మాట్లాడి ఈ అసెంబ్లీ సమయాన్ని వృథా చేయవద్దు. Issue is unfortunate. ఇంతకు ముందు ఇటువంటివి జరిగినపుడు కాంపెన్సేషన్ ఏమిచ్చారు, ఎంతిచ్చారు, ఎంతమందికి ఇచ్చారు అది చూడండి. రూ. 3 లక్షల కంటె ఎక్కువ కాంపెన్సేషన్ ఎటువంటి సందర్భాలలో ఇచ్చారు అనే విషయాలు చూడండి. రూ. 3 లక్షలు ఇస్తున్నాము. నర్సింహయ్య గారిని ప్రత్యేకంగా కోరుతున్నాను. మా రోశయ్య గారు లోపల నుంచి వస్తూనే అన్నారు, నర్సింహయ్య గారు కాంపెన్సేషన్ గట్టిగా ఇవ్వాలని పట్టుపడుతున్నారు. అలాగే, దెబ్బలు తగిలిన వారికి వైద్యం చేయించమని అడుగుతున్నారు అని. ఇక్కడకు వచ్చి నర్సింహయ్య గారు రూ. 3 లక్షలు అసలు కాంపెన్సేషనా, అది ఇవ్వాల్సిన పని లేదు, మేమే ఇచ్చేస్తాం అని, భిక్షమడిగి అయినా ఇచ్చేస్తాం అని. మాకు అభ్యంతరం ఏమీ లేదు. మేము ఇచ్చే మూడు లక్షలకు తోడు వారిని కూడా ఇవ్వమనండి . We all like it . ఎంత వీలైతే అంత ఇవ్వమని చెప్పండి. After all it is a common cause. ప్రభుత్వానికి కొన్ని లిమిటేషన్సు ఉంటాయి. ప్రభుత్వం కంటే ఎక్కువ నర్సింహయ్య గారు ఇస్తామంటే ఇవ్వమని చెప్పండి. We all like it. We all love it. We want that Narasimhaiah Garu.

అధ్యక్షా, నేను కోరేది దయచేసి మనందరికీ ఇటువంటి సంఘటనలు వచ్చినపుడు let us stand on one word. 29 వ తేదీన ఇక్కడే హైదరాబాదులో కలెక్టరును, ఆఫీసర్సును పిలిచి, అఖిల పక్షాన్ని పిలిచి గతంలో ఏం చేశారో చెబుతాము, ఇప్పుడేమి చేస్తున్నామో చెబుతాము. ఇంకా సజెషన్సు ఏమైనా ఉంటే చెప్పండి. We all come to a good understanding. ఇటువంటి వాళ్లకు సంపూర్ణంగా ఎప్పుడూ జరగని మేళ్లు చేస్తున్నాము. ఇంకా ఏమైనా ఉంటే సజెషన్ చేయండి. తప్పకుండా చేయడానికి ప్రయత్నం చేస్తాము. అధికారులు ఏ ఒక్కరు చేసినా చర్య తీసుకోవడానికి ఏమీ ఇబ్బంది లేదు. Any officer who has committed anything wrong will definitely be punished. Any person who has derelicted his duty will be taken to task. ఏమి చేయాలన్నా కూడా ఒక ఎంక్వయిరీ జరిపించాలి. ఇమీడియట్‌గా అయితే ఇటువంటివి జరిగినపుడు ఆర్‌డిఓ లెవెల్ అధికారి ఎంక్వయిరీ చేస్తాడు. అంతకంటే ఉన్నతాధికారి ఒక

ఐఏఎస్ ఆఫీసరుతో ఎంక్వయిరీ చేయిస్తాము. ఏ మాత్రం ఇబ్బంది ఉండదు. ఎవరు తప్పు చేసినా చర్య తీసుకుంటాము. Let us all try to see that the development process in the State goes un-interrupted.

మిస్టర్ స్పీకర్ : హోల్ ఇష్యూ క్లోజ్ అయిపోయింది.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మేము అడిగింది జ్యుడిషియల్ ఎంక్వయిరీ . ఐఎఎస్ స్థాయి అధికారి వల్ల జరిగింది. ఐఎఎస్ ఆఫీసరు స్థాయి అధికారితో ఎంక్వయిరీ చేయించే దాని కంటే జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేసి అటువంటి అధికారి మీద చర్య తీసుకోండి. ఇంకొకటి , ఎక్స్‌గ్రేషియా గురించి ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. గతంలో మేము ఆ రకంగా ఎక్స్‌గ్రేషియా ప్రజల నుంచి వసూలు చేసి ఇచ్చాము. రెండు రోజుల కిందట ఒక పోలీసు అధికారి రూ. 10 లక్షలు ఇస్తామని ప్రకటించాడు. కనీసం రూ. 5 లక్షలు ఇస్తే బాగుంటుంది.

సస్పెన్షన్ చేయడానికి ఎందుకు వెనుకాడుతారు? సస్పెండు చేసి ఎంక్వయిరీ చే స్తే ఉపయోగం ఉంటుంది. పనులు ఆపండి. కనీసం పనులు ఆపి, మీరు అఖిల పక్షాన్ని పిలుస్తామంటున్నారు అప్పుడు చూడండి. పనులు ఆపకుండా ఎట్లా సార్?

మ . 2 .00

రెండవది అరెస్ట్ చేసినవాళ్లను రిలీజ్ చేయండి . అక్రమకేసుల గురించి చెప్పండి . ఎప్పుడయినా మీ అధికారులు, మీ పోలీసులు అని అంటే పెద్ద తప్పు పట్టాల్సిన అవసరం లేదని నా అభిప్రాయం . జుడీషియల్‌గా వేయకుండా ఐఏఎస్ ఆఫీసర్ మీద ఐఏఎస్ ఆఫీసర్ ఏ రకమైన ఎంక్వయిరీ చేయలేరు . జుడీయషల్ ఎక్వయిరీ వేయండి . సస్పెండ్ చేస్తే పారదర్శకంగా ఉంటుంది . ఎక్స్‌గ్రేషియాను రు 3 నుండి రు . 5 లక్షలకు పెంచండి . ప్రభుత్వం భేషజాలకు పోవడం న్యాయం కాదు . పేద మత్స్యకారులు, వృత్తిని నమ్ముకున్న వాళ్లు . వారి మనోభావాలు దెబ్బతినకుండా ఉండడానికి సస్పెండ్ చయండి . అఖిలపక్ష సమావేశంలో నిర్ణయం తీసుకున్న తరువాత పనులు చేయాలి .

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రాష్ట్రప్రభుత్వ అధినేత . వారు కొంచెం పెద్దమనసుతో ఆలోచించినట్లు లేదు . జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తారని ఆశించాము . కాల్పులు జరిగినపుడు మెజిస్టీరియల్ ఎంక్వయిరీ జరుగుతుంది . దీనికి జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి . తప్పుచేసిన ఉద్యోగులను వెనక్కు తీసుకోవాలి . విచారణ చేసిన తరువాత సస్పెండ్ చేస్తామని అన్నారు . సస్పెండ్ చేయడానికి ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి హోంమినిస్టరుగారు ప్రకటించిన రు . 3 లక్షలను ముఖ్యమంత్రిగారు కనీసం రు . 5 లక్షలుగా ప్రకటించి హుందాతనం చూపించాలి . ఆదుకునే ప్రకటన చేయాలి కదా ? పనులు జరుగుతున్న దానిని వెంటనే నిలుపుదల చేసి ఆల్‌పార్టీ మీటింగ్ అయ్యేవరకు నిలిపివేసి, ఎందుకంటే అసెంబ్లీలో చర్చ జరిగిన తరువాత సంకేతాలు మంచిగా ప్రజలకు వెళ్లాలి . ఫ్రూట్‌ఫుల్ డిస్కషన్, పరిష్కారం అయేవిధంగా, న్యాయ బద్ధంగా జరిగిందని ప్రజలు భావించవలసి ఉంది .

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, అన్ని రాజకీయపార్టీలను అరెస్ట్‌చేశారు . ఇద్దరు చనిపోయినట్లు టివిలలో వచ్చింది . మాకు రిపోర్టు కూడా వచ్చింది . మంత్రిగారు ఒకరే చనిపోయినట్లు చెబుతున్నారు . అక్కడ చూడడానికి, పరామర్శించడానికి పోతే వారిని కూడా అరెస్ట్ చేయడం జరిగింది . వారిని వెంటనే రిలీజ్ చేయాలి . ముఖ్యమంత్రిగారు రు . 5 లక్షలు ఇస్తారని అనుకున్నాను . రు 3 లక్షలు మంత్రిగారు చెప్పినదానిని కన్‌ఫైన్ అయ్యారు . రు 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము . సీరియస్‌గా ఇన్‌జూర్ అయిన వారికి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను . మోహన్‌రెడ్డిగారు చాలా దురుసుగా ప్రవర్తించారు . పోలీసులు అతిగా ప్రవర్తించారు . ఇటువంటిది మెజిస్టీరియల్ ఎంక్వయిరీలో గానీ తేలవు . జుడీషియల్ ఎంక్వయిరీ వేయాలి . అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయి . అంతవరకు సస్పెండ్ చేయండి . ఎల్లుండి ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టి లిబరల్‌గా ప్యాకేజ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను .

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి ః స్పీకర్ సర్, ప్రభుత్వం రు . 3 లక్షలు ఎనౌన్స్ చేస్తే కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నుండి రు 1 లక్ష చనిపోయినవారి కుటుంబాలకు ఇవ్వడానికి ఎనౌన్స్ చేస్తున్నాము .

శ్రీ కె . జానా రెడ్డి ః స్పీకర్ సర్, అక్రమంగా ఎవరినైనా నిర్బంధించి ఉంటే అక్రమకేసులు బనాయించి ఉంటే వాటన్నింటినీ పరిశీలించి న్యాయం చేస్తాను . ఎల్లుండి అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేసి అన్ని సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేస్తాను . ఇంతకంటే ఏమీ లేదు .

MR. SPEAKER: The House is adjourned to meet again tomorrow at 08.30 AM.

(The House then adjourned at 02.05 PM to meet the House again at 08.30 AM on Tuesday, the 28th March, 2006.)